www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 204 ఆదివారం, ఏప్రిల్ 19, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## రాజకీయ పునరేకీకరణ ప్రారంభమయ్యింది

**తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతీసిన తేజస్వీసూర్య**

**పెదవి విప్పని తెలంగాణ బిజెపి, కాంగ్రెస్ ఎంపిలు**

**ఈ వ్యవహారాన్ని ఇంతటితో వదిలే ప్రసక్తి లేదు**

**రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్న హరీష్ రావు**

**జగిత్యాలలో కెసిఆర్ ఆశీర్వాద సభ పరిశీలన**



**జగిత్యాల, ఏప్రిల్ 18 :** బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న కేసీఆర్' ప్రజా ఆశీర్వాద సభ' ఏర్పాట్లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్‌రావు మాట్లాడారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ ఎంపీ , కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సపోర్టుగా నిలిచారని ఆరోపించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మాట్లాడితే తెలంగాణలో 8 మంది బీజేపీ, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉన్నా ఏం లాభమని అన్నారు. బీజేపీ ఎంపీ బేషరతుగా తెలంగాణ మిగతా2లో...

## దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించే బాధ్యత
# నేను తీసుకుంటా...

**2023 నాటి మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెడితే ఇండియా కూటమి మద్దతిస్తుందని హామీ**

**మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకమన్నది అబద్ధమన్న రేవంత్ రెడ్డి**

**డీలిమిటేషన్ పేరుతో బీజేపీ శాశ్వతంగా అధికారంలో ఉండాలని కుట్ర చేసిందని ఆగ్రహం**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 :** మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చారని కేంద్ర ప్రభుత్వంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. మహిళా బిల్లు వీగిపోవడంతో ప్రతిపక్షాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని పేర్కొన్నారు మిగతా 2లో...

## 20నుంచి 26 వరకు
# వెల్ఫేర్ వీక్

**కలెక్టర్లతో సిఎస్ వీడియో కాన్ఫరెన్స్**



**హైదరాబాద్, ఏప్రిల్ 18 :** 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 26 వరకు రాష్ట్రవ్యాప్తంగా 'వెల్ఫేర్ వీక్' నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమం అమలు తీరుపై ఆయన శనివారం సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ ఈసందర్భంగా స్పెషల్ చీఫ్ సెక్రెటరీ సబ్యసాచి ఘోష్ రోజువారీ షెడ్యూల్‌ను వివరించారు జిల్లా కలెక్టర్లు ప్రతి కార్యక్రమం అమలును మిగతా2లో...



## రెండోవిడత రైతుభరోసా
# విడుదలకు సిద్ధం

**20న కాటారాం సభలో విడుదల చేయనున్న రేవంత్**



## పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స

**అధికారులతో సమావేశంలో అస్వస్థతకు గురైన పవన్**

**వారం నుంచి పది రోజులు విశ్రాంతి తీసుకోవాలని వైద్యుల సూచన**

**పూర్తిగా కోలుకోవడానికి సమయం పడుతుందని వెల్లడి**

**పవన్ రాజకీయ కార్యదర్శి హరిప్రసాద్ ప్రకటన**

**అమరావతి ఏప్రిల్ 18 :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు శనివారం సాయంత్రం శస్త్రచికిత్స జరిగింది. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, శుక్రవారం ఉదయం అధికారులతో సమావేశంలో మిగతా 2లో...

## హార్మూజ్‌పై మళ్లీ పీటముడి

**మూసేస్తున్నట్లు ఇరాన్ ప్రకటన**



**టెహ్రాన్, ఏప్రిల్ 18 :** పశ్చిమాసియాలో పరిస్థితులు మళ్లీ ఉద్రిక్తంగా మారుతున్నాయి. హోర్ముజ్ జలసంధి తెరుచుకుందనే ఆనందం 24 గంటలు కూడా నిలవలేదు. మళ్లీ హోర్ముజ్ జలసంధిని మూసేస్తున్నట్టు ఇరాన్ ప్రకటించింది. అమెరికా తమ నౌకలపై విధించిన సముద్ర నిర్బంధం కొనసాగుతుండడమే ఇందుకు కారణమని టెహ్రాన్ పేర్కొంది. హోర్ముజ్‌పై కట్టుదిట్టమైన నియంత్రణ విధించినట్లు మిగతా 2లో...

## జర్నలిస్టులు ఉగ్రవాదులా?

**టీడీపీ ప్రభుత్వం జర్నలిస్టులపై కక్ష సాధిస్తోందని జగన్ ఆరోపణ**

**జర్నలిస్టులు పూడి శ్రీహరి, కేవీఆర్‌పై కేసులను ప్రస్తావించిన జగన్**




**అమరావతి ఏప్రిల్ 18 :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపైనా, కూటమి ప్రభుత్వంపైనా వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తున్నారని, ప్రత్యేకంగా జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకుని అక్రమ కేసులు బనాయిస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తే దేశద్రోహమా అని నిలదీశారు. 2లో...

# పాత బిల్లునే అమలు చేయండి

**● మహిళా రిజర్వేషన్‌పై ప్రతిపక్షాల డిమాండ్ ● ప్రధాని మోడీకి లేఖ రాయాలని నిర్ణయం**



**న్యూఢిల్లీ ఏప్రిల్ 18 :** లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోయిన ప్రతిపక్షాలు ప్రధాని మోడీకి లేఖ రాయాలని నిర్ణయించాయి. గతంలో పార్లమెంట్‌లో ఆమోదం పొందిన పాత బిల్లును అమలు చేయాలనే డిమాండ్‌కు సిద్ధమయ్యాయి. పార్లమెంటులో సీట్ల పెంపుతో సంబంధం లేకుండా తక్షణమే పాత మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని కోరుతున్నాయి. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ సహా ఇతర విపక్షాలు కలిసి ఇప్పటికే ఇండీ కూటమిగా ఏర్పడిన విషయం విదితమే. ప్రతిపక్ష నేతలంతా కలిసి మహిళా రిజర్వేషన్ బిల్లు వ్యవహారంలో కేంద్ర వైఖరిని తప్పుబడుతున్నారు. కేంద్ర తప్పిదాలను ప్రజలకు తెలియజేసే ఉద్దేశంతో అన్ని పార్టీలూ కలిసి ఒక ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించే అవకాశం ఉంది. దేశవ్యాప్తంగా పలు చోట్ల ప్రెస్ మీట్ నిర్వహించి కేంద్ర వైఖరిని ఎండగట్టడంతోపాటు బిల్లును అమలులోకి తేవాలని డిమాండ్ చేయబోతున్నాయి. అలాగే, రిజర్వేషన్ బిల్లు పేరుతో బీజేపీ భారతీయ రాజకీయ చిత్రాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తుందని విమర్శిస్తున్నాయి. సీట్ల పెంపుతో సంబంధం లేకుండా ప్రస్తుతం ఉన్న సీట్లలోనే 33 శాతం మహిళా కోటా అమలు చేయాలని కోరుతున్నాయి. సీట్ల పెంపు ద్వారా రాజకీయ సమతుల్యత దెబ్బతింటుందని, రిజర్వేషన్ పాలసీ ఉద్దేశమే మారిపోతుందని ప్రతిపక్షాలు అభిప్రాయపడుతు న్నాయి. సభలో కొత్త రిజర్వేషన్ బిల్లు ఓడిపోవడంతో మిగతా 2లో...



2లో

## తారెత్తిస్తున్న ఎండలు..
**కెరమెరిలో 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత**

## విపక్షాలు జీవితాంతం
# చింతిస్తాయి

**విపక్షాలు భారీ మూల్యం చెల్లించుకోవడం ఖాయం మోదీ**

**మహిళలకు విపక్షాలు వ్యతిరేకం**

**బిల్లును అడ్డుకుని పెద్ద తప్ప చేశాయి**

**ఊరూరా ఈ విషయం ప్రచారం చేయండి**

**కేబినేట్ భేటీలో ప్రధాని మోడీ సూచన**

**కేంద్ర ఉద్యోగులకు 2శాతం డిఎ పెంపు**

**13వేల కోట్లతో సావరిన్ మారిటైమ్ ఫండ్ ఏర్పాటు**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 :** మహిళా రిజర్వేషన్ల కోసం తెచ్చిన రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై ప్రధాని మోదీ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈ విషయంలో విపక్షాలు జీవితాంతం చింతిస్తాయన్నారు. ప్రధాని అధ్యక్షతన దిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో శనివారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు ఇవ్వకుండా ప్రతిపక్ష పార్టీలు పెద్ద తప్పు చేశాయని ప్రధాని మోదీ అన్నారు. ఇందుకు వారు భారీ మూల్యం మిగతా 2లో...

# మహిళా బిల్లును అడ్డుకోవడం దుర్మార్గం

- మహిళలను మోసం చేయడంలో కాంగ్రెస్ ఫస్ట్
- ఇప్పటికే 30 ఏళ్లుగా మోసం చేస్తోంది
- నిడదవోలులో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో నిరసన
- ర్యాలీలో పాల్గొన్న చంద్రబాబు కాంగ్రెస్‌పై ధ్వజం

**నిడదవోలు,ఏప్రిల్ 18 :** మహిళలను మోసం చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటైపోయిందని సీఎం చంద్రబాబు విమర్శించారు. ఇప్పటికే 30 ఏళ్లు కాంగ్రెస్ మోసం చేసిందని, మహిళా రిజర్వేషన్లు ఎప్పుడు అమలవుతాయో ఆ దేవుడికే తెలియాలని వ్యాఖ్యానించారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోవడంతో మహిళా రిజర్వేషన్ల అమలు 2034కి వెళ్తుందని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ఇండియా కూటమి వ్యతిరేకించినందుకు నిరసనగా శనివారం నిడదవోలులో ఎన్డీఏ కూటమి పక్షాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో సీఎం చంద్రబాబు, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మంత్రులు నిమ్మల రామ్మోహన్ నాయుడు, కందుల దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు. మహిళలు సరిగా చేయలేరని కొందరు విమర్శిస్తున్నారని, ఆడబిడ్డలే మగవారికంటే ఎక్కువగా సంపాదిస్తున్నారంటే అది మహిళల శక్తి కాదా అని అన్నారు. తల్లికి వందనం,



స్త్రీ శక్తి కార్యక్రమాల ద్వారా మహిళలకు చేయూతనిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్, మిత్రపక్షాలు సహకరిస్తే మహిళా బిల్లు ఆమోదం పొందేది. మహిళా బిల్లును ఎందుకు ఆమోదించలేదో చెప్పాలని విపక్షాలను నిలదీస్తున్నా. 1996లో దేవెగౌడ హయాంలో బిల్లుకు కాంగ్రెస్ మద్దతిచ్చినా వాళ్లు ఒప్పుకోలేదు. ఆ తర్వాత నాలుగుసార్లు బిల్లు వచ్చినా ఆమోదం పొందకుండా కాంగ్రెస్ అడ్డుకుంది. యూపీఏ హయాంలో రాజ్యసభలో బిల్లు ఆమోదించారు. రాజ్యసభలో భాజపా సమర్థించింది.. మరి అప్పుడు లోక్‌సభలో ఎందుకు తీసుకురాలేదు. అప్పుడే లోక్‌సభలో తీసుకువచ్చి ఉంటే ఆ క్రెడిట్ కాంగ్రెస్‌కే దక్కేది కదా అని అన్నారు. 2023లో మహిళా బిల్లు వచ్చినా.. 2026లో జనగణన జరగాల్సి ఉంది. జనగణన, డీలిమిటేషన్ తర్వాత మహిళా బిల్లుపై ముందుకెళ్లాలి. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని ఆరోపిస్తున్నారు. వాజ్‌పేయి హయాంలో 1971 జనాభా లెక్కల ప్రకారం ముందుకెళ్లారు. ప్రజలను తప్పుదోవ పట్టించి మహిళలకు రిజర్వేషన్లు దక్కకుండా చేశారు. ఇది దేశద్రోహం.. మహిళలకు చేసిన దగా, మోసమని హెచ్చరిస్తున్నా అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా సాధికారతలో ఏపీ ముందంజలో ఉందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తే కాంగ్రెస్ అడ్డుపడిందని పేర్కొన్నారు. ఈ పోరాటానికి దేశవ్యాప్త నిరసన నిడదవోలు నుంచి మొదలైందని తెలిపారు. నిడదవోలు పర్యటన చరిత్రలో నిలిచిపోతుందని చెప్పుకొచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2023లో తీసుకువచ్చారని సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. ఈ బిల్లు అమల్లోకి రావాలంటే, 2026లో జనగణన జరగాల్సి ఉందని తెలిపారు. అలాంటి బిల్లుకు ఇండియా కూటమి నేతలు ఎందుకు మద్దతు ఇవ్వలేదని నిలదీశారు. దక్షిణాది రాష్ట్రాలకు నియోజకవర్గాల పునర్విభజన బిల్లుతో నష్టం జరుగుతోందని ఇండియా కూటమి నేతలు అంటున్నారని.. ఈ విషయంలో ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం చెప్పారని తెలిపారు.

# దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించే బాధ్యత నేను తీసుకుంటా..

**మొదటిపేజీ తరువాయి .**

మహిళా బిల్లు వీగిపోవడం.. భాజపా విధానాల ఓటమిగా భావించాలి. ఈ బిల్లుపై ప్రధాని మోదీకి నిజాయతీ లేదు. నిజాయతీగా మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువస్తే.. పార్లమెంట్‌లో అందరూ మద్దతు తెలిపేవారని అన్నారు. అయితే మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చి దక్షిణాదికి అన్యాయం చేయాలని చూశారు. ప్రధాని మోదీ.. ఉత్తర, దక్షిణ భారత్ మధ్య అంతరాలు సృష్టించే విధానాన్ని విరమించుకోవాలన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుపై మాకు చిత్తశుద్ధి ఉంది. 2023 నాటి మహిళా బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలి. ఆ బిల్లు పెడితే మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇందులోనూ ఎస్సీ, ఎస్టీ ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి. మహిళా రిజర్వేషన్ల బిల్లు విషయంలో రాజకీయం చేయాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధాని నరేంద్ర మోదీ సర్కార్ నిజాయితీగా తీసుకురాలేదని రేవంత్ రెడ్డి అన్నారు. మూడు బిల్లుల పేరుతో డీలిమిటేషన్ అమలుకు కుట్ర చేశారని ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర చేసిందని.. దక్షిణాదికి జరిగే అన్యాయాన్ని లోక్ సభ సాక్షిగా అడ్డుకున్నామని పేర్కొన్నారు. విపక్షాల ఐక్యతతో మోదీ సర్కార్ ఓడిపోయిందన్నారు. ఇది రాజకీయ ఓటమి కాదని, బీజేపీ విధానాల ఓటమి అంటూ వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఇప్పటికే పాసైందని.. చిన్న సవరణలతో రిజర్వేషన్లు అమలు చేయవచ్చని రేవంత్ అన్నారు. రిజర్వేషన్లు తొలగించేందుకే బీజేపీ కుట్ర చేసిందని.. బీజేపీకి 400 సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చేవారని తీవ్రంగా మండిపడ్డారు. విపక్షాలపై బురద జల్లేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. 2023 మహిళా బిల్లును యథాతథంగా అమలు చేయాలని బీజేపీకి సూచించారు. అలా చేస్తే ఇండి కూటమి ఏకగ్రీవంగా మద్దతు ఇచ్చేందుకు సిద్ధమని ఆయన పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించి తీసుకువచ్చే బాధ్యత తనదని ఈ సందర్భంగా రేవంత్ హామీ ఇచ్చారు. మహిళా రిజర్వేషన్లపై తమకు చిత్తశుద్ధి ఉందని, యూపీ ఎన్నికల్లోపు వాటిని అమలు చేయాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. దీంతో ప్రజల్లో ఎవరికి మద్దతు ఉందో ప్రజాక్షేత్రంలోనే తేలుతుందని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. బిల్లును అడ్డుకోకుంటే డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసేవారని ధ్వజమెత్తారు. నార్త్, సౌత్ మధ్య అంతరాలు పెట్టే విధానం ఇకనైనా మార్చుకోవాలని బీజేపీకి సీఎం రేవంత్ రెడ్డి హితవుపలికారు. ఇకపోతే బీజేపీతో పొత్తు పెట్టుకున్న పార్టీల మనగడ భవిష్యత్తులో కష్టంగా ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబాబు నాయుడు పరిస్థితి కూడా అలాగే అవుతుందని పేర్కొన్నారు. నితీశ్ కుమార్, ఏక్ నాథ్ షిండేలా పరిస్థితి మనం ఇప్పుడు చూస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం బీజేపీకి కేంద్రంలో సీట్లు తక్కువగా ఉన్నాయి కాబట్టి టీడీపీకి ఇంపార్టెన్స్ ఇస్తోందని పేర్కొన్నారు. లోక్‌సభ, రాజ్యసభ ఉన్నది చట్టాలు చేయడానికి మాత్రమేనని చెప్పుకొచ్చారు. వాటిని ఇంప్లిమెంట్ చేసేది స్థానికంగా ఉండే రాష్ట్ర ప్రభుత్వాలు అధికార యంత్రాంగమని తెలిపారు. 2/3 మెజార్టీ వచ్చినంత మాత్రాన అన్నింటిని చట్టాలు చేయలేమని పేర్కొన్నారు. కేంద్రంలో మెజార్టీ ఉందని ప్రధానిగా ఉన్న ఎవరైనా తనకు తనకు రాజుగా 2/ 3 మెజార్టీతో చట్టం చేసుకుంటే ఒప్పుకోరు కదా అని ప్రశ్నించారు. డిక్టేటర్‌షిప్‌ని ఎవరు ఒప్పుకోరని చెప్పారు. ఏపీలో ప్రతిపక్షానికి కేవలం 11 సీట్లే ఉన్నాయని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# రాజకీయ పునరేకీకరణ ప్రారంభమయ్యింది

**మొదటిపేజీ తరువాయి**

ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆత్మగౌరాన్ని దెబ్బ తీసిన ఎంపీ విషయంలో బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని వెల్లడించారు. బడేబాయి, చోటే బాయి బంధం మరో సారి బయటపడిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎంపీ లు పార్లమెంట్లో లేని లోటు నిన్న స్పష్టంగా కన్పించిందని హరీష్‌రావు వెల్లడించారు. తెలంగాణ ఉద్యమం, ప్రజల మీద విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. భారత్ - పాక్ విభజనతో తెలంగాణ ఏర్పాను పోల్చుతారా అంటూ మాజీ మంత్రి మండిపడ్డారు. ఇది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిందన్నారు. పార్లమెంట్‌లో బిల్లు పాస్ అయి.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిందని హరీశ్ రావు తెలిపారు. ఎంపీ తప్పు మాట్లాడితే.. క్షమాపణ చెప్పాల్సింది పోయి వెనుకేసుకుని వస్తున్నారని మండిపడ్డారు. లోక్ సభలో బీఆర్ఎస్ ఎంపీలు లేని లోటు తెలుస్తోందన్నారు. బీజేపీ ఎంపీ వ్యాఖ్యలపై కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు పెదవులు మూసుకుని కూర్చున్నారని మండిపడ్డారు. తేజస్వి సూర్య మూతి పగిలే సమాధానం చెప్పలేకపోయారని అన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను గాయపరిచారన్నారు. మహిళా బిల్లు విషయంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు నాటకామాడుతున్నాయని విమర్శించారు. ఎంపీ తేజస్వి యాదవ్ వ్యాఖ్యలను సీఎం రేవంత్ ఇప్పటి వరకు ఖండించలేదని,రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం రాబోతుందని, దానికి నిదర్శనం బీఆర్ఎస్‌లో జీవన్ రెడ్డి చేరిక అని స్పష్టం చేశారు. రాజకీయల్లో విలువలతో



కూడిన రాజకీయం చేసిన వ్యక్తి జీవన్ రెడ్డి అని కొనియాడారు.మహిళా బిల్లును డీలిమిటేషన్‌తో ఎందుకు ముడి పెట్టారని ప్రశ్నించారు. మెజారిటీ లేకున్నా బిల్లు పెడతారా అని నిలదీస్తూ.. రాజకీయం కోసమే బిల్లు ప్రవేశపెట్టారని మాజీ మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు టి.జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరబోతున్న సందర్భంగా జిల్లాలో పండుగ వాతావరణం కనిపిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ నెల 20న జగిత్యాలలో జరగనున్న కేసీఆర్ ' ప్రజా ఆశీర్వాద సభ' ఏర్పాట్లను మాజీ మంత్రి హరీష్‌రావు, కొప్పుల ఈశ్వర్ , ఎమ్మెల్సీ రమణ, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులతో కలిసి పరిశీలించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రాజకీయ పునారేకీకరణ జరుగుతుందని వెల్లడించారు. జగిత్యాల నుంచి బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం అవుతుందని, జగిత్యాల నుంచి బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని దీమాను వ్యక్తం చేశారు.కేసీఆర్ బయటకు వస్తే గుంట నక్కలు బయపడుతున్నాయని పేర్కొన్నారు.కేసీఆర్ జగిత్యాలలో సభ ఉంటే మేడి గడ్డలో రేవంత్ సభ ఏర్పాటు చేసుకున్నాడని విమర్శించారు. రేవంత్ హైట్‌లో చిన్న అనుకున్న. కానీ రేవంత్‌ది చిన్న మెదడని, ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే హై బ్రిడ్, క్రాస్ బ్రిడ్ ఎమ్మెల్యేనా అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన కేసీఆర్ సభ విజయవంతమవుతుందని, కేసీఆర్ సీఎం కావడం ఖాయమని అన్నారు. ఈనెల 20న కేసీఆర్ సాయంత్రం 5,30 నిముషాలకు చేరుకుంటారని వివరించారు. సుమరు గంట సేపు కేసీఆర్ సభ ఉంటుందని కేటీఆర్ వెల్లడించారు.

# రెండోవిడత రైతుభరోసా విడుదలకు సిద్ధం

**హైదరాబాద్, ఏప్రిల్ 18 :** తెలంగాణ రైతులకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'రైతు భరోసా'పథకం రెండో విడత నిధుల విడుదలకు ముహూర్తం ఖరారైంది. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది రైతులకు పెట్టుబడి సాయం అందనుంది.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమమే ధ్యేయంగా కీలక నిర్ణయం తీసుకున్నారు. వానాకాలం సాగుకు అన్నదాతలు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో రైతు భరోసా నిధులు విడుదల చేయాలని సీఎం నిర్ణయించారు. భూపాలపల్లి జిల్లా కాటారంలో ఈనెల 20వ తేదీన నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈ నిధులను విడుదల చేయనున్నారు. బటన్ నొక్కి నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి నగదును జమ చేయనున్నారు. రెండో విడత నిధుల విడుదల ద్వారా రాష్ట్రంలోని మెజారిటీ రైతులకు లబ్ది చేకూరనుంది. ప్రతి ఎకరానికి రూ. 6,000 చొప్పున పెట్టుబడి సాయం అందనుంది. ఈ విడతలో 45,11,947 మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.50 కోట్ల ఎకరాలకు ఈ సాయం వర్తించనుంది. ప్రభుత్వం రైతు భరోసా కోసం భారీగా నిధులను వెచ్చిస్తోంది. దీనికి సంబంధించిన గణాంకాలు కింది విధంగా ఉన్నాయి. ఇప్పటికే ప్రభుత్వం రూ. 3,590 కోట్లను రైతుల ఖాతాల్లో సక్సెస్‌ఫుల్‌గా జమ చేసింది. 20వ తేదీన రూ. 5,653 కోట్లు జమ కానున్నాయి. మొత్తం 73 లక్షల మంది రైతులకు ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరనుంది.

# విపక్షాలు జీవితాంతం చింతిస్తాయి

**మొదటిపేజీ తరువాయి**

చెల్లించుకుంటాయని వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని కప్పిపుచ్చుకోవడానికి సాకులు వెతుకుతున్నారని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలు మహిళలకు వ్యతిరేకమనే విషయాన్ని ప్రతి గ్రామానికి చేరేలా తెలియజేయాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 131వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. అయితే, 298–230 ఓట్ల తేడాతో ఇది వీగిపోయింది. ఇకపోతే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కరవు భత్యం (డీఏ) 2 శాతం పెంచడానికి నిర్ణయం తీసుకుంది. దీనికి కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వం డీఏను సవరిస్తుంది. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ భత్యాన్ని అందజేస్తారు. ఏటా జనవరి, జులైలో ఈ సవరింపు ఉంటుంది. అయితే ఈసారి డీఏ పెంపు ప్రకటన ఆలస్యమైంది. దాంతో ఉద్యోగుల నుంచి ఆందోళన వ్యక్తమైంది. అలాగే ఈ క్యాబినెట్ సమావేశంలో సావరిన్ మారిటైమ్ ఫండ్ ఏర్పాటుకు కూడా ఆమోదం లభించింది. దీనికోసం రూ.13వేల కోట్లు కేటాయించనున్నారు. దీనికింద భారత జెండా నౌకలు, భారత్ నుంచి రాకపోకలు సాగించే నౌకలకు బీమా కవరేజీ అందించడమే లక్ష్యం. పశ్చిమాసియా ఉద్రిక్తతలతో హర్మూజ్ జలసంధిలో రవాణా నౌకలపై దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ నిధిని ఏర్పాటుచేయడం గమనార్హం.

# పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స

**మొదటిపేజీ తరువాయి**

ఉండగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను వెంటనే ఆసుపత్రికి తరలించారు. వ్యక్తిగత వైద్యుల సూచన మేరకు శుక్రవారం నాటి అధికారిక కార్యక్రమాలను కూడా పవన్ కల్యాణ్ రద్దు చేసుకున్నారు. ఆసుపత్రిలో ఆయనకు వైద్య పరీక్షలతో పాటు ఎంఆర్ఐ కూడా నిర్వహించారు. రిపోర్టులను సమీక్షించిన వైద్యులు, శస్త్రచికిత్స అవసరమని నిర్ధారించి విజయవంతంగా పూర్తి చేశారు. వారం నుంచి పది రోజుల పాటు విశ్రాంతి తీసుకున్న తర్వాత పవన్ కల్యాణ్ తిరిగి అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనవచ్చని వైద్యులు తెలిపారు. అయితే, ఆయన పూర్తిస్థాయిలో కోలుకోవడానికి గణనీయమైన సమయం పడుతుందని, దీర్ఘకాలికంగా జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ వివరాలను జనసేన అధ్యక్షుడి రాజకీయ కార్యదర్శి పి. హరిప్రసాద్ ఒక ప్రకటనలో వెల్లడించారు.కాగా, పవన్ కల్యాణ్‌కు హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో శస్త్రచికిత్స నిర్వహించినట్టు తెలుస్తోంది.

# హర్మూజ్‌పై మళ్లీ పీటముడి

**(మొదటిపేజీ తరువాయి)**

ప్రకటించింది. అమెరికా తన నిర్బంధాన్ని ఎత్తివేయకపోతే జలసంధి పూర్తిగా తెరవబోమని ఇరాన్ తేల్చి చెప్పింది. హోర్ముజ్‌ను తెరిచినప్పటికీ ఇరాన్ నౌకలపై తమ దిగ్బంధనం కొనసాగుతుందని ట్రంప్ ప్రకటించడం ఉద్రిక్తతలను పెంచింది. హోర్ముజ్ జలసంధి గురించి, శాంతి ఒప్పందం గురించి ట్రంప్ సోషల్ మీడియాలో చేస్తున్న పోస్టులన్నీ అబద్ధాలేనని, దౌత్య చర్చలపై ముందుకు సాగుతుండగా ఇలాంటి తప్పుడు సమాచారాన్ని ఇరాన్ అంగీకరించదని ఆ దేశ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ ఘాలిబఫ్ పేర్కొన్నారు. కాగా, అమెరికా–ఇరాన్ మధ్య ఏప్రిల్ 20న రెండో దఫా శాంతి చర్చలు జరగబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్ వేదికగానే ఇవి జరగబోతున్నట్టు ఇరాన్ మీడియా పేర్కొంటోంది. అయితే ఈ శాంతి చర్చలు వేదిక, తేదీ గురించి అమెరికా ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. ఈ క్రమంలో హర్మూజ్ జలసంధిని తెరుస్తామని ప్రకటించిన ఇరాన్ మళ్లీ ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. శనివారం తాజాగా మళ్లీ మూసివేస్తున్నట్లు ప్రకటించింది. ఇరాన్ ఓడరేవులపై అమెరికా దిగ్బంధనం ఉన్నంత వరకు హర్మూజ్ జలసంధిని మూసివేసి రవాణాను అడ్డుకుంటామని ఇరాన్ అమెరికాను హెచ్చరించింది. అమెరికాతో ఇరాన్ అణు ఒప్పందానికి వచ్చే వరకు ఈ జలసంధి దిగ్బంధనం కొనసాగుతుందని ట్రంప్ ప్రకటించిన కొన్ని గంటల్లోనే ఇరాన్ హర్మూజ్‌ని మూసివేస్తున్నట్లు ప్రకటించింది.కాగా, ట్రంప్ శనివారం 'కొన్ని మంచి వార్తలున్నాయని చెప్పుకొచ్చారు. బుధవారంలోగా ఒప్పందం కుదరకపోతే యుద్ధంలో కాల్పుల విరమణను పొడిగించకపోవచ్చని ఆయన అన్నారు. ట్రంప్ వ్యాఖ్యల అనంతరం ఇరాన్ ఈ నిర్ణయం తీసుకుంది.

# జర్నలిస్టులు ఉగ్రవాదులా?

**(మొదటిపేజీ తరువాయి)**


ఇది జంగిల్ రాజ్ కాదా అని ఆయన ప్రశ్నించారు.సీనియర్ జర్నలిస్టులైన పూడి శ్రీహరి, కేవీఆర్‌లపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్టు జగన్ తెలిపారు. "బీసీ వర్గానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ పూడి శ్రీహరి చేసిన తప్పేంటి? అతనిపై అక్రమ కేసులు పెట్టి, ఇంట్లో సోదాలు చేయడానికి అతనేమైనా ఉగ్రవాదా? టెర్రరిస్టా?" అని జగన్ ప్రశ్నించారు. అదేవిధంగా, తెలంగాణకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ కేవీఆర్ ఇంట్లో లేని సమయంలో ఆయన కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేయడం రెడ్‌బుక్ పాలనకు నిదర్శనమని ఆరోపించారు. పొలిటికల్ గవర్నెన్స్ ముసుగులో ఇలాంటి అరాచకాలకు పాల్పడతారా అని నిలదీశారు.గడిచిన రెండేళ్లలో మహిళలు, బాలికలపై జరిగిన ఎన్నో దాడుల ఘటనల్లో నిందితులపై చర్యలు తీసుకోని ప్రభుత్వం, తమను ప్రశ్నించిన వారిపై మాత్రం వెంటనే కేసులు పెడుతోందని జగన్ విమర్శించారు. "మీ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు మహిళలపై అత్యాచారాలు, హత్యలు చేసినా వారిపై చర్యలు తీసుకోలేదు. కానీ, వాస్తవాలు మాట్లాడితే మీకు ఎందుకు అంత ఉలుకు?" అని ప్రశ్నించారు.

# 20నుంచి 26 వరకు వెల్ఫేర్ వీక్

**(మొదటిపేజీ తరువాయి)**

క్షుణ్ణంగా పర్యవేక్షించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందించాలని ఘోష్ సూచించారు. ప్రజాప్రతినిధు లను అన్ని కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వామ్యం చేయాలని, తద్వారా విస్తృత ప్రచారం, పారదర్శకత పెరుగుతుందని ప్రణాళిక కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ తెలిపారు. ప్రభుత్వ ప్రధాన పథకాలు సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని అన్నారు. వ్యవసాయ కార్యదర్శి సురేంద్ర మోహన్, సిహెచ్. ప్రియాంక, ఇతర అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

# తారెత్తిస్తున్న ఎండలు..
# కెరమెరిలో 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత



**హైదరాబాద్,ఏప్రిల్ 18 :** రాష్ట్రవ్యాప్తంగా ఎండలు తారెత్తిస్తున్నాయి. శనివారం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరిలో 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. నిజామాబాద్ జిల్లా మెండోరాలో 44.5 డిగ్రీలు, జగిత్యాల జిల్లా ఉండపల్లిలో 44.4 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని తెలిపింది.వచ్చే మూడ్రోజుల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొన్నది. ఆదివారం రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల్లో మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని, సోమవారం పలు జిల్లాల్లో వడగండ్ల వర్షాలు కురిసే అవకాశమున్నదని వెల్లడించింది.

## చరబండరాజు నగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అంబేద్కర్ స్ఫూర్తి... పుస్తకాల పంపిణీ



**బాలానగర్ ఏప్రిల్ 19 ( పీపుల్స్ న్యూస్):**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని చెరబండరాజునగర్ లో అంబేద్కర్ స్ఫూర్తి పుస్తకాల పంపిణీ విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమం తెలంగాణ దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం చరబండరాజునగర్ లోని ప్రభుత్వ పాఠశాలలో ఒక విశిష్ట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 8వ, 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు "డా. బి.ఆర్. అంబేద్కర్ అంటే ఎవరు?" అనే పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల ను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవితం ప్రతి విద్యార్థికి మార్గదర్శకమని, ఆయన చూపిన సమానత్వం, విద్య, న్యాయం అనే విలువలను జీవితంలో ఆచరించాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులు చిన్న వయసులోనే అంబేద్కర్ ఆలోచనలను తెలుసుకోవడం ద్వారా సమాజంపై మంచి అవగాహన కలుగుతుందని, భవిష్యత్తులో బాధ్యత గల పౌరులుగా ఎదగడానికి ఇది ఎంతో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పుస్తకాల పంపిణీ ద్వారా విద్యార్థుల్లో సామాజిక చైతన్యం పెంపొందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఎన్ఎస్ కేకే స్కూల్‌లో 'అరైవ్ అలైవ్' కార్యక్రమం -- రోడ్డు భద్రతపై విద్యార్థులకు కీలక సందేశాలు

**-- అదనపు డీసీపీ సుదర్శన్**






**బాలానగర్ ఏప్రిల్ 19 ( పీపుల్స్ న్యూస్):**సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ పోలీసుల ఆధ్వర్యం లో ఫిరోజ్ గూడలోని ఎన్ఎస్ కేకే హై స్కూల్‌లో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత డ్రగ్స్ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలానగర్ సిఐ నర్సింహా రాజు నాయకత్వం వహించగా, పోలీస్ అధికారులు, వైద్య నిపుణులు, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిన్న వయస్సు నుంచే విద్యార్థుల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన డ్రగ్స్ దుష్ప్రభావాలపై జాగ్రత్తలు బాధ్యతాయుత ప్రవర్తన పెంపొందించి, వారిని భవిష్యత్తులో మంచి పౌరులుగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం లక్ష్యంగా పోలీసులు తెలిపారు. స్కూల్ ప్రిన్సిపాల్ సందేశం స్కూల్ ప్రిన్సిపాల్ ఎమ్. సునీత అతిథులను స్వాగతిస్తూ, విద్యార్థుల్లో సామాజిక బాధ్యత పెంపొందించేందుకు పోలీసుల ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని అభినందించారు. అదనపు డీసీపీ సుదర్శన్ కీలక సూచనలు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రాణాల విలువను గుర్తించాలి రోడ్లపై బాధ్యతాయుతంగా ప్రవర్తించాలి డ్రైవింగ్ సమయంలో మొబైల్ వినియోగం ప్రమాదకరం దీర్ఘ ప్రయాణాల్లో ప్రతి 2 గంటలకు విరామం తీసుకోవాలి సీటుబెల్ట్, హెల్మెట్ తప్పనిసరి అన్నారు. అలాగే, ఇటీవల యువతలో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ భద్రతపై అవగాహన ఈ కార్యక్రమంలో అధికారులు విద్యార్థులకు హెల్మెట్ ప్రాముఖ్యత ట్రాఫిక్ నియమాల పాటింపు బాధ్యతాయుత డ్రైవింగ్ గురించి స్పష్టంగా వివరించారు. సిఐ నర్సింహా రాజు సందేశం విద్య అనేది పుస్తకాలకే పరిమితం కాదు. రోడ్డు భద్రత, క్రమశిక్షణ, బాధ్యతపై అవగాహన పెంపే నిజమైన విద్య అని తెలిపారు. రోడ్లపై తీసుకునే ప్రతి నిర్ణయం సమాజంపై ప్రభావం చూపుతుందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎన్ని హాస్పిటల్ వైద్య నిపుణులు డా. హరినాథ్ బాలానగర్ ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్ డిఐ సక్రమ్,ఎస్ఐ సరిత రెడ్డి, ఎస్ఐ హాజీ మియా స్కూల్ టీచర్స్, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## "మాటల్లో మహిళా సాధికారత -- ఆచరణలో మహిళల పట్ల నిర్లక్ష్యం: బీజేపీ ద్వంద్వ వైఖరి బహిర్గతం చేయాలి.

**-- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మదన్ మోహన్..**



**బాలానగర్ ఏప్రిల్ 19 ( పీపుల్స్ న్యూస్):**దేశంలో మహిళల గౌరవం, సమానత్వం, రాజకీయ ప్రాతినిధ్యం గురించి గొప్పగా మాట్లాడే బీజేపీ పార్టీ అసలు వ్యవహారంలో మాత్రం పూర్తిగా విరుద్ధంగా ప్రవర్తిస్తున్నదనే విషయం మరోసారి స్పష్టమవుతోందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మదన్ మోహన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ పార్లమెంట్ నూతన భవన ప్రారంభోత్సవం వంటి చారిత్రాత్మక కార్యక్రమానికి దేశపు మహిళ రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడం, అలాగే అయోధ్యలో రామాలయం ప్రారంభోత్సవం వంటి అత్యంత ప్రతిష్ఠాత్మక వేడుకకు కూడా ఆమెను పక్కన పెట్టడం, మహిళల పట్ల బీజేపీ చూపుతున్న నిర్లక్ష్యానికి స్పష్టమైన నిదర్శనమన్నారు.మహిళా సాధికారత గురించి మాటల్లో గొప్పలు చెప్పే ఈ పార్టీ, తమ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎంతమంది మహిళలను ముఖ్యమంత్రులుగా నియమించింది? ఎంతమంది మహిళలకు రాష్ట్ర బీజేపీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించింది? అనే ప్రశ్నలకు సరైన సమాధానం ఇవ్వలేని పరిస్థితిలో ఉంది. ఇది వారి ద్వంద్వ వైఖరిని బయటపెడుతోందని, కాంగ్రెస్ పార్టీ, దేశంలో మొట్టమొదటి మహిళా స్వర్గీయ మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీని, 141 సంవత్సరాల ఘన చరిత్ర కాంగ్రెస్ పార్టీ కి అధ్యక్షురాలు గా సోనియా గాంధీని, మొట్టమొదటి మహిళా రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ ను, మొట్టమొదటి మహిళా లోక్ సభ స్పీకర్ గా మీరా కుమార్ ను, వివిధ రాష్ట్రాల్లో మహిళా ముఖ్యమంత్రులను చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది... ఇక ఇప్పుడు చర్చ జరుగుతున్న మహిళా రిజర్వేషన్ బిల్లు (అసెంబ్లీ, పార్లమెంట్ లో 33% సీట్లు ) ఆలోచనను ముందుతెచ్చింది కూడా కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వమే అన్నారు. ఆందోళన కరమైన విషయం ఏమిటంటే, బీజేపీ పాలనలో ఉన్న "డబుల్ ఇంజన్" రాష్ట్రాల్లోనే మహిళలపై దాడులు, అత్యాచారాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, మహిళల భద్రతను కాపాడడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమవుతోంది.ఇలాంటి మహిళా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న బీజేపీ, మహిళా రిజర్వేషన్ బిల్లును కూడా మొదట్లో వ్యతిరేకించిన పార్టీ కావడం గమనార్హం. ఇది మహిళల అభివృద్ధి పట్ల వారి అసలు ఉద్దేశాలను బయటపెడుతోందన్నారు. మహిళల గౌరవం కేవలం రాజకీయ నినాదంగా కాకుండా, నిజంగా ఆచరణలో చూపించాలని మేము బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. మహిళలకు సముచిత ప్రాధాన్యం, భద్రత, అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత

**"హెల్మెట్ -- మీ ప్రాణ రక్షకుడు**
**సీటు బెల్ట్ -- మీ కుటుంబానికి భరోసా"**
**భద్రతే ప్రాణ రక్షణ**
**పస్రాలో పోలీసుల విస్తృత వాహన తనిఖీలు**
**గోవిందరావుపేట( పస్రా)**










**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 (పీపుల్స్ న్యూస్ ):**ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని పస్రా పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం పోలీసులు విస్తృత వాహన తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకే ఆదేశాలు, డీఎస్పీ కిషోర్ సూచనల మేరకు పస్రా సీఐ దయాకర్ పర్యవేక్షణలో ఎస్ హెచ్ ఓ తాజుద్దీన్ ఆధ్వర్యంలో ప్రధాన కూడలి వద్ద విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో వాహనదారుల నిర్లక్ష్యం. ముఖ్యంగా కార్ డ్రైవర్లు సీటు బెల్ట్ లేకుండా డ్రైవింగ్ చేయడం, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా రాష్ డ్రైవింగ్ చేయడం, ట్రిబుల్ రైడింగ్ చేయడం వంటి ఘటనలు కనిపించాయి. కొన్ని సందర్భాల్లో ఎలక్ట్రిక్ స్కూటీలపై ప్రయాణించే వారు కూడా హెల్మెట్ ధరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు."మేము దగ్గర్లోనే వెళున్నాం", "ఇక్కడే స్థానికం" వంటి సాకులు చెబుతూ హెల్మెట్ ధరించకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని అధికారులు తెలిపారు. అయితే ప్రమాదం ఎప్పుడు, ఎక్కడ జరుగుతుందో ఎవరూ ఊహించలేరు. అలాంటి సమయంలో తలకు తీవ్ర గాయాలు తగిలి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని పోలీసులు హెచ్చరించారు.పోలీసులు వాహనదారులకు స్పష్టంగా తెలియజేసిన ముఖ్య విషయాలు:హెల్మెట్ ధరించడం ప్రతి ద్విచక్ర వాహనదారికి తప్పనిసరి.కారులో ప్రయాణించే వారు సీటు బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలి.ట్రిబుల్ రైడింగ్ పూర్తిగా నిషేధం. రాష్ డ్రైవింగ్ ప్రాణాలకు ప్రమాదకరం ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత.ఈ సందర్భంగా పోలీసులు రోడ్డు భద్రత నియమాలను పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జరిమానాలు మాత్రమే కాకుండా, లైసెన్స్ రద్దు వంటి చర్యలు కూడా తీసుకునే అవకాశం ఉందని తెలిపారు.అవగాహనతోనే ప్రమాదాలకు అడ్డుకట్ట.రోడ్డు ప్రమాదాలు ఒక్క క్షణంలో జీవితాలను మార్చేస్తాయి. చిన్న నిర్లక్ష్యం పెద్ద విషాదానికి దారి తీస్తుంది. కాబట్టి ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా తన ప్రాణం మాత్రమే కాకుండా ఇతరుల ప్రాణాలను కూడా రక్షించాలి. ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల్సిన "హెల్మెట్ -- మీ ప్రాణ రక్షకుడు సీటు బెల్ట్ -- మీ కుటుంబానికి భరోసా" పోలీసుల సూచనలు కేవలం నిబంధనలు కాదు... అవి మీ



జీవితాన్ని కాపాడే రక్షణ కవచం.ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి రోడ్డు భద్రతకు సహకరించాలి అన్నారు ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# రక్త దానం చేద్దాం ప్రాణాలను కాపాడుదాం

**రక్త దానం చేద్దాం ప్రాణాలను కాపాడుదాం.**
**రక్తదాతల సేవ స్ఫూర్తి అభినందనీయం.**
**జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దివాకర టి.ఎస్.**






**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 (పీపుల్స్ న్యూస్)**రక్తదానం చేయడం ద్వారా నిండు ప్రాణాలను కాపాడవచ్చని, రక్తదాతల సేవ స్ఫూర్తి ప్రశంసా నియమని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు.శనివారం ములుగు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ –టి జి ఓ అసోసియేషన్, టీఎన్జీవో యూనియన్ సంయుక్త ఆధ్వర్యంలో ములుగు గట్టమ్మ దేవాలయ సమీపంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మనం ఇచ్చే ప్రతి రక్తపు బొట్టు ఒక నిండు ప్రాణాన్ని నిలబెడుతుందని, రక్తదానం అనేది కేవలం ఒక కార్యక్రమంగా చూడకూడదని, అది ఒక గొప్ప సామాజిక సంస్కృతిగా మారాలని ఉద్ఘాటించారు. జీవితాలను కాపాడే మహత్తర సేవలో భాగంగా ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్తం అందుబాటులో ఉండడం అత్యవసర చికిత్స లలో ఎంతో కీలకమని, ముఖ్యంగా ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, అత్యవసర వైద్య సేవల సమయంలో రక్తదానం ప్రాణదాతగా నిలుస్తుందని అన్నారు.జిల్లాలోని



ప్రజలు,ఉద్యోగులు, ఉపాధ్యాయులు,యువత, పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు.అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావులు రక్తదానం చేసి ఉద్యోగులకు, దాతలకు స్ఫూర్తిగా నిలిచారు.ఈ కార్యక్రమంలో



అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, డి ఆర్ డి ఓ చంద్రశేఖర్, అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్, ఉద్యోగ సంఘ ప్రతినిధులు, యువత, వైద్య బృందం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో 'శ్రమదానం' -- స్వచ్ఛతకు సరికొత్త శుభారంభం....

**-- సమాజం మారాలంటే ప్రతి ఒక్కరూ మారాలి --**
**చిన్న చర్యలే పెద్ద మార్పుకు దారి తీస్తాయి..**
**-- బాలానగర్ సర్కిల్ ఇన్సపెక్టర్ నరసింహారాజు**





**బాలానగర్ ఏప్రిల్ 19 ( పీపుల్స్ న్యూస్):**సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ పోలీస్ స్టేషన్ మరోసారి ఆదర్శంగా నిలిచింది. పరిసరాల పరిశుభ్రతను మెరుగుపరచడం, ప్రజలకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందించడం లక్ష్యంగా శనివారం నిర్వహించిన 'శ్రమదానం కార్యక్రమం' విశేష స్పందన పొందింది. స్వచ్ఛతకు చేతులు కలిపిన పోలీసులు స్టేషన్ ఆవరణలో పేరుకుపోయిన చెత్తను తొలగించడం మాత్రమే కాకుండా, పచ్చదనాన్ని పెంచే దిశగా కూడా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు స్వయంగా ముందుకు వచ్చి, శ్రమదానం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమాన్ని బాలానగర్ సీఐ నరసింహ రాజు పర్యవేక్షించారు. వారితో పాటు ఎస్సైలు హాజీ మియా, వినోద్ కుమార్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. ముఖ్యంగా పాత వాహనాల సక్రమ నిర్వహణ స్టేషన్‌లో ఏళ్లుగా నిల్వ ఉన్న పాత వాహనాలను క్రమపద్ధతిలో అమర్చి వ్యర్థాలను వేరు చేసి శుభ్రపరిచారు. స్టేషన్ ఆవరణను క్లీన్, గ్రీన్ ఆర్గనైజ్డ్‌గా మార్చారు. ఈ సందర్భంగా ప్రజలకు సందేశం ఇస్తూ సీఐ నరసింహ రాజు మాట్లాడుతూ "పరిశుభ్రమైన వాతావరణం మన ఆరోగ్యం, మానసిక ప్రశాంతతకు ఎంతో అవసరం. కేవలం పోలీస్ స్టేషన్లు మాత్రమే కాకుండా, ప్రతి ప్రభుత్వ కార్యాలయం, ఆసుపత్రి, బహిరంగ ప్రదేశం పరిశుభ్రంగా ఉండాలి. ఇది మన అందరి బాధ్యత." కొత్త రూపంలో పోలీస్ స్టేషన్ ఈ శ్రమదానం కార్యక్రమంతో బాలానగర్ పోలీస్ స్టేషన్ ఇప్పుడు మరింత క్రమబద్ధంగా పరిశుభ్రంగా ప్రజలకు అనుకూలంగా మారింది. పోలీసులు చేసిన ఈ మంచి ప్రయత్నాన్ని ప్రజలు కూడా ఆదర్శంగా తీసుకుని, తమ పరిసరాలను "క్లీన్, గ్రీన్"గా ఉంచేందుకు ముందుకు రావాలని అధికారులు కోరారు. సమాజం మారాలంటే ప్రతి ఒక్కరూ మారాలి -- చిన్న చర్యలే పెద్ద మార్పుకు దారి తీస్తాయని సూచించారు.

# మొదలైన పెద్దమ్మతల్లి ప్రతిష్టాపన ఉత్సవాలు...





**(వెంకటాపూర్)ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 (పీపుల్స్ న్యూస్):** ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఉదయం గణపతి పూజతో మొదలైన కార్యక్రమం పెద్దమ్మ తల్లి ఉత్సవ మూర్తితో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. భక్తజనులు పంచామృతాలైన పాలు, పెరుగు, తేనె, నెయ్యి, పంచదార తో తల్లికి అభిషేకం నిర్వహించారు . కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించారు. డప్పు సప్పుల్లతో, భక్తి పాటలతో కదిలి, భక్తజనులు నృత్యాలు చేస్తూ అమ్మవారి ఊరేగింపును అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నూనె నరేష్, వెంకటాపూర్ మత్స్యశాఖ చైర్మన్ అలువాల ఐలయ్య, కుల పెద్దమనుషులు మంద వీరమల్లు,ఉప సర్పంచ్ అన్నబోయిన, మాజీ సర్పంచ్ సాదయాదగిరి,చొప్పరి సారయ్య, రెడ్డి మహేందర్, రెడ్డి పరశురాం, మెట్టు సురేష్, అలువాల చిన్న ఐలయ్య, అన్నబోయిన సారంగం, దేవేందర్, మంద బిక్షపతి, సతీష్, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# భౌరంపేట్‌లో ఘనంగా హిందూ సమ్మేళనం






**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 18 (పీపుల్స్ న్యూస్) :** ఆర్ఎస్ఎస్ స్థాపనకు 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా శనివారం దుండిగల్ సర్కిల్ భౌరంపేట్ లో హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న శతాబ్ది వేడుకలలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, ప్రజలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేశారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా యోగధారణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, హిందూ ధర్మ ప్రచారకులు బోధన్ ఉదయ్ మహారాజ్ స్వామీజీ హాజరై ధార్మిక విలువలు, సంస్కృతి పరిరక్షణపై సందేశం ఇచ్చారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,.మహిళా వక్త గా రాష్ట్ర సేవికా సమితి, బర్కత్ పూర, భాగ్ ప్రముకులు, భాగ్యనగర్ ఎబివిపి వైస్ ప్రెసిడెంట్ ఉషా ముదిగొండ హాజరై యువతలో దేశభక్తి, సేవా భావం పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. ఆర్ఎస్ఎస్ ప్రచారకులు, తెలంగాణ ప్రాంతీయ ప్రముకులు గాజుల శివశంకర్ మాట్లాడుతూ హిందూ సమాజ ఐక్యతపై విశ్లేషణాత్మక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా భజనలు, దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. స్థానిక యువకులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమానికి మరింత శోభ తీసుకొచ్చారు. గ్రామంలోని వివిధ కాలనీల నుండి వచ్చిన ప్రజలు ఏకమై ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయడం విశేషం.

# పోలీసు ప్రధాన కార్యాలయంలో నూతన క్యాంటీన్ ప్రారంభం





**హైదరాబాద్ ,క్రైమ్ బ్యూరో, ఏప్రిల్ 18 (పీపుల్స్ న్యూస్) :** రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయం లో సిబ్బంది సౌకర్యార్థం నూతనంగా నిర్మించిన 'సురుచి' స్టాఫ్ క్యాంటీన్‌ను శనివారం డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి ప్రారంభించారు. పోలీసు సంక్షేమ విభాగం ఆధ్వర్యంలో ఈ క్యాంటీన్‌ను అత్యాధునిక వసతులతో నిర్మించారు.కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిజిపి బి .శివధర్ రెడ్డి రిబ్బన్ కత్తిరించి క్యాంటీన్‌ను ప్రారంభించారు. అనంతరం అధికారులతో కలిసి క్యాంటీన్ ప్రాంగణాన్ని , సిబ్బందికి కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో శాంతి భద్రతల విభాగం అదనపు డిజిపి మహేష్ ఎం. భగవత్, టీఎస్ఎల్‌పీఆర్‌బీ ఛైర్మన్ వి.వి. శ్రీనివాసరావు, సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్, వెల్ఫేర్ ఐజీపీ గజరావు భూపాల్, రైల్వే ఐజీపీ రమేష్ నాయుడు, టీజీ పిక్స్ చీఫ్ ఇంజనీర్ డి తులసీదర్ రెడ్డి , వెల్ఫేర్ డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి తో పాటు పలువురు పోలీసు అధికారులు, డిజిపి కార్యాలయం సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# సంఘం పేరుతో స్వార్ధ రాజకీయాలు చేస్తే బహిష్కరణ ఖాయం!

## -- టిడిఎస్ఎస్ ఘాటు స్పందన
## సంఘాన్ని వాడుకుంటే ఊరుకోం..



**బాలానగర్ ఏప్రిల్ 19 ( పీపుల్స్ న్యూస్):**తెలంగాణ దళిత సంక్షేమ సంఘం పేరును దుర్వినియోగం చేస్తూ, తాను వ్యవస్థాపక అధ్యక్షుడినని ప్రకటించుకున్న ఆదిముల్ల రాము ప్రచారం పూర్తిగా అసత్యమని టిడిఎస్ఎస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. శనివారం బాలానగర్ రాజుకాలనీ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన అత్యవసర సమావేశంలో సంఘం నాయకత్వం ఏకగ్రీవంగా ఈ అబద్ధపు ప్రచారాన్ని ఖండిస్తూ, ఇది కేవలం వ్యక్తిగత ప్రచారం కోసం చేసిన కుట్రగా పేర్కొంది. సంఘం ముఖ్య సలహాదారుడు నల్లా విల్సన్ మాట్లాడుతూ, సంఘం స్థాపనలో నిజంగా కృషి చేసిన వారిని పక్కనబెట్టి, ఎప్పుడూ కనిపించని వ్యక్తి ఒక్కసారిగా వ్యవస్థాపకుడినని చెప్పుకోవడం దురుద్దేశపూరిత చర్యయని మండిపడ్డారు. సలహాదారులు మల్లిగారి లక్ష్మీనారాయణ, అధ్యక్షుడు కలమూరి శ్రీనివాస్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మహంకాళి శివశంకర్ తదితరులు మాట్లాడుతూ ఇది సంఘాన్ని దెబ్బతీయడానికి పన్నిన పథకం తప్ప మరేమీ కాదని స్పష్టం చేశారు. ఈ నెల 14న శోభనా బస్ స్టాప్ వద్ద జరిగిన డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఉదాహరణగా చూపుతూ, అసలు కార్యక్రమం నిర్వహణలో శ్రమించిన నాయకులను పక్కన పెట్టి, కొందరు వ్యతిరేక వర్గాలు ముందే వచ్చి ఎమ్మెల్యేతో కలిసి కార్యక్రమాన్ని తమదిగా చూపించుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఈ ఘటనను ఉపయోగించుకుని ఆదిముల్ల రాము తాను వ్యవస్థాపకుడినని ప్రచారం చేసుకోవడం సంఘాన్ని అవమానపరచడమేనని మండిపడ్డారు. సంఘం ఏర్పాటైన ప్రారంభ దశలో అడాక్ కమిటీలోనూ లేని వ్యక్తి, ఇప్పుడు వ్యవస్థాపకుడిగా చెప్పుకోవడం ఎంత వరకు సమంజసం అని నాయకులు ప్రశ్నించారు. ఈ వ్యవహారం వెనుక స్పష్టమైన కుట్ర ఉందని, సంఘం ప్రతిష్టను దెబ్బతీయడానికి కొన్ని శక్తులు కదిలిపోతున్నాయని తీవ్రంగా విమర్శించారు.ఇకపై సంఘం పేరుతో సంఘానికి వ్యతిరేకంగా లేదా చెడ్డ పేరు తీసుకువచ్చే విధంగా ఎవరైనా వ్యవహరించినా, ఎలాంటి నోటీసులు లేకుండా, ఎలాంటి సంజాయిషులు అడగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా ఆదిముల్ల రామును సంఘం నుండి మాత్రమే కాకుండా, ప్రాథమిక సభ్యత్వం నుండి కూడా బేషరతుగా బహిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.సంఘం అనేది వ్యక్తులది కాదనీ, ఆశయాలదని దానిని వ్యక్తిగత ప్రచారం కోసం వాడుకునే ప్రయత్నం చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించంబోమని వారు హెచ్చరించారు.

# కేంద్రపురావస్తు శాఖ ఆధ్వర్యంలో రామప్పలో ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభం



**(రామప్ప)ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 (పీపుల్స్ న్యూస్):** ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామప్ప దేవాలయంలో కేంద్రపురావస్తు శాఖ ఆధ్వర్యంలో ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసిల్దార్ గిరిబాబు హాజరై ఫోటో ఎగ్జిబిషన్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పురావస్తు అధికారులు, మాట్లాడుతూ భారతదేశంలో మూడు వేలకు పైగా కేంద్రపురావస్తు శాఖ ఆధ్వర్యంలో వారసత్వ కట్టడాలను పరిరక్షిస్తున్నామని ఇందులో 43 యునోస్కో గుర్తించిన ప్రపంచ వారసత్వ కట్టడాలు ఉన్నాయని ఆ ప్రపంచ వారసత్వ కట్టడాల ఫోటో ఎగ్జిబిషన్ను రామప్పలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వారసత్వ కట్టడాలను సంరక్షించడంలో ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఆర్కియాలజిస్ట్ సాయి కృష్ణ సీనియర్ సిఎ అజిత్, ఆర్ ఐ లు రమేష్ సుధాకర్, సీనియర్ అసిస్టెంట్ రాజు, కేంద్ర పురావస్తు, గార్డెన్, దేవాదాయ శాఖల సిబ్బంది, టూరిస్ట్ పోలీస్ లు, టూరిజం గైడ్స్ పాల్గొన్నారు

# ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## ప్రజలతో మమేకమై ప్రజా దర్బార్ కార్యక్రమం.
## గ్రామ సమస్యలను గ్రామంలోనే సత్వరమే పరిష్కరించే విధంగా ఆదేశాలు.
## రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క





**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 (పీపుల్స్ న్యూస్)**ప్రజల సమస్యలను గ్రామాలలోనే క్షేత్రస్థాయిలో పరిష్కరించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, నేరుగా ప్రజలతో మమేకమై సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారానికి సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలిస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ సీతక్క తెలిపారు.శనివారం ములుగు మండలం రాయినిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో రాయినిగూడెం, కొత్తూరు, పంచోత్తుల పల్లె గ్రామాలకు సంబంధించి, అనంతరం సర్వాపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రైమరీ పాఠశాలలో పెగడపల్లి, సర్వాపురం, అంకన్న గూడెం గ్రామాల ప్రజల సమస్య పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమాల్లో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుంటూ అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భాల్లో మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామాలలోని సమస్యలను నేరుగా పరిష్కరించడానికి గ్రామాలలో ప్రజా దర్బార్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాలలో ఉండే గ్రామస్తులు కార్యాలయాలకు రాలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిని దృష్టిలో ఉంచుకొని స్వయంగా ఆ గ్రామాలలోనే ప్రజా దర్బార్ నిర్వహించి, సమస్యలపై గ్రామ అభివృద్ధిపై కూలంకషంగా చర్చించుకోవడానికి అణువుగా ఉండటానికి ఇలాంటి కార్యక్రమాలను ప్రజలతో మమేకమై ఏర్పాటు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా స్థానిక సమస్యలు వెంటనే పరిష్కరించడం వలన ప్రజలు సమస్యల నుంచి ఉపశమనం కలగడమే కాక అనేక ప్రయోజనాలు చేకూరుతూ మెరుగైన అభివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడానికి అహర్నిశలు జిల్లా అభివృద్ధికి పాటుపడుతున్న జిల్లా కలెక్టర్ ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భాల్లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని గ్రామాలలోనే ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కరించడానికి వీలవుతుందని, మారుమూల ప్రాంతాలలో ఉండే ప్రజలు సమస్యల విన్నపానికై కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేదని గ్రామాలకే ప్రభుత్వ యంత్రాంగం అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి, ఆర్డిఓ వెంకటేష్, రాష్ట్ర పంచాయతీ రాజ్ డైరెక్టర్ భగవాన్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, అన్ని గ్రామాల ప్రజలు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం ప్రమాద బాధిత బాలుడికి ప్రభుత్వ సహాయం చెక్కును అందచేత.

## రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.



**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 (పీపుల్స్ న్యూస్):**మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద జరిగిన ప్రమాదంలో కాలు దెబ్బతిన్న బాలుడి కుటుంబానికి దేవాదాయ శాఖ ఆర్థిక సహాయం, ఉద్యోగ భరోసా కల్పించారు.శనివారం ములుగు జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా బాధిత బాలుడి కుటుంబానికి దేవాదాయ శాఖ తరుపున చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధి ,కారి ఈఓ ఒక ప్రకటన విడుదల చేశారు.ప్రమాదం జరిగిన వెంటనే బాలుడిని తల్లిదండ్రులకు సమాచారం మేరకు ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించి అత్యంత నాణ్యమైన వైద్యం అందించడం జరిగిందని, వైద్యానికి అయిన ప్రతి ఒక్క రూపాయి ఖర్చును ప్రభుత్వమే పూర్తిగా భరించిందని తెలిపారు. బాలుడి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని బాలుడి పేరు మీదనే ఆర్థిక సహాయాన్ని ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో బ్యాంకులో జమ చేయడం జరిగిందని, బాలుడి తల్లికి కుటుంబ పోషణార్థం దేవాదాయ శాఖలో, మేడారం వనదేవతల సన్నిధి ప్రాంగణం లోనే అవుట్‌సోర్సింగ్ విధానంలో ఉద్యోగం కల్పించి నెలకు రూ. 18,000/- వేతనం అందజేయబడుతుందని పేర్కొన్నారు. బాలుడి గాయం నుంచి పూర్తిగా కోరుకున్న అనంతరం అతనికి నాణ్యమైన కృత్రిమ కాలు అమర్చడంతో పాటు, సౌకర్యార్థం ఒక స్కూటీ కూడా అందజేయడం జరుగుతుందని ఈఓ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., మేడారం పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధ బోయిన జగ్గారావు, బాలుడి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు నాణ్యమైన భోజనమే అన్న క్యాంటీన్ల లక్ష్యం



**అనకాపల్లి జిల్లా, ఏప్రిల్ 18 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో అన్న క్యాంటీన్లు మూసేశారని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు నాణ్యమైన భోజనం పెట్టడమే అన్న క్యాంటీన్ల ముఖ్య ఉద్దేశమని వ్యాఖ్యానించారు. వైసీపీ హయాంలో జగన్ రెడ్డి అన్న క్యాంటీన్లను కూడా రద్దు చేశారని ప్రస్తావించారు. పేదలకు భోజనాన్ని దూరం చేశారని ధ్వజమెత్తారు. (శనివారం) పాయకరావుపేట నియోజకవర్గంలో హోం మంత్రి అనిత పర్యటించారు. పాయకరా వుపేట పట్టణంలో రూ. 61 లక్షలతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను ప్రారంభి ంచారు. ప్రతిష్ఠాత్మకంగా అన్న క్యాంటీన్లు..స్థానికులతో కలిసి అనిత భోజనం చేశారు. భోజనాలు ఏలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడారు. పాయకరావుపేట పట్టణంలో అన్న క్యాంటీన్‌ను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు. ఎన్డీఏ ప్రభుత్వం అన్న క్యాంటీన్లను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని పేర్కొన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో నక్కపల్లి అడ్డరోడ్డు సమీపంలో మరో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తామని మాటిచ్చారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌లకు ధన్యవాదాలు తెలిపారు.సరయ్యు చెరువును అభివృద్ధి చేస్తాం..అనంతరం, పాయకరావుపేటలో సరయ్యు చెరువు వద్ద స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో హోంమంత్రి అనిత పాల్గొన్నారు. సత్కరించారు. సరయ్యు చెరువును అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికలు రచిస్తున్నామని తెలిపారు. సరయ్యు చెరువును శుభ్రం చేసి, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని హోంమంత్రి అనిత ఆదేశించారు.

# అరైవ్ అలైవ్" లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ,కౌన్సెలింగ్

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఏప్రిల్ 18 (పీపుల్స్ న్యూస్) :** ప్రజా పాలన ప్రగతి 99 రోజుల ప్రణాళికలో భాగంగా చేపట్టిన "అరైవ్ అలైవ్ క్యాంపెయిన్" లో భాగంగా శనివారం గోల్కొండ ట్రాఫిక్ జోన్ వ్యాప్తంగా రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలు పాటించండి" అనే అంశంపై ప్రత్యేక అవగాహన కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ కమిషనర్ జోయల్ డేవిస్, పర్యవేక్షణలో మెహదీపట్నం జంక్షన్ (ఆసిఫ్ నగర్), పురానాపూల్ (కులసుంపురా), ఎం.జె మార్కెట్ (గోషామహల్) రేతిబౌలి (టోలిచౌకి) వంటి కీలక జంక్షన్లలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు డీసీపీ సి. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా, పరిమిత రోడ్డు మౌలిక సదుపాయాల దృష్ట్యా ఫుట్‌పాత్ ఆక్రమణలు, రోడ్లపై వ్యాపారాలు , రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ కదలికలు కష్టతరంగా మారుతున్నాయన్నారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్, డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్ వాడటం, అతివేగం , అక్రమ పార్కింగ్ వంటి ఉల్లంఘనలు తీవ్రమైన ట్రాఫిక్ జామ్‌లకు కారణమవుతున్నాయన్నారు. అంబులెన్స్‌లు, అత్యవసర సేవలు మరియు సాధారణ ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందన్నారు. ఈ నేపథ్యంలో, కేవలం చలానాలు విధించడం కంటే వాహనదారుల్లో ప్రవర్తనా మార్పు తీసుకురావడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిని గుర్తించి, రోడ్డు భద్రత యొక్క ప్రాముఖ్యతను ,







నిబంధనలు పాటించకపోవడం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ డి. ధనలక్ష్మి, ఇన్‌స్పెక్టర్ బి. రాజు (గోషామహల్), ఇన్‌స్పెక్టర్ కె. ఎన్. ప్రసాద్ వర్మ (ఆసిఫ్ నగర్), ఇన్‌స్పెక్టర్ కె. రాజేంద్ర ప్రసాద్ (కులసుంపురా), ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు (టోలిచౌకి) ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# 2 వేల మంది హజ్ యాత్ర - ఒక్కొక్కరికి ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక సాయం

**అమరావతి, ఏప్రిల్ 18:**
న్నవరం విమానాశ్రయం నుంచి శని, ఆదివారాల్లో రెండు విడతలుగా రాష్ట్రానికి చెందిన హజ్ యాత్రికులు బయలుదేరనున్నారని మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తెలిపారు. కృష్ణా జిల్లా గన్నవరం మండలం చిన అవుటపల్లిలోని కన్వెన్షన్‌లో హజ్ క్యాంపు కార్యాలయం వద్ద యాత్రికుల బస్సును మంత్రి కొల్లు రవీంద్ర జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విజయవాడ గన్నవరం విమానాశ్రయం నుంచి నేడు, రేపు (ఏప్రిల్ 18, 19 తేదీల్లో) రెండు విడతలుగా రాష్ట్రానికి చెందిన హజ్ యాత్రికులు మక్కా యాత్రకు బయలుదేరనున్నట్లు తెలిపారు. మొదటి విడత హజ్ యాత్రికులు ప్రయాణం ప్రారంభమయ్యింది.ప్రభుత్వ ఆర్థిక సాయం: మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ ఈ ఏడాది రాష్ట్రం నుంచి 2 వేల మంది హజ్ యాత్రకు వెళ్లనున్నట్లు తెలిపారు. వీరిలో గన్నవరం విమానాశ్రయం నుంచి ఈ నెల 18న 156 మంది, 19న 177 మంది



హజ్? వెళ్లనున్నారు. గన్నవరం నుంచి బయల్దేరే వారికి రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ. లక్ష ఆర్థిక సాయం ప్రకటించిందని మంత్రి వెల్లడించారు. కార్యక్రమంలో ఏపీ హజ్ కమిటీ చైర్మన్ హాజీ షేక్ హసన్ బాషా, మైనార్టీ సంక్షేమశాఖ కార్యదర్శి సీహెచ్ శ్రీధర్, ఏపీ ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూక్ షుబ్లీ పాల్గొన్నారు.ప్రత్యేక వసతులతో శిబిరాలు: హజ్ యాత్రికులకు ఆర్థిక సాయాన్ని అందించేందుకు 6 కోట్ల 40 లక్షల రూపాయల విడుదలకు ప్రభుత్వం అనుమతులిచ్చిందని తెలిపారు. విజయవాడ, హైదరాబాద్, బెంగళూరు విమానాశ్రయాల నుంచి హజ్ యాత్రకు వెళ్లే రాష్ట్రానికి చెందిన వారికి ప్రత్యేక వసతులతో శిబిరాలు నిర్వహించేందుకు ఈ నిధులు వినియోగించనున్నట్లు చెప్పారు.'హజ్ యాత్ర కోసం మొదటి సారిగా విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్? ఏర్పాటు చేశారు. ప్రభుత్వం ఏర్పాట్లు చాలా బాగా చేశారు. అన్ని సదుపాయాలు బాగున్నాయి. మేము ఊహించిన దాని కంటే హజ్ కమిటీ అద్భుతమైన సేవలందించింది. అల్లా దగ్గరకు వెళ్లే మా ప్రయాణం కూటమి ప్రభుత్వ కల్పించిన సౌకర్యాలతో ఎంతో సాఫీగా ఆనందంగా హజ్ యాత్రికులకు కూటమి సాయం: విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుంచి హజ్ యాత్రకు వెళ్లేందుకు దరఖాస్తు చేసుకున్న యాత్రికుల ఖాతవిమానాశ్రయాల నుంచి హజ్ యాత్రకు వెళ్లే ాల్లో రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయాన్ని జమ చేసినట్లు రాష్ట్ర హజ్ కమిటీ ఛైర్మన్ హసన్ బాషా గతంలోనే తెలిపారు. విజయవాడ నుంచి హజ్ యాత్రకు వెళ్లే వారు ఎక్కువమంది లేకపోవడంతో 2025లో ఎంబార్కేషన్ పాయింట్‌ను కేంద్రం రద్దు చేయగా, ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవ తీసుకుని కేంద్రానికి లేఖ రాయడంతో దానిని పునరుద్ధరించిన సంగతి తెలిసిందే.

# మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం అవసరం

ప్రారంభమయ్యింది.' – హజ ప్రయాణికులు లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ అమలుకు సంబంధించిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు విచారం వ్యక్తం చేశారు. ఈ పరిణామం దురదృష్టకరమని, మహిళలకు చట్టసభల్లో సముచిత స్థానం కల్పించే ప్రయత్నా నికి ఇదో ఎదురుదెబ్బ అని ఆయన అభిప్రాయ పడ్డారు. 'లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోవడం దురదృష్టకరం. ప్రతిపక్షాలు ఈ బిల్లును వ్యతిరేకించడం దారుణం. రాజకీయా ల్లో మహిళలను ప్రోత్సహించాలని ఎన్టీఆర్ నాంది పలికారు. పురుషుల కంటే మహిళలే రాజకీయాల్లో గొప్పగా రాణిస్తారు. ప్రతి మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం ఎంతో అవసరం. రాబోయే రోజుల్లోనైనా మహిళా బిల్లు గెలుస్తుందని ఆశిస్తున్నాను' అని సభాపతి అన్నారు.రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా మరోసారి ఎన్నికైన హరివంశ్ నారాయణ్ సింగ్‌కు స్పీకర్ అయ్యన్న అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు ఆయనకు అభినందనలు తెలుపుతూ స్పీకర్ ఓ అధికారిక లేఖ రాశారు. హరివంశ్



నియామకం పార్లమెంటరీ ప్రజాస్వామ్య విలువల పట్ల ఆయనకున్న అచంచలమైన నిబద్ధతకు నిదర్శనమని కొనియాడారు. ఆయన తన అనుభవంతో రాజ్యసభ హుందాతనాన్ని మరింత పెంచుతారని స్పీకర్ అభిప్రాయ పడ్డారు. రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా ఆయన తన బాధ్యతలను అత్యంత విజయవంతంగా నిర్వహించాలని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడాలని ఆకాంక్షించారు.మహిళా రిజర్వేషన్ బిల్లు లోక్‌సభలో వీగిపోవడంపై రాష్ట్ర మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్పందించారు. ఈ బిల్లుకు విపక్షాలు మోకాలడ్డటం బాధాకరమని ఆమె అన్నారు. 'ఇండియా కూటమి.. దేశ మహిళలకు ద్రోహం చేసింది.

# రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



**అమరావతి, ఏప్రిల్ 18:** రాష్ట్ర రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడిన అచ్చెన్నాయుడు.. రాష్ట్రంలో రైతుల సమస్యలను వివరంగా తెలిపారు. రాష్ట్రంలో శనగల సాగు, ఉత్పత్తి గణనీయంగా పెరిగిన విషయాన్ని కేంద్ర మంత్రికి వివరించారు. శనగల కొనుగోలు లక్ష్యాన్ని పెంచాలని కేంద్రాన్ని కోరారు. పీఎస్-ఎస్ స్కీం కింద అదనంగా 15,000 మెట్రిక్ టన్నుల శనగలు కొనుగోలు చేయడానికి కేంద్రం తక్షణమే అనుమతి ఇవ్వాలని అభ్యర్థించారు.రాష్ట్రంలో మొత్తం 7,13,000 మెట్రిక్ టన్నుల శనగ ఉత్పత్తి జరిగినట్లు కేంద్రానికి తెలిపిన మంత్రి.. ఇప్పటివరకు 94,500 మెట్రిక్ టన్నుల శనగలు కొనుగోలు పూర్తి చేసినట్లు వివరించారు. కొనుగోలు లక్ష్యాన్ని 1,78,250 మెట్రిక్ టన్నులకు పెంచాలని కోరారు. మిగిలిన 68,750 మెట్రిక్ టన్నుల శనగలను త్వరలోనే కేంద్రం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు.మొక్కజొన్న రైతుల సమస్యను కూడా కేంద్ర మంత్రికి అచ్చెన్నాయుడు వివరించారు. కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరకు మొక్కజొన్నను రైతులు అమ్ముకోవాల్సి వస్తోందని తెలిపారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు. మిర్చి, పొగాకు రైతులు క్రాప్ డైవర్షన్ వల్ల మొక్కజొన్న సాగు పెరిగినట్లు వివరించారు. అధిక దిగుబడి కారణంగా మార్కెట్‌లో మొక్కజొన్న సరఫరా పెరిగిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ఈతనాల ఉత్పత్తిలో బ్రోకెన్ రైస్ వినియోగం పెరగడంతో మొక్కజొన్నకు డిమాండ్ తగ్గినట్లు కేంద్రానికి వివరించారు.పీడీఎస్ స్కీంలో లేకపోయినా ప్రత్యేక పరిస్థితుల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అచ్చెన్నాయుడు వినతి చేశారు. ఆహారం, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ వెంకటేష్ జోషితో మాట్లాడి సానుకూల నిర్ణయం తీసుకుంటామని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ హామీ ఇచ్చారు. రైతులకు పూర్తి న్యాయం జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటామనిఅచ్చెన్నాయుడుస్పష్టం చేశారు.

# జగన్ హయాంలో పేదలకు అన్నం లేకుండా చేశారు

తూర్పుగోదావరి జిల్లా, ఏప్రిల్ 18 : వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో అన్న క్యాంటీన్లు మూసేసి, పేదలకు అన్నం లేకుండా చేశారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో గొడ్డలి పార్టీ ఉందని.. పేదల సమస్యలు పట్టవని ధ్వజమెత్తారు. పేదలకు కడుపునిండా అన్నం పెట్టడానికి జగన్ అండ్ కోకు మనసొప్పదని విమర్శించారు. పేదలకు అన్నం పెట్టలేని పార్టీలు ఉన్నా ఒక్కటే.. లేకపోయినా ఒక్కటేనని ఆగ్రహించారు. వైసీపీ అధికారంలోకి వస్తే అందరినీ నరుకు తామని, నరబలి ఇస్తామని ఆ పార్టీ శ్రేణులు అంటున్నాయని దుయ్యబట్టారు. ఇక్కడ ఉన్నది 1995 సీబీఎన్.. ఆ గొడ్డలి పార్టీ ఆగడాలను సాగనివ్వనని సీఎం హెచ్చరించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ఇండియా కూటమి వ్యతిరేకించినందుకు నిరసనగా శనివారం) నిడదవోలులో ఎన్డీఏ కూటమి పక్షాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో సీఎం చంద్రబాబు, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబ ాబు ప్రసంగించారు.మహిళా సాధికాం ్తలో ఏపీ ముందంజలో ఉంది.మహిళా సాధికాం ్తలో ఏపీ ముందంజలో ఉందని సీఎం



చంద్రబాబు వ్యాఖ్యానించారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తే కాంగ్రెస్ అడ్డుపడిందని పేర్కొన్నారు. ఈ పోరాటానికి దేశవ్యాప్త నిరసన నిడదవోలు నుంచి మొదలైందని తెలిపారు. నిడదవోలు పర్యటన చరిత్రలో నిలిచిపోతుందని చెప్పుకొచ్చారు.మహిళా రిజర్వేషన్ బిల్లును మోదీ 2023లో తీసుకువచ్చారు.మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2023లో తీసుకువచ్చారని సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. ఈ బిల్లు అమల్లోకి రావాలంటే, 2026లో జనగణన జరగాల్సి ఉందని తెలిపారు. అలాంటి బిల్లుకు ఇండియా కూటమి నేతలు ఎందుకు మద్దతు ఇవ్వలేదని నిలదీశారు. దక్షిణాది రాష్ట్రాలకు నియోజకవర్గాల పునర్విభజన బిల్లుతో నష్టం జరుగుతోందని ఇండియా కూటమి నేతలు అంటు న్నారని.. ఈ విషయంలో ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం చెప్పారని తెలిపారు. ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే తనకు బాధ వేస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.స్థానిక ఎన్నికల్లో ఎన్టీఆర్ రిజర్వే షన్లు కల్పించారు.మహిళలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు, సమాన ఆస్తి హక్కును దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావు కల్పించారని ఉద్ఘాటించారు. ఏపీ డ్వాక్రా మహిళలు దేశ వ్యాప్తంగా నెంబర్ వన్‌గా పనిచేస్తున్నారని ప్రశంసించారు. వరక ్ట్న సమస్య పోయిందని చెప్పుకొచ్చారు. ఆడబిడ్డలే భర్త కంటే ఎక్కువ సంపాదిస్తున్నారం టే, అది ఆడబిడ్డల శక్తి అని తెలిపారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు అనుకుని ఉంటే మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో పాస య్యేదని.. కానీ ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నిం చారు. వ్యతిరేకంగా పనిచేసే పార్టీలను మనుగడ సాగించకుండా చేయాలని అన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని బాగు చేసే బాధ్యత తాను తీసుకుంటానని ఎన్నికల ముందు చెప్పానని తెలిపారు. 'మన ఇల్లు – మన వీధి – మన ఊరు' అనే ఆలోచన ప్రజలకు రావాలని సూచించారు. స్వచ్ఛాంధ్ర కోసం 15 నెలలుగా కష్టపడుతున్నానని పేర్కొన్నారు. ఈ శనివారం 'జలధార – జలహారతి' అనే థీమ్‌తో ముందుకు వచ్చానని.. వంద రోజుల కార్యాచరణతో పనిచేస్తానని స్పష్టం చేశారు.చెత్తను సేకరించే బాధ్యతను తీసుకుంటా..త్వరలోనే రాష్ట్రంలో నూటికి నూరు శాత సీఎం చంద్రబాబు తెలిపారు. చెత్తే మన సమస్య.. మన ఆరోగ్యానికి సమస్య అని చెప్పారు. 13 నగరాల్లో స్వీపింగ్ యంత్రాలను తీసుకువస్తున్నామని.. టెండర్లు పిలిచామని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నామని వెల్లడించారు. సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామని ఉద్ఘాటించారు. ఏడాదికి రూ.33వేల కోట్లతో పెన్షన్లు ఇస్తున్నామని వివరించారు. అక్వాకల్చర్‌ను పరిశ్రమగా తీసుకెళ్లాలని సూచించారు. అక్వా కల్చర్‌తో కొంత కాలుష్య సమస్యలు వస్తున్నాయని ప్రస్తావించారు. ఆ కాలుష్యం లేకుండా చర్యలు తీసుకుని, అక్వాను అభివృద్ధి చేస్తామని చెప్పుకొచ్చారు. గోదావరి పుష్కరాలను మూడోసారి నిర్వహించే అదృష్టం తనకే దక్కిందని అన్నారు. పుష్కరాల కంటే ముందుగానే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని తెలిపారు. అమరావతి రాజధానిగా కేంద్రం ఓ బిల్లు తెచ్చిందని పేర్కొన్నారు.

# పార్లమెంట్‌లో జాతికి విద్రోహం మహిళలకు అన్యాయం

**తూర్పుగోదావరి, ఏప్రిల్ 18:** పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రతిపక్షాలు అడ్డుకోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు( స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. పార్లమెంట్‌లో జాతికి విద్రోహం చేశారని.. మహిళలకు అన్యాయం జరిగిందన్నారు. పార్లమెంట్‌లో మహిళల 33 శాతం రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న రోజు దేశ చరిత్రలో 'బ్లాక్ డే' అంటూ వ్యాఖ్యానించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు వస్తాయని ఆశించామని.. కాంగ్రెస్ పార్టీ, దాని మిత్రపక్షాలు బిల్లును అడ్డుకున్నాయని మండిపడ్డారు. నిడదవోలులో నిరసన తెలుపుతున్నామని.. ఇది



ఇక్కడితో ఆగదని స్పష్టం చేశారు.మహిళా రిజర్వేషన్ బిల్లుపై కుంటిసాకులు చెప్పారని.. ఏ మొహం పెట్టుకుని ఆడబిడ్డలను ఓట్లు అడుగుతారని సీఎం ప్రశ్నించారు. ఆడబిడ్డలకు అన్యా యం చేశారని ఆరోపించారు. ఈ విషయంపై జనసేన, బీజేపీ నేతలతో మాట్లాడినట్లు చెప్పారు. మహిళల సాధికారత కోసం రిజర్వేషన్లను అడ్డుకోకుండా ఉండాల్సిం దని అన్నారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పిం చాలన్న ఉద్దేశంతో ప్రధాని నరేంద్ర మోదీ బిల్లు ను తీసుకువచ్చారని వివరించారు. బిల్లును అడ్డుకోవడానికి వక్రభాష్యం చెప్పారని మండిపడ్డారు. (శుక్రవారం) ప్రతిపక్ష పార్టీలు విర్రవీగిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.మహిళలు చట్టసభలకు వస్తే వారికి న్యాయం జరుగుతుందని ఆశించామని ముఖ్యమంత్రి తెలిపారు. మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని విమర్శించారు. 'ఈ విషయాన్ని ఖండిస్తున్నా.. గర్హిస్తున్నా. రేపటి నుంచి దేశంలోని ప్రతి ఇంటికి తీసుకువెళతాం. రాబోయే ఎన్నికలలో వారికి డిపాజిట్లు రాకుండా చేయాల్సిన బాధ్యత మనపై ఉంది' అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

# ఏపీలో ఫ్రిజ్‌ల తయారీ కంపెనీ పెట్టుబడి




**అమరావతి, ఏప్రిల్ 18:** రూ.1,305 కోట్లతో, 2,910 మందికి ఉద్యోగాలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్టుబడుల్ని ఆకర్షిస్తోంది. రాష్ట్రానికి వచ్చే కంపెనీలతో ఎంవోయూలు పూర్తి చేసుకున్న తర్వాత అనుమతులు మంజూరు చేస్తోంది. ఆయా కంపెనీలు, పరిశ్రమలకు అవసరమైన ప్రోత్సాహకాలను కూడా అందిస్తోంది. తాజాగా మరో కంపెనీకి ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. తిరుపతి జిల్లాలోని శ్రీసిటీలో మరో పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. పీజీ టెక్నోప్లాస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఏసీలు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మిషన్లు తయారు చేస్తుంది.. ఆ కంపెనీ శ్రీసిటీలో యూనిట్ ఏర్పాటు చేస్తోంది. పీజీ టెక్నోప్లాస్ట్ ప్రైవేట్ లిమిటెడ్‌కు ఇప్పటికే శ్రీసిటీలో భూమిని కేటాయించారు.

# పార్లమెంటు ఉభయసభల నిరవధిక వాయిదా- మహిళా రిజర్వేషన్లపై రాజ్యసభలో ప్రైవేటు బిల్లు



**న్యూ ఢిల్లీ :** పార్లమెంటు ఉభయసభలు నిరవధికంగా వాయి ుదా పడ్డాయి. శనివారం రెండు సభల్లోనూ జాతీ య గేయాన్ని ఆలపించిన తర్వాత నిరవధిక వాయిదా వేశారు. మరోవైపు మహిళా రిజర్వే షన్లపై రాజ్యసభలో డీఎంకే ఎంపీ ప్రైవేటు బిల్లు ప్రవేశపెట్టారు. 543 స్థానాల్లోనే మహిళా కోటాను అమలు చేయాలని ప్రతిపాదించారు.శనివారం ఉదయం 11 గంటలకు లోక్‌సభ ప్రారంభంకాగానే సభ్యులు జాతీయ గేయాన్ని ఆలపించారు. అనంతరం ఎటువంటి ఇతర చర్చలు, బిల్లుల ప్రక్రియలు లేకుండానే సభను స్పీకర్ ఓం బిర్లా నిరవధిక వాయిదా వేశారు. సభ ప్రారంభం కాగానే బడ్జెట్ సమావే శాలకు సంబంధించిన ముగింపు వ్యాఖ్యలను స్పీకర్ చదివారు. సభ వాయిదా పడే సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తదితరులు సభలో ఉన్నారు.శనివారం ఉదయం రాజ్యసభ ప్రారంభమైన కొద్దిసేపటికే ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ సభను నిరవధికంగా వాయిదా వేశారు. బడ్జెట్ సమావేశాలు, ప్రత్యేక సమావే శాలు ముగియడంతో ఈ నిర్ణయం తీసుకున్నా రు. ఈ బడ్జెట్ సమావేశాల్లో రాజ్యసభ సుమారు 157 గంటల 40 నిమిషాల పాటు పనిచేసిందని, దాదాపు 110% ఉత్పాదకతను సాధించిందని ఛైర్మన్ వెల్లడించారు. మొత్తం మూడు రోజుల పాటు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు జరిగాయి. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ల కోసం తెచ్చిన 131వ రాజ్యాంగ వీగిపోయింది. మూడింట రెండు వంతుల మెజారిటీ లేకపోవడంతో బిల్లు ఆమోదానికి నోచుకోలేదు. రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవ డంతో దానికి అనుబంధంగా ఉన్న యూటీ చట్ట సవరణ సహా డీలిమిటేషన్ బిల్లులను కేంద్రం వెనక్కి తీసుకుంది.మహిళా రిజర్వేషన్లపై రాజ్యసభలో ప్రైవేటు బిల్లుచట్టసభల్లో మహిళా రిజర్వేషన్ల అమలుపై ప్రైవేటు మెంబర్ బిల్లును డీఎంకే ఎంపీ పీ విల్సన్ శనివారం రాజ్యసభలో ప్రవేశపెట్టారు. దేశంలోని 543 లోక్‌సభ నియోజకవర్గాలను పునర్విభజన చేయకుండా, జనగణనతోనూ సంబంధం లేకుండా వచ్చే ఎన్నికల నుంచే మహిళా కోటాను అమలు చేయాలని ఈ బిల్లులో ప్రతిపాదించారు. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, దిల్లీలలో అసెంబ్లీ సీట్ల సంఖ్యను పెంచకుండా, నియోజకవర్గాలను పునర్విభజన చేయకుండా, జనగణనతో సంబంధం లేకుండా మహిళా కోటాను అమలు చేయాలని ప్రపోజ్ చేశారు. మహిళలకు చట్టసభల్లో శాశ్వతంగా 33 శాతం రిజర్వేషన్లు అమల్లో ఉంటాయని ప్రైవేటు మెంబర్ బిల్లులో పేర్కొన్నారు. శనివారం రోజు సభకు సంబంధించిన మిగతా కార్యకలాపాలన్నీ ఆపేసి,బిల్లుపైనేచర్చకు అవకాశాన్ని ఇవ్వాలంటూ రూల్ 267 ప్రకారం రాజ్యసభ ఛైర్మన్‌కు డీఎంకే ఎంపీ పీ విల్సన్ నోటీసు ఇచ్చారు.

# విపక్షాలు ఐక్యంగా ఉండి బీజేపీ కుట్రలను అడ్డుకున్నాయి



**న్యూ ఢిల్లీ :**కేంద ప్రభుత్వంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా విమర్శలు గుప్పించారు. డీలిమిటేషన్ వెనుక బీజేపీ కుట్ర దాగుందని.. శాశ్వతంగా అధికారంలో ఉండేందుకే ఆ పార్టీ నేతలు ఈ రకమైన కుట్రలు పనున్నతున్నారని వ్యాఖ్యానించారు. అయితే.. విపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చి ప్రభుత్వాన్ని ఓడించాయని ఆమె అన్నారు.131వ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టడం వెనుక వ్యూహాత్మక రాజకీయ కుట్ర ఉందని ప్రియాంక తెలిపారు. బీజేపీ శాశ్వతంగా అధికారంలో ఉండేందుకు ఈ బిల్లును వాడుకుని ప్రజాస్వామ్య వ్యవస్థను అడ్డుకునే ప్రయత్నం చేసిందని.. విపక్షాల ఐక్యతతో ఇది వీగిపోవడంతో ప్రజాస్వామ్యం గెలిచిందన్నారు. 'ఎన్డీఏ హయాంలో జరిగిన ఆకృత్యాలను ప్రజలు చూశారు. 2023 నాటి బిల్లును మళ్లీ తీసుకొచ్చి సభలో పెట్టండి. ఎవరు మహిళా వ్యతిరేకి అనే విషయం అప్పుడు తెలుస్తుంది. ఇతర అంశాలతో మహిళా బిల్లును కలపొద్దు. మహిళలకు తమ హక్కులను వెంటనే కల్పించాలి' అని ప్రియాంక చెప్పారు.మహిళా బిల్లును ఇతర అంశాలతో ముడిపెట్టకుండా వేరుగా చర్చించుకోవాలని, ఈ విషయంలో మహిళల హక్కులపై బీజేపీ సుస్థిర నిర్ణయం తీసుకోవాలని ప్రియాంక సూచించారు. ప్రజాస్వామ్యం, మహిళా హక్కులు, సామాజిక న్యాయం వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకోవాలని ఆమె అభిప్రాయపడ్డారు. కాగా.. ప్రియాంకా గాంధీ వ్యాఖ్యలు ఇప్పుడు దేశ రాజకీయాల్లో చర్చనీయాంశమయ్యాయి.

# 2029 నుంచే మహిళా రిజర్వేషన్ అమలు కావాలని ఆశిద్దాం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:** తెలుగు రాష్ట్రాల నేతలకు కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ (శనివారం) అల్పాహార విందు ఇచ్చారు. ఆంధ్ర నుంచి కేంద్ర మంత్రిగా తెలుగు రాష్ట్రాల నేతలకు ఆతిథ్యం ఇచ్చానని.. ఈ అల్పాహార విందులో ఎటువంటి రాజకీయ కోణం లేదని స్పష్టం చేశారు. డిసెంబర్ 9 నాటికి హైదరాబాద్ క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉండాలని ఈవీ బస్సులు ఇవ్వాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారని తెలిపారు. ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపులు చేశామని.. త్వరలో అందజేస్తామని చెప్పారు. మహిళా రిజర్వేషన్ 2029 నుంచి అమలు చేసేందుకు ఒక ప్రయత్నం చేశామని.. కానీ విపక్షాలు వ్యతిరేకించాయన్నారు. 2029 నుంచే మహిళా రిజర్వేషన్ అమలు కావాలని ఆశిద్దామని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ వెల్లడించారు.అల్పాహార విందుకు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, కుమారస్వామి, పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ ఎంపీలు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ బీజేపీ ఎంపీ లక్ష్మణ్ హాజరయ్యారు. ఏపీ మంత్రి పయ్యావుల కేశవ్, ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘు రామ కృష్ణంరాజు కూడా ఈ విందులో పాల్గొన్నారు.

# విపక్షాలు సెల్ఫ్ గోల్ చేసుకున్నాయి.. డెలిమిటేషన్ బిల్లు వీగిపోవడంపై జయప్రకాష్ నారాయణ అనాలసిస్



**న్యూ ఢిల్లీ :**దేశంలో లోక్‌సభ స్థానాల పునర్విభజన అంశం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీ స్తోంది. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపో వడంతో.. రాబోయే కాలంలో నియోజక వర్గాల కేటాయింపు 2026 జనాభా లెక్కల ప్రాతిప దికన జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ పరిణామాలపై లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ జయప్రకాష్ నారాయణ తన సోషల్ మీడియా వేదికగా లోతైన విశ్లేషణ చేశారు. విపక్షాలు రాజకీయ వైషమ్యంతో తమ సొంత రాష్ట్రాల ప్రయోజ నాలను పణంగా పెట్టి సెల్ఫ్ గోల్ విమర్శించారు.దక్షిణాదికి పొంచి ఉన్న ముప్పు.జయప్రకాష్ నారాయణ అంచనా ప్రకారం.. 2026 జనాభా లెక్కల ఆధారంగా సీట్ల పంపిణీ జరిగితే దక్షిణాది, తూర్పు రాష్ట్రాలు భారీగా నష్టపోయే ప్రమాదం ఉంది. ముఖ్యంగా తమిళనాడు 10 సీట్లు, కేరళ 7, ఆంధ్రప్రదేశ్ 5, తెలంగాణ 3, కర్ణాటక 2, ఒడిశా 4, పశ్చిమ బెంగాల్ 4 సీట్లు కోల్పోయే అవకాశం ఉందని చెప్పారు. మొత్తంగా 35 స్థానాలు ఈ రాష్ట్రాల నుంచి తగ్గిపోయే అవకాశం ఉందని వెల్లడించారు. అలాగే ఉత్తర ప్రదేశ్‌కు 12, బీహార్‌కు 10, రాజస్థాన్‌కు 7, మధ్య ప్రదేశ్‌కు 5 సీట్లు పెరిగే అవకాశం కనిపిస్తుందని.. దీనివల్ల ఉత్తరాధి రాష్ట్రాలు భారీగా లాభ పడతాయని అంచనా వేశారు.బీజేపీ రాజకీయంగా లబ్ధి పొందే అవకాశం ఉన్నప్పటికీ.. జాతీయ ప్రయోజనాల దృష్ట్యా 1971 జనాభా లెక్కల ప్రకారమే సీట్లను ఫ్రీజ్ చేయడానికి ఎన్డీయే ప్రభుత్వం ముందుకు రావడం ఒక అద్భుతమైన అవకాశం అని జేపీ అభివర్ణించారు. అయితే విపక్షాలు వ్యూహాత్మక ఆలోచన లేకుండా ఈ ప్రతిపాదనను తిరస్కరిం చడం "ముక్కు కోసుకుని శకునం మార్చుకోవ డం" లాంటిదని ఆయన వ్యాఖ్యానించారు. 2001లో వాజపేయి ప్రభుత్వం హయాంలో కూడా ఇలాంటి గడ్డు పరిస్థితుల్లోనే 84వ సవరణ ద్వారా సీట్ల సంఖ్యను మరో 25 ఏళ్ల పాటు ఫ్రీజ్ చేయడంలో తాను కీలక పాత్ర పోషించానని ఆయన గుర్తు చేశారు.వలసలే శాశ్వత పరిష్కారంజనాభా అసమతుల్యతకు అంతర్గత వలసలే దీర్ఘకాలిక పరిష్కారమని జేపీ అభిప్రాయ పడ్డారు. అమెరికా ఉదాహరణను ప్రస్తావిస్తూ.. కాలిఫోర్నియా, ఫ్లోరిడా వంటి రాష్ట్రాలు వలసల కారణంగానే తమ ప్రాతినిధ్యాన్ని పెంచుకున్నాయని వివరించారు. భారతదేశంలో కూడా తక్కువ సంతానోత్పత్తి రేటు ఉన్నప్పటికీ మహారాష్ట్ర వంటి రాష్ట్రాల జనాభా వాటా పెరుగుతోందంటే దానికి కారణం వలస కార్మికులేనని పేర్కొన్నారు. వలస వెళ్లే ప్రజల రాజ్యాంగ హక్కులను గౌరవించి, వారి జీవితాలను సులభతరం చేస్తే ఈ సమస్య సహజంగానే పరిష్కారం అవుతుందని సూచించారు.చివరగా రాజకీయ పార్టీలు విద్వేషపూరిత ప్రసంగాలు పక్కన పెట్టి, నాణ్యమైన విద్య, నైపుణ్యాల కల్పనపై దృష్టి సారించాలని జేపీ విజ్ఞప్తి చేశారు. దేశ సమైక్యతను కాపాడేలా అన్ని పార్టీలు కలిసి ఒక సామరస్యపూర్వక పరిష్కారాన్ని కనుగొనాలని ఆయన పిలుపునిచ్చారు.

# భారత్ అనే భావనను పరిరక్షించడానికే బిల్లును ఓడించాం : డీలిమిటేషన్‌పై రాహుల్ గాంధీ



**న్యూ ఢిల్లీ :**తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల వేడి పెరుగు తున్న వేళ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు పేరుతో పార్లమెంట్‌లో తీసుకొచ్చిన తాజా రాజ్యాంగ సవరణ వెనుక అసలు ఉద్దేశం నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అని ఆయన విమర్శించారు. దేశం అనే భావనను, రాష్ట్రాల సమాఖ్య వ్యవస్థను రక్షించడానికే ప్రతిపక్షాలు ఏకమై ఆ బిల్లును ఓడించాయని స్పష్టం చేశారు.దక్షిణాది రాష్ట్రాలను బలహీనపర్చే ప్రయత్నం తిరువల ్లూరు జిల్లా పొన్నేరిలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న రాహుల్ గాంధీ, కేంద్ర ప్రభు త్వం తీసుకొచ్చిన బిల్లుపై విస్తృతంగా మాట్లా డారు. 2023లోనే మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం లభించినప్పటికీ, మళ్లీ అదే పేరుతో బిల్లు తీసుకురావడం వెనుక దాగి ఉన్నది డీలిమిటేషన్ అని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రక్రియ ద్వారా రాష్ట్రాల వారీగా లోక్‌సభ స్థానాల సంఖ్యలో మార్పులు చేసి దక్షిణాది రాష్ట్రాలను బలహీనపర్చే ప్రయత్నం జరుగు తోందని ఆరోపించారు.దేశ సమాఖ్య వ్యవస్థకు విరుద్ధంప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా దేశ ప్రజలకు అసలు నిజం చెప్పలేదని రాహుల్ గాంధీ అన్నారు. మహిళల ప్రాతినిధ్యం పెంచడమే లక్ష్యమని చెప్పినా, ఆ బిల్లులో "దురుద్దేశపూరిత ఆలోచన" దాగి ఉందని విమర్శించారు. దేశ ఎన్నికల మ్యాప్‌ను మార్చి కొన్ని రాష్ట్రాల ప్రభా వాన్ని తగ్గించాలనే ప్రయత్నమని పేర్కొన్నారు. అసోం, జమ్మూకశ్మీర్ రాష్ట్రాల్లో ఇప్పటికే ఎన్నికల నియోజకవర్గాల పునర్విభజన చేసి రాజకీయ సమీకరణాలను మార్చారని, అదే నమూనాను దేశమంతటా అమలు చేయాలని కేంద్రం చూస్తోందని ఆయన ఆరోపించారు. ఇది దేశ సమాఖ్య వ్యవస్థకు విరుద్ధమని, రాష్ట్రాల స్వరాన్ని అణగదొక్కే చర్యగా ఆయన అభివర్ణించారు. భారతదేశం ఒక రాష్ట్రాల సమాఖ్య అని రాజ్యాంగంలో స్పష్టంగా ఉందని రాహుల్ గాంధీ గుర్తు చేశారు. ప్రతి రాష్ట్రానికి తనకంటూ ప్రత్యేక గుర్తింపు, సంస్కృతి, భాష, సంప్రదాయాలు ఉన్నాయని చెప్పారు. వాటిని రక్షించుకోవడం ప్రతి రాష్ట్ర హక్కు అని అన్నారు. ప్రతి రాష్ట్రం స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేయగలగాలి అని ఆయన అభిప్రాయపడ్డారు. తమిళనాడుతో తనకు ఉన్న అనుబంధాన్ని కూడా ఈ సందర్భంగా రాహుల్ గాంధీ ప్రస్తావించారు. తమిళనాడు ప్రజలతో తనకు ప్రత్యేకమైన బంధం ఉందని, ఇక్కడికి వచ్చినప్పుడు సొంత ఇంటికి వచ్చిన భావన కలుగుతుందని చెప్పారు. జమ్మూకశ్మీర్‌కు వెళ్లినప్పుడు కలిగే అనుభూతి ఇక్కడ కూడా ఉంటుందని ఆయన అన్నారు.అయితే, గత కొన్ని సంవత్సరాలుగా బీజేపీ, ఆర్ఎస్ఎస్ కలిసి తమిళ భాష, సంస్కృతి, సంప్రదాయాలపై దాడి చేస్తున్నాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇది రాష్ట్ర గుర్తింపును దెబ్బతీసే ప్రయత్నమని అన్నారు. తమిళనాడును దిల్లీ నుంచి నియంత్రి ంచాలని బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శిం చారు. పార్లమెంట్‌లో జరిగిన పరిణామాలపై మాట్లాడిన ఆయన, ప్రతిపక్షాలు ఒక పెద్ద రాయిలా నిలబడి ఆ బిల్లును అడ్డుకున్నాయని చెప్పారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడ డంలో ఇది కీలక ఘట్టమని అన్నారు. డీలిమి టేషన్‌ను రాజకీయ ఆయుధంగా ఉపయోగి ంచాలనే ప్రయత్నాన్ని విఫలపరిచామని పేర్కొన్నారు.ఇక తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల విషయానికొస్తే, ఏప్రిల్ 23న ఒకే దశలో పోలిఅసెంబ్లీ ఎన్నికల విషయానికొస్తే, ఏప్రిల్ 23న ంగ్ జరగనుంది. మే 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఎన్‌డీఏ మధ్య ప్రధాన పోటీ ఉండనుంది. కాంగ్రెస్ పార్టీ డీఎంకే కూటమిలో భాగంగా 28 స్థానాల్లో పోటీ చేస్తోంది. రాహుల్ గాంధీ ఈ ఎన్నికలను కేవల ం ప్రభుత్వ మార్పు కోసం కాకుండా, రాష్ట్ర హక్కులను రక్షించే పోరాటంగా అభివర్ణించారు. తమిళనాడు భవిష్యత్తును తమిళ ప్రజలే నిర్ణయి ంచాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. బీశక్తులు రాష్ట్రంపై ఆధిపత్యం సాధిం చకుండా అడ్డుకోవడమే తమ లక్ష్యమని తెలిపారు.

# ఈపీఎస్, దినకరన్ బీజేపీకి బానిసలు



**చెన్నై:** గత ఐదేళ్లుగా రాష్ట్రాభివృద్ధికి నిధులివ్వకు ండా, రాష్ట్ర హక్కులను హరించివేస్తున్న బీజేపీ పాలకులకు కట్టుబానిసలుగా వ్యవహరిస్తున్న అన్నాడీఎంకే నేత ఎడప్పాడి పళనిస్వామిని, ఏఎంఎంకే నేత దినకరన్‌ను ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని డీఎంకే అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన్ పిలుపునిచ్చారు. తేని జిల్లా ఆండిపట్టిలో శుక్రవారం సాయంత్రం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగిస్తూ.. ఈపీఎస్ అన్నాడీఎంకే ప్రభుత్వ హయాంలో చేపట్టిన పథకాలు వివరించి ఓట్లడగకుండా తనను వ్యక్తిగతంగా విమర్శించడమే ఆనవాయితీగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత ఐదేళ్లుగా కేంద్రంలోని బీజేపీ పాలకులు రాష్ట్రంలో కీలకమైన పథకాలకు అనుమతిగానీ, నిధులుగానీ ఇవ్వలేదని ఆరోపించారు. మదురై, తిరుచ్చి, కోవై నగరాల్లో మెట్రో రైలు ప్రాజెక్టు అమలుకు అనుమతివ్వలేదని, చెన్నైలో రెండో విడత మెట్రో రైలు ప్రాజెక్టుకు నిధులు నిలిపివేసిందని, హోసూరు విమానాశ్రయానికి అనుమతించలేదని, జలజీవన్ పథకాన్ని పటిష్ఠంగా అమలు చేస్తే దానికి కూడా నిధులు విడుదల చేయలేదన్నారు. ఇలా రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తున్న బీజేపీతో ఈపీఎస్ పొత్తుపెట్టుకుని తమిళుల వ్యతిరేకిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు.తమిళభాష, తమిళ జాతి, తమిళనాడు అనే పదాలు వింటేనే మండిపడే గుంపుతో ఈపీఎస్ పొత్తు పెట్టుకున్నారన్నారు. ఈపీఎ?సతో పొత్తుపెట్టుకోవడం కన్నా ఉరేసుకోవటం మేలని చెప్పిన దినకరన్.. ఇప్పుడాయన వెంట తిరుగుతున్నారని స్టాలిన్ విమర్శించారు. దినకరన్ పాత చరిత్ర తిరిగేస్తే ఎన్నికల సంఘం ఉన్నతాధికారికే లంచం ఇచ్చిన ఘనత బయల్పడుతుందన్నారు. ఈ సభలో బోడినాయకనూర్ అభ్యర్థి ఓ.పన్నీం సెల్వం, కంభం అభ్యర్థి కంభం రామకృష్ణన్, ఆండిపట్టి అభ్యర్థి మహారాజన్, పెరియకుళం డీపీఐ అభ్యర్థి శక్తివేల్ అలియాస్ ఆట్రల్ అరసుకు మద్దతుగా ఆయన ప్రచారం చేశారు.

# కొండ మలుపు నుంచి కిందకు దూసుకెళ్లిన వాహనం.





**చెన్నై:** ఒక టూరిస్ట్ వాహనం కొండ మలుపులో అదుపుతప్పింది. కిందకు దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఏడుగురు ఉపాధ్యాయులతో సహా 9 మంది మరణించారు. మరో నలుగురు గాయపడ్డారు. దీంతో ఆ ప్రభుత్వ స్కూల్‌లో విషాదం నెలకొన్నది. తమిళనాడులోని కోయంబత్తూరు జిల్లాలో ఈ సంఘటన జరిగింది. కేరళలోని మలప్పురం జిల్లా పాంగ్-పల్లిపరంబ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు, సిబ్బందితో కూడిన 13 మంది పర్యటన కోసం తమిళనాడు వెళ్లారు. శుక్రవారం ట్రావెల్ టెంపో వాహనంలో వాల్పరై హిల్ స్టేషన్‌ను సందర్శించారు.కాగా, వాల్పరైలో పర్యటన ముగించుకుని కొండ నుంచి కిందకు దిగుతుండగా ఆ వాహనం ప్రమాదానికి గురైంది. 13వ హెయిర్‌పిన్ మలుపు వద్ద అది అదుపుతప్పి కిందకు దూసుకెళ్లింది. 9వ హెయిర్‌పిన్ మలుపులోని రోడ్డుపై బోల్తాపడింది. ఆ వాహనంలో ఉన్న 13 మందిలో ఒక బాలిక, ఏడుగురు మహిళలు, ఒక పురుషుడితో సహా 9 మంది ఈ ప్రమాదంలో మరణించారు. మృతుల్లో ఏడుగురు ఉపాధ్యాయులు ఉన్నారు.

# మహిళా రిజర్వేషన్‌పై పాత బిల్లునే అమలు చేయండి.



**న్యూ ఢిల్లీ :**లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు ఓడిపోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గతంలో పార్లమెంట్‌లో ఆమోదం పొందిన పాత బిల్లును అమలు చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. పార్లమెంటులో సీట్ల పెంపుతో సంబంధం లేకుండా తక్షణమే పాత మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని కోరుతున్నాయి. ఈ మేరకు ప్రతిపక్షాలన్నీ కలిసి ప్రధాని మోదీకి లేఖ రాయాలని నిశ్చయించినట్లు సమాచారం. ప్రతిపక్షాలు ఇండియా కూటమిగా ఏర్పడ్డ సంగతి తెలిసిందే.ప్రతిపక్ష నేతలంతా కలిసి మహిళా రిజర్వేషన్ బిల్లు వ్యవహారంలో కేంద్ర వైఖరిని తప్పుబడుతున్నారు. కేంద్ర తప్పిదాలను ప్రజలకు తెలియజేసే ఉద్దేశంతో అన్ని పార్టీలు కలిసి ఒక ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించే అవకాశం ఉంది. దేశవ్యాప్తంగా పలు చోట్ల ప్రెస్ మీట్ నిర్వహించి కేంద్ర వైఖరిని ఎండగట్టడంతోపాటు బిల్లును అమలులోకి తేవాలని డిమాండ్ చేయబోతున్నాయి. అలాగే, రిజర్వేషన్ బిల్లు పేరుతో బీజేపీ భారతీయ రాజకీయ చిత్రాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తుందని విమర్శిస్తున్నాయి. సీట్ల పెంపుతో సంబంధం లేకుండా ప్రస్తుతం ఉన్న సీట్లలోనే 33 శాతం మహిళా కోటా అమలు చేయాలని కోరుతున్నాయి. సీట్ల పెంపు ద్వారా రాజకీయ సమతుల్యత దెబ్బతింటుందని, రిజర్వేషన్ పాలసీ ఉద్దేశమే మారిపోతుందని ప్రతిపక్షాలు అభిప్రాయపడుతున్నాయి.సభలో కొత్త రిజర్వేషన్ బిల్లు ఓడిపోవడంతో పాత బిల్లుపై పట్టుబట్టేందుకు సిద్ధమవుతున్నాయి. లోక్‌సభలో శుక్రవారం ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు ఓడిపోయిన సంగతి తెలిసిందే. 2029 ఎన్నికల్లో లోక్‌సభలో మహిళా కోటా అమలుకు అనుగుణంగా, 2011 జనాభా లెక్కల ప్రకారం లోక్‌సభలో సీట్ల సంఖ్యను 543 నుంచి 816కు పెంచుతూ డీలిమిటేషన్ బిల్లును కూడా కేంద్రం ప్రవేశపెట్టింది. ఈ బిల్లుకు సభలో 298 ఓట్లు అనుకూలంగా, 230 ఓట్లు వ్యతిరేకంగా పడ్డాయి. కావాల్సిన ఓట్ల సంఖ్య 352. దీంతో బిల్లు వీగిపోయింది.

# విపక్షాల ఐక్యతను బలోపేతం చేసిన మోడీ !

ప్రజాస్వామ్యంలో నిరంకుశం చేస్తామంటే కుదరదు. ప్రతి విషయంలోనూ అలాగే వ్యవహరిస్తున్న మోడీ, ఇప్పుడు 131వ రాజ్యాంగ సవరణ విషయంలోనూ అలాగే చేసారు. మహిళా బిల్లు సందర్భంగా సరిగ్గా అదే జరిగింది. బిజెపి నిరంకుశ విధానంపై ఓ రకంగా తిరుగుబాటుగానే భావించాలి. అలాగే విపక్షాలను ఐక్యం చేసిన ఘనత కూడా మోడీదనే చెప్పాలి. వారి ఓటు చెక్కుచెదరకుండా వేయగలిగారు. అలాగే వారంతా ఒక్కటిగా నిలబడేలా చేశారు. ఇది భవిష్యత్ రాజకీయాలకు కీలక మలుపుగా భావించాలి. అందుకే 131వ రాజ్యాంగ సవరణ వీగిపోయింది. ఇకపోతే మహిళా బిల్లు వేరు..డీ లిమిటేషన్ వేరు. 2023లోనే దీనిని ఆమోదించి, 2029 నుంచి అమల్లోకి తీసుకుని వస్తామని గతంలోనే చెప్పారు. అనూహ్యంగా ఇప్పుడు రెండూ కలగలిపి తీసుకుని రావడం ద్వారా బిజెపికి శృంగభంగం తప్పలేదు. నిజానికి ఈ బిల్లులను తీసుకుని వచ్చే ముందు అఖిలపక్షంలో చర్చించలేదు. విపక్షాలను విశ్వాసంలోకి తీసుకోలేదు. సొంతపార్టీలో చర్చించలేదు. ఎన్‌డిఎ పక్షాలతోనూ చర్చించలేదు. బహుశా మోడీ, అమిత్ షాలు మాత్రమే చర్చించుకుని ఈ సవరణ బిల్లుకు యత్నించి ఉంటారు. బహుశా వారు ఇలాంటి పరిణామం ఎదురవుతుందని కూడా ఊహించ ఉంటారు. దీనిని ఆసరాగా చేసుకుని విపక్షాలను ఎండగట్టాలన్న ఉద్దేశం కూడా ఇందులో దాగి ఉంటుంది. అయితే విపక్షాల ఐక్యత ఇప్పుడు మోడీకి సవాల్ కానుంది. మొన్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి సంపూర్ణ మెజార్టీ కోల్పోయింది. కేవలం ఎన్‌డిఎ పక్షాల మద్దతుతో ప్రభుత్వం కొనసాగుతోంది. కనీసం ఎన్‌డిఎ పక్షాలతో అయినా మోడీ సమగ్రంగా చర్చించి ఉంటారని అనుకోవడానికి లేదు. ఒకప్పుడు బిజెపిలో మేధావి వర్గం ఉండేది. ఏదైనా సమస్యను ముందు పార్టీలో మేధావి వర్గంతో చర్చించేవారు. ఎత్తులు వేసేవారు. కానీ మోడీ వచ్చాక పెద్దలను దూరం పెట్టారు. ఇప్పుడు పెద్దా, చిన్నా అంతా ఆయనే. అందుకే మహిళా బిల్లు ముసుగులో డీలిమిటేషన్ తీసుకుని రావాలన్న ఎత్తుగడలను ప్రతిపక్షాలు ఉమ్మడి గా చిత్తుచేశాయి. మహిళా బిల్లును ఉన్నపళంగా అమలు చేయడానికి విపక్షాలు సిద్ధంగా ఉన్నాయి. కానీ మోడీ ఎందుకనో అలా చేయకుండా మెలికి పెట్టారు. డీలిమిటేషన్ వల్ల కూడా సభ్యుల సంఖ్య పెరిగితే కూడా నష్టమే. 542 స్థానాలు ఉన్న లోక్‌సభ 600 వరకు పెరిగితే ఫర్వాలేదు. కానీ 816 లేదా 850కి పెంచాలన్న తీరు మాత్రం ఆమోదించదగ్గది కాదు. రాజకీయంగా పదవులు పెరిగితే దేశానికి నష్టమే తప్ప లాభం లేదు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో బిజెపి వ్యవహరించిన తీరు, దానిని తరిస్కరించిన వైనం బిజెపికి గుణపాఠం కావాలి. ఇప్పటికైనా మేల్కొని ప్రజాస్వామ్య బద్దంగా పాలన చేయకుంటే విపక్షాలు మరింత ఐక్యం అవుతాయని నిరూపించాయి. ఇప్పటికే సర్ ప్రక్రియ సెగరేపుతోంది. ఇప్పుడు 131 సవరణ తోడయ్యింది. ప్రజలు ఎప్పుడూ బిజెపి వెంటే ఉంటారని అనుకోవడానికి లేదు. తాజా 131 సవరణ ప్రతిపాదన దక్షిణాదిలో కూడా తీవ్ర చర్చకు దారితీసింది. తమకున్న అధికారం పోతోఉందని, తమ ప్రాతినిధ్యానికి విలువ ఉండదన్న భావనలో ఇక్కడి నేతలు వచ్చారు. అందుకే దక్షిణ్యాది నేతలు కేంద్ర ప్రభుత్వం హడావిడిగా తెచ్చిన నియోజకవర్గాల పునర్విభజన బిల్లుకు వ్యతిరేకంగా పోరాటం చేసారు. మోదీ సర్కారుకు ఓటమి రుచి చూపించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ముందుపెట్టి.. డీలిమిటేషన్ బిల్లును ఆమోదింపజేసుకోవాలన్న కేంద్ర ఎత్తుగడను లోక్‌సభలో శుక్రవారం మూకుమ్మడిగా తిప్పికొట్టడం వెనక ఈ ఐక్యత స్పష్టంగా కనిపించింది. మహిళా రిజర్వేషన్ చట్ట సవరణ బిల్లు సభలో వీగిపోయేలా చేయటంలో దక్షిణాది రాష్ట్రాల ఎంపీలు కూడా కీలకపాత్ర పోషించారు. ఆంధ్రప్రదేశ్‌లోని పార్టీలు మినహా తెలంగాణ, కేరళ, తమిళనాడు, కర్ణాటకలోని ఎన్డీయే యేతర పార్టీల ఎంపీలంతా ఈ బిల్లును మరో ఆలోచనకు తావులేకుండా తిరస్కరించారు. తమిళనాడుకు చెందిన 38మంది, కేరళలోని 20 మంది, తెలంగాణలోని 9మంది, కర్ణాటకలోని 9 మంది ఎన్డీయే యేతర ఎంపీలు డీలిమిటేషన్ బిల్లును అడ్డుకోవటంలో కీలకపాత్ర




పోషించారు. డీలిమిటేషన్ బిల్లును బహిరంగా తగులబెట్టి తమ నిరసన ఏ స్థాయిలో ఉంటుందో చూడాలని కేంద్రాన్ని తమిళనాడు సిఎం స్టాలిన్ సవాల్ చేశారు. పార్లమెంటులోనూ తమిళనాడు ఎంపీలు నల్ల దుస్తులు ధరించి బిల్లుకు వ్యతిరేకంగా బలంగా పోరాటం చేశారు. కొత్తగా జనాభా లెక్కలను సేకరించకుండానే మోదీ సర్కారు ఏకపక్షంగా, హడావిడిగా డీలిమిటేషన్‌కు పూనుకోవటంపై అందరిలోనూ అనుమానాలు బలపడ్డాయి. కేంద్రం దక్షిణాదికి ద్రోహం చేస్తోందని ఎలుగెత్తారు. తమ రాష్ట్రాల ప్రాతినిధ్యం లేకుండానే భవిష్యత్తులో ఉత్తరాది బలంతో కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు జరిగేలా దక్షిణాది ప్రాతినిధ్యంతో పనిలేకుండా చేయటమే మోదీ సర్కారు అసలు లక్ష్యమని విమర్శలు గుప్పించారు. రాజ్యాంగాన్ని బలహీనపర్చి, దేశ ఎన్నికల ముఖచిత్రాన్నే మార్చేయాలని కేంద్రం కుట్ర చేస్తోందని కమ్యూనిస్టు పార్టీలు కూడా పోరాటం చేశాయి. అందుకే కసిగా ఉన్న స్టాలిన్ 'ఢిల్లీని తమిళనాడు ఓడించింది' అని ప్రకటించారు. ఈ క్రమంలో ఇప్పుడు బిజెపి పునరాలోచన చేయాలి. పెద్దలను, మేధావులను గౌరవించడం అలవాటు చేసుకవాలి. కీలకమైన ఇలాంటి సవరణల సందర్భంలో విపక్షాలను విశ్వాసంలోకి తీసుకోవాలి. డీలిమిటేషన్ కూడా లిమిట్ దాటకుండా సీట్లను కుదించాలి. అందరి ఆమోదంతో మళ్లీ బిల్లును ప్రవేశ పెట్టడం ద్వారా ముందుగా మహిళా బిల్లుకు ఆమోదం దక్కేలా చూడాలి. అప్పుడే పోయిన పరువు కొంతయినా దక్కుతుంది. అంతే తప్ప మహిళా బిల్లును వ్యతిరేకించారన్న ప్రచారం ఫలితం ఇవ్వదని గుర్తించాలి.

## బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు

**కుమారస్వామికి విజ్ఞప్తి చేసిన సిఎం రేవంత్**


**ప్రియాంకను కలిసి బిల్లును ఓడించినందుకు అభినందనలు**

**న్యూఢిల్లీ,ఏప్రిల్18:** కేంద్ర మంత్రులు కుమారస్వామి, శ్రీనివాసవర్మను సీఎం రేవంత్‌రెడ్డి కలిశారు. బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని కుమారస్వామికి విజ్ఞప్తి చేశారు. దీని ద్వారా ఉక్కు కొరత తగ్గడంతోపాటు.. పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లో భాగంగా రూపొందించిన పారిశ్రామిక ప్రతిపాదనలను సీఎం వివరించారు. పాత వాహనాల స్క్రాప్‌ను రీసైక్లింగ్ చేసే పరిశ్రమను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈవీ బ్యాటరీల తయారీ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. హైదరాబాద్‌ను కాలుష్యం లేని నగరంగా మార్చేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో బిజీబిజీగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామితో సమావేశమయ్యారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ నెలకొల్పాలని విజ్ఞప్తి చేశారు. హైడ్రోజన్ టెక్నాలజీతో గ్రీన్ స్టీల్ క్లస్టర్ ఏర్పాటుకు ప్రతిపాదన చేశారు. పాత వాహనాల స్క్రాప్‌తో ఉక్కును రీసైక్లింగ్ చేసే పరిశ్రమను తెలంగాణలో ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర పారిశ్రామిక విజన్ డాక్యుమెంట్‌ను కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతున్న దృష్ట్యా ఈవీ బ్యాటరీ తయారీ కేంద్రం ఏర్పాటుకు విన్నవించారు. ఆటో, రక్షణ రంగాల ఉత్పత్తులు, రోబోటిక్స్ తయారీకి ప్రత్యేక పార్కుల కోసం ప్రతిపాదించారు ముఖ్యమంత్రి. 2034 నాటికి హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు కేంద్రం సహకారం కోరారు. ఆధునిక పరిశ్రమలకు అనుగుణంగా జాతీయ స్థాయి



స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థలను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి కుమార స్వామికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అలాగే వయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం సమావేశమయ్యారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లును ఓడించినందుకు ప్రియాంకకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు వెనుక ఉన్న అసలు విషయాలను ప్రియాంక గాంధీ బయటపెట్టారని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ ప్రజల తరఫున రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేకు ధన్యవాదాలు తెలియజేశారు. 'దక్షిణాది రాష్ట్రాలను ఏకీకృతం చేయడంలో నా కృషిని ప్రియాంక గాంధీ అభినందించారు' అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

## దొంగదారిలో పునర్విభజన కుట్ర చెల్లదు




జేసుకోవడం సాధ్య పడలేదు. నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ నేతృత్వ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దాన్ని 2023 వరకూ పక్కన పడేశారు. ఆ తర్వాత ఉభయ సభలలో ఒక రాజ్యాంగ సవరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. అయితే ఎలాంటి కారణం లేకుండానే మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఒక సవరణ తీసుకురాబడింది. జనాభా లెక్కల ప్రక్రియతో, నియోజకవర్గాల పునర్వి భజనతో దాన్ని విచిత్రంగా ముడివేసి కూర్చుంది. అంతేగాక గత మూడు సంవత్సరాలుగా ఈ బిల్లు ఆమలుకు నోచుకోకపోవడంతో రెండింటిలోనూ ఏ మాత్రం కదలిక లేని స్థితి నడిచింది.

**ప్రస్తుత మాయోపాయం**

ప్రస్తుతం పార్లమెంటు సమావేశం ఒక రాజ్యాంగ సవరణ తీసుకురావాలని ప్రతిపాది స్తున్నది. కనుక అందుకోసం రాజకీయ రంగంలో విశాలమైన ఏకాభిప్రాయం సాధించడం తప్పని సరి అవసరం. అలాంటి ఏకాభి ప్రాయ సాధన ప్రక్రియ కోసం ప్రభుత్వం ప్రతిపక్షాలతో విస్తారమైన చర్చలు, సంప్రదింపులు జరుపు తుందని ఆశించ బడింది. అయితే అందుకు బదులుగా మనం చూసింది వేరు. తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లలో ఎన్నికలు మధ్యలో వుండగా హఠాత్తుగా ఎక్కడలేని శ్రద్ధ ముంచుకొచ్చినట్టు ప్రదర్శించడం జరుగుతున్నది. ఈ అంశంలో చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ఏకాస్త కూడా దృష్టి పెట్టలేదనే సత్యాన్ని కప్పి పుచ్చడానికి, దాటేయడానికి ప్రయత్నం జరుగుతున్నది. ఈ విషయంలో విభేదాలకు, భిన్నాభిప్రాయాలకు అవకాశం లేకుండా ముందే పరిష్కరించుకో వడానికి అఖిలపక్ష సమావేశాలు జరపడానికి బదులు ప్రధానమంత్రి జాతీయ పత్రికలలో ఒక సంపాదక పేజీ వ్యాసం ప్రచురించారు. దాంట్లో ఇలా పేర్కొన్నారు: 'ప్రజాస్వామిక వ్యవస్థలలో మహిళలకు వారి న్యాయమైన స్థానం కల్పించడం కోసం గత చాలా దశాబ్దాలుగా ఇదివరకటి ప్రభుత్వాలు పదేపదే ప్రయత్నాలు చేశాయి. కమిటీలను వేయడం, బిల్లు ముసాయి దాలు ప్రవేశపెట్టడం తప్ప అవేనాడూ వాస్తవ రూపం దాల్చలేదు'. ఈ విధంగా వ్యాఖ్యానించిన ప్రధాని 2023 సవరణను ప్రస్తావించి తనను తాను అభినం దించుకునే ప్రశంసా భాగం రాసు కున్నారు. అయితే తామే తీసుకొచ్చిన ఆ సవరణను ఇప్పుడు జనగణనతోనూ పునర్వి భజనతోనూ ఎందుకు ముడిపెట్టవలసి వచ్చిందో వివరణ ఇవ్వాల్సిన అవసరాన్ని ఆయన బేఖాతరు చేశారు. ఈ మొత్తం ప్రక్రియను ఆలస్యం చేసేందుకే వీటిని ముడి పెట్టారన్న విమర్శకు సమాధానంగా ప్రభుత్వం జనగణన, పునర్విభజన తగినంత వేగంగానే పూర్తవుతాయని చెప్పింది. 2029 లోక్‌సభ ఎన్నికలలో మూడో వంతు రిజర్వేషన్ల అమలుకు పెట్టుకున్న గడువు దాటిపోయే పరిస్థితి రాదని పేర్కొంది. మోసపూ రితమైన వైఖరి ఇక్కడే కనిపిస్తోంది.

ఉత్తుత్తి నినాదాల హోరు, లేనిపోని కట్టుకథలు సృష్టించడం నరేంద్రమోడీకి, ఆయన సర్కారుకూ వున్న ప్రధాన లక్షణం. దీనికి అత్యంత దారుణమైన తప్పుడు ఉదాహరణ దాని తాజా వ్యవహారమే. రెండు రోజుల పాటు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయడం ఈ పోకడలకు అద్దం పట్టే సరైన ఉదాహరణ అని చెప్పొచ్చు. ఇక్కడ చెప్పే దాన్ని వక్రీకరించేందుకు కాస్త కూడా అవకాశం ఇవ్వరాదంటే మొదటే ఒక అంశం నొక్కి చెప్పడం చాలా ముఖ్యం. ఎన్నికలలో మహిళలకు రిజర్వేషన్ వుండాలని ఈ దేశంలోని వామపక్షం నిరంతరం చాటి చెబుతున్నది. దేశంలో లింగ సమానత్వం కోసం జరిగే విస్తృత పోరాటంలో భాగంగా ఈ కోర్కెను వామపక్షం చాటుతూ వస్తున్నది. ఈ అంశానికి సంబంధించి సాగిన చారిత్రక పరిణామ క్రమంతో పరిచయం వున్న వారెవరికైనా ఈ ప్రక్రియ ఎలా మొదలైందో తెలుసు. లోక్‌సభలో, రాష్ట్రాల శాసనసభల్లో మూడో వంతు రిజర్వేషన్ వుండాలనే ప్రతిపాద నకు పునాది పడింది గీతా ముఖర్జీ కమిటీతోనే.

**ఉద్యమాల ఫలితం 2010 విజయం**

భూస్వామ్య వ్యవస్థతో, పితృస్వామ్య పురు షాధిక్యతతో ముడిపడిన మన గత చరిత్ర రీత్యా చూసినప్పుడు ఈ న్యాయమైన డిమాండు పట్ల విముఖత, పచ్చి వ్యతిరేకత కూడా వ్యక్తం కావ డంలో ఆశ్చర్యమేమీ లేదు.స్వాతంత్ర్య పోరాటం ప్రసరించిన అత్యంత శక్తివంతమైన సమానతా ప్రభావం కారణంగా మహిళలకు ఓటు హక్కు అనేది స్వతంత్ర రిపబ్లిక్ ప్రారంభం నుంచే గుర్తించబడింది. ఇది చాలా పాశ్చాత్య దేశాలలో వున్నదానికి భిన్నమైన పరిస్థితి. అయితే గమన శీలమైన ప్రజాస్వామిక సమాజాలు స్త్రీ పురుష సమానత, సాధికారత అనే ప్రాతిపదికను పునర్దర్శనం చేయాలని భావించాయి. మహిళలకు మూడో వంతు రిజర్వేషన్ డిమాండు ఆ కృషికి సహజసిద్ధమైన కొనసాగింపుగానే ముందుకొ చ్చింది. ప్రజాతంత్ర సంస్థలు, ప్రత్యేకించి మహిళా ఉద్యమం చేసిన పోరాటం కారణంగా 2010లో రాజ్యసభ మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదిం చింది. ఏమైనా దాన్ని లోక్‌సభలో ఆమోదింప

# మహిళా బిల్లుపై నిరసనలకు పిలుపు



**బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు గృహనిర్బంధం**

**హైదరాబాద్,ఏప్రిల్18:** తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడించేందుకు పిలుపునివ్వడంతో శనివారం ఉదయాన్నే రాంచందర్ రావు ఇంటికి వెళ్లిన పోలీసులు గుహ నిర్బంధం చేశారు. లోక్ సభలో శుక్రవారం మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ అడ్డుకుందంటూ రేవంత్ ఇంటి ముట్టడికి బీజేపీ సిద్ధమైంది. దీంతో పోలీసులు రంగంలోకి దిగారు. మరోవైపు పోలీసులు తనను నిర్బంధించడంపై ఆయన ఆగ్రహించారు. నారీ శక్తికి ద్రోహం చేసిన కాంగ్రెస్‌ను వదిలిపెట్టేది లేదని రాంచందర్ రావు హెచ్చరించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మాట్లాడారు. కాంగ్రెస్ వైఖరికి నిరసనగా ఈరోజు దేశ వ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చామన్నారు. పోలీసులు తనను హౌస్ అరెస్ట్ చేశారని, అయినా తమ పార్టీ శ్రేణులు, నాయకులు రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తారని హెచ్చరించారు. దేశంలో ఇంకా రాచరిక పాలన కావాలని కాంగ్రెస్ భావిస్తోందని మండిపడ్డారు. ఒక్క ముస్లిం సమాజానికి మేలు చేసేందుకు ఈ డ్రామా ఆడుతున్నారని ఆరోపించారు. దేశ ప్రజలు, తెలంగాణ సమాజం కాంగ్రెస్ పార్టీకి తగిన విధంగా బుద్ధి చెప్పాలని అన్నారు.

ఆదివారం,
ఏప్రిల్ 19, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# ఎం.పి. తేజస్వి సూర్య వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్న ఎర్రబెల్లి స్వర్ణ






**హన్మకొండ :** హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని హన్మకొండ, వరంగల్, భూపాలపల్లి, మహబూబాబాద్, జనగాం మరియు ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకులతో మహిళా కాంగ్రెస్ సమీక్షా సమావేశంలో ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ ..తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్--పాకిస్తాన్ విభజనతో పోల్చిన బిజెపి ఎం.పి. తేజస్వి సూర్య వ్యాఖ్యలను నేను తీవ్రంగా ఖండిస్తున్నాను.తెలంగాణ గురించి నీకు ఓనమాలు కూడా తెలువదు, అలాంటి నువ్వు తెలంగాణ గురించి మాట్లాడుతున్నావా? తేజస్వి సూర్య నువ్వు ఇంకా అప్పుడు పుట్టనే లేదు.ఇది ఆరు దశాబ్దాల పోరాటం, అనేక తరాల ఆశలు, వేలాది మంది యువత త్యాగాలతో సాధించిన తెలంగాణ.1969 నుంచి ప్రారంభమైన తెలంగాణ ఉద్యమం ప్రతి దశలో విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు రోడ్లపైకి వచ్చి తమ హక్కుల కోసం పోరాడారు.ఎన్నో కుటుంబాలు తమ పిల్లలను కోల్పోయాయి. ఎంతో మంది తల్లులు కన్నీరు పెటుకున్నారు. ఆ త్యాగాలన్నింటి ఫలితంగా 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది.అలాంటి చారిత్రక ఉద్యమాన్ని భారత్ పాకిస్తాన్ దేశ విభజనతో పోల్చడం తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని అవమానించడం మాత్రమే కాదు, పార్లమెంట్ వంటి గౌరవప్రద వేదికను కూడా అవమానించడం.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు బీజేపీ పార్టీకి చెందిన సుష్మా స్వరాజ్ సైతం పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లుకు మద్దతు పలికారు. అలాంటి నాయకురాలిని కూడా తప్పు పడతారా? ఇదే బీజేపీ యొక్క ద్వంద్వ వైఖరా ?ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ నష్టపోతుందని తెలిసిన కూడా, తెలంగాణ రాష్ట్ర ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షను శ్రీమతి సోనియా గాంధి నెరవేర్చారు. ఇది కాంగ్రెస్ పార్టీ తీసుకున్న చారిత్రక నిర్ణయం.ఈ వ్యాఖ్యలు పూర్తిగా అనుచితం, అవగాహనలేని, బాధ్యతారాహిత్యపు వ్యాఖ్యలు.కావున తేజస్వి సూర్య గారు వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని, తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని అన్నారు.మహిళా కాంగ్రెస్ బలపడాలంటే, ఒక్కొక్కరు విడిగా పని చేస్తే సరిపోదు... అందరం కలిసికట్టుగా పనిచేయాలి.జిల్లా స్థాయిలో ఉన్న ప్రతి మహిళా నాయకురాలు ఒక టీమ్‌గా పని చేయాలి. వ్యక్తిగతంగా కాదు, సంఘటితంగా ముందుకు వెళ్లాలి.డీసీసీ అధ్యక్షులను, ఎమ్మెల్యేలను మహిళా కాంగ్రెస్ కార్యక్రమాలకు తప్పనిసరిగా ఆహ్వానించాలి. అలాగే మహిళా కాంగ్రెస్ నాయకులు కూడా వారికి సహకరించాలి. మహిళా కాంగ్రెస్‌లో ఉన్నవారే కాకుండా, సమాజంలో ఉన్న ప్రతి మహిళను మనతో కలుపుకోవాలి.గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కొత్త మహిళా నాయకత్వాన్ని తీసుకురావడం మన బాధ్యత.అందుకు మీ అందరి సహకారం చాలా అవసరం.
ఇది కేవలం పార్టీ కార్యక్రమం కాదు...మహిళల శక్తిని పెంచే ఉద్యమం.మనం కలిసికట్టుగా పనిచేస్తే మహిళా కాంగ్రెస్ ను మరింత బలమైన శక్తిగా మార్చగలం.ఎం.ఎల్.సి. బసవరాజు సారయ్య మాట్లాడుతూ..కష్టపడే వారికి కాంగ్రెస్ పార్టీ గురింటింపు ఇస్తుంది. కాంగ్రెస్ పార్టీ ఒక సెక్యులర్ పార్టీ, కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వారికి పదవులు వాటంత అవే వస్తాయి. కాంగ్రెస్ పార్టీ మహిళా బిల్లును గతంలోనే రాజ్యసభలో ఆమోదించడం జరిగింది. కాని కావాలనే మోడీ బిల్లును లేట్ చేసారు.శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ జిల్లా నుండి రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ నియామకం అయినందుకు చాల సంతోషమని, కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒకరికి మాట్లాడే స్వేచ్ఛ ఉంది కాని వేరే పార్టీలో ఆ స్వేచ్ఛ లేదు. గత ప్రభుత్వంలో మహిళలకు ఏవిధంగా చూసారో ఇప్పటి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మహిళలకు ఎలాంటి గౌరవం ఉందొ మీకు తెలుసు అని అన్నారు. శాసన సభ్యులు కె.ఆర్. నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటి పతకాలను మహిళల పేరుతోనే ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ ఆరు గ్యారంటీ పథకాలను గడప గడపకి తీసుకెళ్ళాలి. ఇది కేవలం మహిళల ద్వారానే సాధ్యమవుతుంది. ఆసరా ఫించన్లు, మహిళలకు నెలకు రూ.2500/- పథకం కూడా అతి త్వరాలోనే ప్రారంభిస్తారని అన్నారు.హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఢ ఖఖణూ చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి మాట్లాడుతూ ప్రతి మీటింగ్ లో మహిళలను భాగ స్వాములను చేయాలి. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం ద్వారా మహిళలకు అవకాశాలు మెండుగా ఉన్నాయి. వరంగల్ మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ పార్టీని ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకోవాలి. మరియు మహిళలు పరత్కి పట్టుగోమ్మలుగా ఉండాలని అన్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ ముఖ్య అతిథిగా హాజరైనారు. అతిథులుగా ఎం.ఎల్.సి. బస్వరాజు సారయ్య, శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్ నాగరాజు, ఖఖణూ చైర్మన్ ఢ హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్య క్షులు ఇనగాల వెంకట్రాం రెడ్డి , వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్, పిసిసి ఉపాధ్యక్షులు ఝాన్సి రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి రెడ్డి లు హాజరైనారు.

# కొత్తగూడెం కార్పొరేషన్ లో ప్రజల కోసం దూసుకెళ్తున్న మేయర్ మూడ్ గణేష్


**– వేసవి వేడిని ఎదుర్కొనేందుకు ప్రత్యక్షంగా రంగంలోకి దిగిన మేయర్ మూడ్ గణేష్**






**కొత్తగూడెం :** కార్పొరేషన్ ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా ఉండాలని సంకల్పంతో మేయర్ మూడ్ గణేష్ స్వయంగా ముందుండి పలు కీలక ప్రాంతాల్లో చలివేంద్రాలను ప్రారంభించారు.ప్రజల అవసరాలపై అప్రమత్తంగా స్పందిస్తూ అమలు స్థాయిలో చర్యలు తీసుకుంటున్న నాయకత్వం ఇదే అని మేయర్ గణేష్ మరోసారి నిరూపించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ లలిత కుమారి, వివిధ పార్టీల కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొ న్నారు.ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే ప్రాంతాల్లో చలివేంద్రాల ఏర్పాటు రామవరం ( కొత్తగూడెం) హెడ్ ఆఫీస్(కొత్తగూడెం)పోస్ట్ ఆఫీస్(కొత్తగూడెం)బస్టాండ్ ఆటో స్టాండ్(కొత్తగూడెం)రైల్వే స్టేషన్(కొత్తగూడెం)కూరగాయల మార్కెట్(కొత్తగూడెం)దమ్మపేట సెంటర్ (పాల్వంచ)అంబేద్కర్ సెంటర్ (పాల్వంచ)మున్సిపల్ ఆఫీస్ (పాల్వంచ)బస్టాండ్ (పాల్వంచ) లలో ప్రజల కష్టాన్ని అర్థం చేసుకుని వెంటనే పరిష్కారం చూపిస్తున్న మేయర్ మూడ్ గణేష్ నాయకత్వంపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.ప్రజల సేవే లక్ష్యంఅనే నినాదాన్ని కార్యరూపంలో చూపిస్తున్న నాయకుడు మేయర్ మూడ్ గణేష్.

# తూ.. జస్వీ పార్లమెంట్ వేదికగా ప్రతిష్టాత్మక బిల్లు



**ఆంధ్రప్రదేశ్ :** పార్లమెంట్ వేదికగా ప్రతిష్టాత్మక బిల్లు ప్రవేశపెట్టే సమయంలో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ విభజనను భారత్ పాకిస్తాన్ ల విభజనతో పోల్చుతూ నోరుజారిన భాజపా ఎమ్ పీ తేజస్వి యాదవ్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరిస్తున్నాం ఆయన మాట్లాడుతుంటే పక్కనే కూర్చుని ఉన్న తెలంగాణ ప్రతినిధులు ఏం మాట్లాడకపోవడం శోచనీయం నీళు నిధులు నియామకాల కోసం ఎందరో విద్యార్థుల జీవితాలు త్యాగం చేసి చేసి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్ర విభజనను భారత్ పాకిస్తాన్ ల విభజనతో పోల్చినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బేషరతుగా భాజపా మరియు తేజస్వి యాదవ్ క్షమాపణలు చెప్పకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నాం.

జనార్ధన్ గౌడ్(కవి, మాటల రచయిత)
తెలంగాణ ప్రైవేట్ మార్కెటింగ్ ఎంప్లాయిస్ జాక్ అధికార ప్రతినిధి.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలి

**– రోడ్డు ప్రమాదాలను నియంత్రించడంలో బాధ్యతగా వ్యవహరించాలి : డిఎస్పీ ఆదినారాయణ**

**– కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అరివ్- ఆలివ్ అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్న డిఎస్పీ**




**ఖమ్మం జిల్లా, ఏప్రిల్ 18 :**కొత్తగూడెం: త్రీ టౌన్ పోలీసులు శనివారం రైల్వే స్టేషన్ ప్రాంగణంలో వాహనదారులకు వినూత్నంగా అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కొత్తగూడెం తిరిగి టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరి గింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం డిఎస్పి ఆదినా రాయణ పాల్గొన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమాలలో భాగంగా రోడ్డు ప్రమాదాలను అరిక ట్టడానికి నిర్వహిస్తున్న అరివ్- ఆలివ్ ప్రోగ్రాంలో వాహన దారులకు స్వీట్లు,పండ్లు పంపిణీ చేసి రోడ్డు భద్రత నియమాలను పాటించాలని త్రీ టౌన్ పోలీసులు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న డి.ఎస్.పి ఆదినారాయణ మాట్లాడుతూ ప్రతి ఏడాది ప్రకృతి వైపరీత్యాలలో మరణించే వారి కంటే రోడ్డు ప్రమాదాలలో మరణించే వారి సంఖ్య పెరుగుతుందని అన్నారు.రోడ్డు భద్రత నియమాలను పాటించడంలో ప్రతి ఒక్కరూ స్వీయ క్రమశిక్షణ కలిగి ఉండాలని కోరారు.హెల్మెట్,సీటు బెల్ట్ ధరించడం వలన ప్రాణాలను కోల్పోకుండా ప్రమాదాల నుండి బయటపడవచ్చని సూచించారు.ప్రజల భద్రత,శ్రేయస్సు కోసమే పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించి బాధ్యతగల పౌరులుగా మెలగాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.అనంతరం రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్ ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# రక్త దానం చేద్దాం ప్రాణాలను కాపాడుదాం

**– రక్తదాతల సేవ స్ఫూర్తి అభినందనీయం**

**– జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మన్ దివాకర టి.ఎస్.**





**ములుగు :**రక్తదానం చేయడం ద్వారా నిండు ప్రాణాలను కాపాడవచ్చని, రక్తదాతల సేవ స్ఫూర్తి ప్రశంసా నియమని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు.
శనివారం ములుగు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ -టి జి ఓ అసోసియేషన్, టీఎన్జీవో యూనియన్ సంయుక్త ఆధ్వర్యంలో ములుగు గట్టమ్మ దేవాలయ సమీపంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..మనం ఇచ్చే ప్రతి రక్తపు బొట్టు ఒక నిండు ప్రాణాన్ని నిలబెడుతుందని, రక్తదానం అనేది కేవలం ఒక కార్యక్రమంగా చూడకూడదని, అది ఒక గొప్ప సామాజిక సంస్కృతిగా మారాలని ఉద్ఘాటించారు. జీవితాలను కాపాడే మహత్తర సేవలో భాగంగా ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్తం అందుబాటులో ఉండడం అత్యవసర చికిత్స లలో ఎంతో కీలకమని, ముఖ్యంగా ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, అత్యవసర వైద్య సేవల సమయంలో రక్తదానం ప్రాణ దాతగా నిలుస్తుందని అన్నారు.జిల్లాలోని ప్రజలు,ఉద్యోగులు, ఉపాధ్యాయులు,యువత, పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు.అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావులు రక్తదానం చేసి ఉద్యోగులకు, దాతలకు స్ఫూర్తిగా నిలిచారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, డి ఆర్ డి ఓ చంద్రశేఖర్, అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్, ఉద్యోగ సంఘ ప్రతినిధులు, యువత, వైద్య బృందం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన జీవనశైలి ఉన్నా పోషకాల లోపం వస్తుందా.. అయితే అందుకు కారణం ఇదే..



శుభ్రమైన, సమతుల్య ఆహారం తీసుకుంటూ, రోజుకు 8 గంటల నిద్రపోతూ, రెగ్యులర్‌గా సప్లిమెంట్స్ తీసుకున్నా కూడా అలసట, నిద్రలేమి, శక్తిలేమి తగ్గకపోతే.. సమస్య ఆహారంలో కాదు, గట్ (జీర్ణ వ్యవస్థ)లో ఉండొచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. శరీరానికి అవసరమైన పోషకాలు సరైన విధంగా శోషించబడకపోవడం ప్రధాన కారణంగా ఉండవచ్చని వారు వివరిస్తున్నారు. ముఖ్యంగా గోళ్లు, జుట్టు, చర్మం ద్వారా శరీరం ఇచ్చే సంకేతాలను గమనించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. గోళ్లపై రేఖలు మోచేతుల వద్ద ఎండిపోయిన చర్మం తగ్గకపోవడం, అధికంగా జుట్టు ఊడిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే, శరీరం లోపల పోషకాల శోషణలో సమస్య ఉందని అర్థం. ఏం తింటారన్నది కాదు, శరీరం ఏం శోషించగలుగుతుందన్నదే ముఖ్యమని వారు స్పష్టం చేస్తున్నారు. అందుకే మంచి ఆహారం తీసుకున్నా కూడా రక్త పరీక్షల్లో ఐరన్, విటమిన్ దీ12, విటమిన్ ణ లు తక్కువగా కనిపించవచ్చని వారు చెబుతున్నారు.శోషణ సామర్థ్యం తగ్గడమే కారణం..ఈ సమస్యకు మూల కారణం గట్ లైనింగ్ దెబ్బతినడమేనని వారు వివరిస్తున్నారు. గట్‌లో విల్లి (జఱశ్రీశ్రీఱ) అనే చిన్న వేళ్లలాంటి నిర్మాణాలు ఉంటాయి. ఇవే ఆహారంలో ఉన్న పోషకాలను రక్తంలోకి తీసుకెళ్తాయి. అయితే ఒత్తిడి (ర్‌తీవంం), ఫుడ్ సెన్సిటివిటీలు, ఎక్కువగా గ్లూటెన్, పాల ఉత్పత్తులు, చక్కెర తీసుకోవడం వలన గట్‌లో దీర్ఘకాలిక ఇన్ఫ్లమేషన్ (వాపు) ఏర్పడుతుంది. దీనివల్ల ఈ విల్లి నిర్మాణాలు దెబ్బతిని సన్నబడిపోతాయి, తమ సామర్థ్యాన్ని కోల్పోతాయి. విల్లి నిర్మాణం దెబ్బతిన్నప్పుడు గట్ శోషణ సామర్థ్యం గణనీయంగా తగ్గిపోతుంది. అందువల్ల ఎంత మంచి ఆహారం తీసుకున్నా, ఎంత ఖరీదైన సప్లిమెంట్స్ వాడినా ప్రయోజనం ఉండదు. అవి శరీరం లోపలికి శోషించకుండా బయటకు వెళ్లిపోతాయి. అందుకే గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరచకుండా సప్లిమెంట్స్ తీసుకోవడం పెద్దగా ప్రయోజనం ఇవ్వదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఈ లక్షణాలు కనిపిస్తే..గోళ్లపై రేఖలు కనిపించడం జింక్ లేదా ఐరన్ లోపానికి సూచన అని, మోచేతుల వద్ద ఎండిపోయిన, రఫ్ చర్మం ఫ్యాటీ యాసిడ్స్ లేదా విటమిన్ ూ లోపం అని, అధిక జుట్టు ఊడిపోవడం ఫెరిటిన్, విటమిన్ దీ12 లేదా విటమిన్ ణ లోపం అని నిపుణులు చెబుతున్నారు. శరీరం లోపల ఏం జరుగుతుందో బయట లక్షణాల ద్వారా తెలియజేస్తుందని, గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరచకుండా బయోటిన్ లేదా కొల్లాజెన్ వంటి సప్లిమెంట్స్ తీసుకున్నా సమస్య పూర్తిగా పరిష్కారం కాదని నిపుణులు సూచిస్తున్నారు. గట్ ఆరోగ్యానికి మేలు చేసే ఆహారాలను తీసుకోవడం ద్వారా, గట్ లైనింగ్ ను బలోపేతం చేయడంద్వారా మాత్రమే ఈ సమస్యల నుండి బయటపడవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు.

# జీఎల్‌పీ-1 మందులను వాడడం ఆపేస్తే నష్టమే.. సైంటిస్టుల అధ్యయనంలో వెల్లడి..




హార్మోన్ చర్యను అనుకరిస్తూ పనిచేసే ఔషధాల వర్గం. ఈ హార్మోన్ రక్తంలో గ్లూకోజ్ స్థాయిల నియంత్రణలో, అలాగే ఆకలి నియంత్రణలో కీలక పాత్ర పోషి సుంది. మొదటగా ఇవి ౕఎజూవ 2 చికిత్స కోసం అభివృద్ధి చేయబడినప్పటికీ, ప్రస్తు తం బరువు తగ్గించే మందులుగా విస్తృ తంగా ఉపయోగంలో ఉన్నాయి. ఆకలిని తగ్గించడం, జీర్ణక్రియను నెమ్మదించడం, రక్తంలో చక్కెర స్థాయిలను మెరుగుపరచడం ద్వారా ఇవి బరువు తగ్గడంలో సహాయపడతాయి. అంతేకాదు, గుండె సంబంధిత ఆరోగ్యంపై కూడా ఇవి రక్షణాత్మక ప్రయోజనాలు కలిగిస్తాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. అయితే, తాజాగా దీవీజీ వీవఎఅఎఅవ జర్నల్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ఈ ఔషధాలను మధ్యలో ఆపేస్తే గుండె సంబంధిత సమస్యల ప్రమాదం పెరుగుతుందని వెల్లడించింది. ముఖ్యంగా ౕఎజూవ 2 ణఋుఎవీవం ఉన్న వ్యక్తులు ఈ మందులను ఆపినప్పుడు గుండెపోటు, స్ట్రోక్, గుండెజబ్బుల వల్ల మరణం వంటి ప్రధాన సమస్యల ప్రమాదం పెరిగినట్లు పరిశోధకులు గుర్తించారు.పెరిగిన గుండె జబ్బుల ప్రమాదం..ఈ అధ్యయనం ప్రకారం, మందులను నిరంతరం తీసుకున్న రోగుల్లో గుండె సంబంధిత ప్రధాన ఘటనలు, మరణాల ప్రమాదం సుమారు 18 శాతం వరకు తగ్గినట్లు తేలింది. పాత తరహా డయాబెటిస్ మందులతో పోలిస్తే ఇది గణనీయమైన రక్షణను అందిస్తుంది. అయితే ఈ మందులను ఆపేసిన వారిలో గుండె సంబంధిత సమస్యల ప్రమాదం స్పష్టంగా పెరిగింది. ఈ అధ్యయనం రీబౌండ్ ఎఫెక్ట్ అనే పరిణామాన్ని కూడా ప్రస్తావించింది. అంటే మందులు ఆపిన వెంటనే గుండెకు లభిస్తున్న రక్షణ తగ్గడం ప్రారంభమవుతుంది. మందులు ఆపిన 6 నెలల్లో ప్రమాదం 4 శాతం పెరుగుతుండగా, ఒక సంవత్సరం తరువాత ఇది 14 శాతానికి, రెండు సంవత్సరాల తరువాత 22 శాతానికి పెరుగుతుంది. ఈ స్థాయికి చేరుకునే సరికి, మందులు తీసుకున్నప్పుడు పొందిన ప్రయోజనాలు దాదాపు పూర్తిగా తగ్గిపోతాయి. మందులు ఆపిన తర్వాత మళ్లీ బరువు పెరగడం, శరీరంలో ఇన్ఫ్లమేషన్ (వాపు) పెరగడం వంటి అంశాలు ఈ పరిస్థితికి కారణమని అధ్యయనం సూచిస్తోంది. అంతేకాదు, పూర్తిగా ఆపకపోయినా మధ్యలో విరామం తీసుకోవడం కూడా ప్రమాదకరమని ఈ పరిశోధన హెచ్చరిస్తోంది. కనీసం 90 రోజుల పాటు మందులు ఆపి మళ్లీ ప్రారంభించినవారిలో కూడా గుండె సంబంధిత ప్రమాదం పెరిగినట్లు గుర్తించారు.

# మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

**– సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**
**– అవగాహన కార్యక్రమంలో షీ టీం ఇన్చార్జ్ నర్సింలు**




**కొడంగల్ ఏప్రిల్ 19 :** సైబర్ నేరగాళ్ల పట్ల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించిన షీటీం కళ బృందం వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, పరిగి డిఎస్పి శ్రీనివాస్ ఆదేశాల మేరకు, వికారాబాద్ జిల్లా కొడంగల్ పట్టణంలోని బాలికల వసతి గృహంలో విద్యార్థులకు సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల, గంజాయి, డ్రగ్స్, వంటి మాదకద్రవ్యాలు, మహిళలపై జరుగుతున్న దాడులు, డ్రంక్ అండ్ డ్రైవ్, వంటి అంశాలపై షీ టీం కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి షీటీం ఇన్చార్జి నర్సింలు, మాట్లాడుతూ... విద్యార్థినులు, యువతులు, మహిళల రక్షణే ధ్యేయంగా సర్కారు వేర్వేరుగా షీటీం, భరోసా వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ రెండింటి విధానాలు వేరైనా ఆడపడుచులకు భద్రత, న్యాయం, వైద్యంతో పాటు మానసిక ధైర్యాన్ని అందిస్తున్నాయి. ఆకతాయిల ఆగడాలు, వారి వికృత చేష్టలతో బాధపడుతున్నామని విద్యార్థినులు, యువతులు, మహిళలు ఫిర్యాదు చేస్తే షీటీం బృందాలు మఫ్టీలో రంగంలోకి దిగుతాయి. నిఘా పెట్టి ఆకతాయిలను వలపన్ని పట్టుకుంటారన్నారు. ప్రాంతం,టైమ్? ఇవన్నీ ఫిర్యాదులో తెలియజేస్తే పోలీసులే అన్నీ చూసుకుంటారు. ఆకతాయిల నుంచి భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తెలెత్తకుండా చర్యలు చేపడతమని ఆయన తెలిపారు.

**– బాల్య వివాహాలు నేరం**


చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల ఆడ పిల్లలు అనారోగ్యం పాలవుతారు. లైంగిక సంపర్కంతో బాటు, గర్భవతులు కావడం, హెచ్.ఐ.వి, రక్త హీనత సోకడానికీ, భగంధరమనే వ్యాధిరావడానికి అవకాశం ఎక్కువ ఉంది. ఈ బాలికలకు హోదా శక్తి, పరిణతి లేకపోవడం వలన గృహ హింసకు, లైంగిక వేధింపులకు గురవుతారు. బాల్య వివాహాలతో చదువు ఆగిపోవడం, వలన పేదరికాన్ని అనుభవించవలసి వస్తుంది. లేత వయస్సులో ప్రసూతి మరణాలు, శిశు మరణాలు అధిక శాతంలో సంభవిస్తాయి

**– మత్తు పదార్థాలు హానికరం**

మత్తు పదార్థాలు, గంజాయి శరీరానికి హాని చేస్తుంది. జీవితాలను అంధకారంలోకి నెట్టి వేస్తాయని పేర్కొన్నారు. క్షణికవేశంలో చేసిన పోరపాట్లకు జీవితాంతం పోలీస్‌స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. గంజాయికి అలవాటుపడి మానుకోలేని పరిస్థితి ఉన్న వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డీ–అడిక్షన్ సెంటర్‌లో ఉచితంగా కౌన్సిలింగ్ అందిస్తారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి, సాగు, విక్రయాలను చేస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్, ఉపాధ్యాయ బృందం, షీ టీం కళాబృందం, సభ్యులు సావిత్రి, శోభా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ బస్టాండ్‌లో బంగారం చోరీ

**– ఐటీ ఉద్యోగిని మోసం చేసి బంగారం ఎత్తుకెళ్లిన దొంగ**



**షాద్ నగర్ ఏప్రిల్ 19 :** ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని ఓ యువకుడిని నమ్మించి తన వద్ద ఉన్న బంగారం కాజేసి పరారైన గుర్తు తెలియని వ్యక్తి ఈ ఘటన షాద్ నగర్, పట్టణంలో చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం బూరుగుల గ్రామానికి చెందిన ఐటీ ఉద్యోగి లింగారం నరేష్ గౌడ్, తన సొంత గ్రామానికి వెళ్లేందుకు షాద్ నగర్, బస్టాండులో బస్సు కోసం ఎదురుచూస్తుండగా అనుకోకుండా ఓ వ్యక్తి నరేష్ గౌడ్, దగ్గరికి వచ్చి పరిచయం చేసుకున్నాడు మాటా మాట కలిపి డిస్ట్రిబ్యూటర్, లో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని చెప్పి నరేష్ గౌడ్ ని బలంగా నమ్మించాడు తన మాటలు నమ్మిన నరేష్ గౌడ్, దొంగ వెనక పట్టణంలోని సంగమేశ్వర లాడ్జి కు వెళ్లాడు గదిలోకి వెళ్ళిన తర్వాత అతన్ని భయభ్రాంతులకు గురిచేసి నరేష్ గౌడ్ మెడలో ఉన్న బంగారు చైను మూడు ఉంగరాలు తీసుకొని బాధితుడు నరేష్ గౌడ్ ను బాత్రూం లోపల బంధించి బయటనుంచి డోర్ లాక్ చేసి లాడ్జి నుండి దుండగడు పరారైనట్టు బాధితుడు తెలిపారు. బాత్రూంలో నుంచి నరేష్ గౌడ్ గట్టిగా అరవడంతో అటు నుంచి వెళ్తున్నా ఓ వ్యక్తి అరుపుల విని బాత్రూం డోర్ తెరవడంతో బయటకు వచ్చినట్లు తెలిపాడు. దుండగాడు లాడ్జిలో బస చేసేందుకు ఇచ్చిన ఆధార్ కార్డు వివరాలు అనుమానంగా ఉన్నాయి ఆ ఆధార్ కార్డు నకిలీది అయి ఉండొచ్చని పోలీసులు, అనుమానం వ్యక్త పరుస్తున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడి కోసం గాలిస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

# మహిళా రిజర్వేషన్లు అడ్డుకోవడం దుర్మార్గం

**– రాజకీయ లబ్ధి కోసమే రిజర్వేషన్లకు కాంగ్రెస్ అడ్డు**
**– వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కు మహిళలే తగిన బుద్ధి చెబుతారు**
**– ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. వెన్న ఈశ్వరప్ప**



**పరిగి ఏప్రిల్ 19 :** కాంగ్రెస్ పార్టీ మహిళా రిజర్వేషన్లను అడ్డుకోవడం అత్యంత దుర్మార్గం..! ఏ దేశంలో అయితే మహిళలు గౌరవింపబడతారో, ఆ దేశంలో దేవతలు కొలువై ఉంటారు. భారత దేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఏప్రిల్ 17 ఒక చీకటి రోజు. భారత దేశంలోని మహిళలందరికీ జరిగిన క్షమించరాని ద్రోహం. అని భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. వెన్న ఈశ్వరప్ప, అన్నారు. ఈ సందర్భంగా వెన్న ఈశ్వరప్ప మాట్లాడుతూ.. భారత దేశం పుణ్యభూమి, ప్రపంచానికే విశ్వగురువు. అట్టి మన భారత దేశ చరిత్రలో, మహిళా సాధికారత కోసం, వారి గౌరవం కోసం కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లును లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించడం, ఆ పార్టీ మహిళా వ్యతిరేక ధోరణికి పరాకాష్ట. అన్నారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్లకు మోక్షం లభిస్తున్న తరుణంలో, కేవలం రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ అడ్డుతగలడం దేశంలోని కోట్లాది మంది మహిళల ఆకాంక్షలను అవమానించడమే. అని ఈశ్వరప్ప అన్నారు. నియోజకవర్గాల పునర్విభజన ద్వారా చట్టసభలలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచే చారిత్రక అవకాశాన్ని కాంగ్రెస్ కాలరాసింది. బయట మహిళా హక్కుల గురించి మాట్లాడుతూ, పార్లమెంటులో బిల్లును అడ్డుకోవడం వారి ద్వంద్వ నీతికి నిదర్శనం. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు దక్కకుండా చేస్తూ, దేశ పరిపాలనలో వారి భాగస్వామ్యాన్ని అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజుల్లో మహిళా లోకం తగిన బుద్ధి చెబుతుందన్నారు. మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయడం ద్వారా కాంగ్రెస్ దాని ఐ.ఎన్.డి కూటమి తమ మహిళా వ్యతిరేక ఆలోచనా ధోరణిని మరోసారి బయటపెట్టుకున్నాయి. ముప్పై ఏళ్ల పాటు మహిళా రిజర్వేషన్లను కాంగ్రెస్ అడ్డుకుంది. ఆ తర్వాత దీన్ని పరిహాసం చేసింది. ఈరోజు ఏకంగా దీన్ని నిలిపివేసింది. ఇది రాజకీయం కాదు.. మహిళలు సాధికారత సాధిస్తారనే భయం! మహిళలు అధికార పీఠాలను అధిరోహిస్తుంటే రాహుల్ గాంధీకి, ఆయన మిత్రపక్షాలకు ఎందుకు అంత భయం? మహిళలను కేవలం ఓటు బ్యాంకులుగా చూడటమే తప్ప, వారిని చట్టసభల ప్రతినిధులుగా చూడటం కాంగ్రెస్‌కి ఇష్టం లేదా? మన తల్లులు, అక్కా–చెల్లెళ్లు, ఆడబిడ్డలు, కూతుర్లకు సాధికారత కల్పించే ఒక బిల్లు వీగిపోతుంటే, సంబరాలు చేసుకోవడం కంటే సిగ్గుచేటు మరొకటి లేదు. పార్లమెంటు లోపల వారు కొట్టిన చప్పట్లు భారతదేశంలోని ప్రతి మహిళను అవమానించడమేనని వెన్న ఈశ్వరప్ప అన్నారు. ఇది మన భారత దేశంలోని ప్రతి తల్లికీ, అక్కకు, చెల్లెలికి ప్రతి మహిళకు జరిగిన ఘోరమైన అన్యాయం. కాంగ్రెస్ మర్చిపోతున్న విషయం ఏంటంటే.. భారత మహిళా లోకం ఇదంతా క్షుణ్ణంగా, నిశ్శబ్దంగా గమనిస్తోంది. భారత దేశ మహిళలు ఆధిపరాశక్తి స్వరూపాలు. రాబోయే ఎన్నికల్లో బ్యాలెట్ బాక్సుల ద్వారా భారత మహిళలు కాంగ్రెస్ పార్టీకి ఐ.ఎన్డి. కూటమికి తగిన బుద్ధి చెబుతారని వెన్న ఈశ్వరప్ప తెలిపారు.

# చెరువులో గల్లంతైన యువకుడు మృతి

**– ఫైర్ డిపార్ట్మెంట్ శ్రమ మృతదేహం లభ్యం**



**కుల్కచర్ల ఏప్రిల్ 19 :** ఈత కోసం వెళ్లి చెరువులో గల్లంతైన రామస్వామి అనే యువకుడు మృతి చెందినట్టు కుల్కచర్ల పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం పరిగి మండలం సైదులుపల్లి అనుబంధ గ్రామం వీరాపూర్, కు చెందిన రామస్వామి తన స్నేహితులతో కలిసి శుక్రవారం ముజహిద్ పూర్ అక్కమ్మ చెరువుకు ఈత కోసం వచ్చి చెరువులో గల్లంతయ్యాడు సమాచారం అందుకున్న వెంటనే ఘటన స్థలానికి చేరుకొని శుక్రవారం మధ్యాహ్నం నుండి రాత్రి వరకు మృతుడి ఆచూకీ కోసం గ్రామస్తులు మా పోలీసులు, ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులు, గాలింపు చర్యలు చేపట్టిన ఫలితం లేకపోయింది. తిరిగి శనివారం ఉదయం నుండి ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులు చెరువులోకి దిగి ముమ్మారంగా గాలింపు చర్యలు చేపట్టడం చేపట్టారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో రామస్వామి అనే యువకుడు మృతదేహాన్ని బయటికి తీసినట్టు కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్ తెలిపారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

# అగ్నికి ఆహుతి అయిన పేపర్ ప్లేట్ల దుకాణం

**– ఆర్పేందుకు ప్రయత్నించిన ఆరని మంటలు**
**– బోరున విలపించిన షాపు యజమాని**



**కుల్కచర్ల ఏప్రిల్ 19 :** షార్ట్ సర్క్యూట్తో పేపర్ ప్లేట్ల షాపు దగ్ధం, బోరన విలపించిన షాప్ యజమాని. వికారా బాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని కళ్యాణ్ నగర్, కాలనీలోని చౌడాపూర్ వెళ్లే ప్రధాన రహదారి పక్కలో గత కొన్ని రోజులుగా పేపర్ ప్లేట్ల షాపు, నిర్వహిస్తున్నారు. రోజు మాదిరిగానే శనివారం సాయంత్రం షాప్, మూసి వెళ్లారు ఒక్కసారిగా షాపులో మంటలు ఎగిసి పడటంతో గమనించిన స్థానికులు వెంటనే షాప్, యజమానికి మీ దుకాణం అంటుకుపోతుందని సమాచారం ఇవ్వడంతో యజమాని వచ్చి చూసేసరికే పేపర్ పట్ల షాపు షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధమైందని షాప్ యజమాని రోధిస్తూ పేర్కొన్నాడు స్థానికులు మంటలు ఆర్పడానికి ప్రయత్నించిన చల్లారకపోవడంతో పేపర్ ప్లేట్స్ తయారీ దుకాణం అగ్ని కి ఆహుతి అయింది. కుల్కచర్ల లో ఫైర్ స్టేషన్ లేకపోవడం వాళ్లే గత౦లో బట్టల దుకాణం షార్ట్ సర్క్యూట్, తో పూర్తిగా కాలిపోయింది. మళ్ళీ పేపర్ ప్లేట్ల దు కాణం కూడా పూర్తిగా కాలిపోయిందన్నారు. ఇప్పటికైనా పాలకులు ఉన్నత అధికారులు స్పం దించి కుల్కచర్ల మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# రోజూ టీ లేదా కాఫీ తాగితే మెదడు ఆరోగ్యంగా ఉంటుంది.. సైంటిస్టుల అధ్యయనంలో వెల్లడి..

రోజువారీ జీవితంలో చాలా మందికి కాఫీ అంటే ఎనర్జీకి ప్రధాన ఆధారం. ఉదయం ఒక కప్పు కాఫీ లేకుండా రోజు ప్రారంభించలేని వారు కూడా ఉన్నారు. ఇప్పటికే కాఫీకి అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని తెలిసిన విషయమే. తాజాగా వచ్చిన ఒక అధ్యయనం ప్రకారం కాఫీ లేదా టీని మితంగా తీసుకోవడం డిమెన్షియా ప్రమాదాన్ని తగ్గించి మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చని వెల్లడైంది. ఈ అధ్యయనాన్ని మాస్ జనరల్ బ్రిఘమ్, హార్వర్డ్ టీ.హెచ్. చాన్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, బ్రాడ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎంఐటీ అండ్ హార్వర్డ్ పరిశోధకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఫలితాలను జామా జర్నల్‌లో ప్రచురించారు. పరిశోధకులు నర్సెస్ హెల్త్ స్టడీ, హెల్త్ ప్రొఫెషనల్స్ ఫాలో–అప్ స్టడీ నుంచి సేకరించిన డేటాను విశ్లేషించారు. ఈ పరిశోధనలో మొత్తం 1,31,821 మంది పాల్గొన్నారు. వీరిని గరిష్ఠంగా 43 సంవత్సరాల పాటు పరిశీలించగా, సగటున 36.8 సంవత్సరాల ఫాలో–అప్ కొనసాగింది. ఈ కాలంలో 11,033 మందికి డిమెన్షియా వృద్ధి చెందినట్లు గుర్తించారు. 18 శాతం వరకు తగ్గిన డిమెన్షియా ప్రమాదం..కాఫీ, టీ, డికాఫ్ కాఫీ వినియోగాన్ని ఆహార ప్రశ్నావళుల ద్వారా అంచనా వేసి, వయసు, వ్యాయామం, ధూమపానం, జన్యుపరమైన అంశాలు వంటి ఇతర ప్రభావాలను కూడా పరిగణనలోకి తీసుకున్నారు. అధ్యయనం ప్రధానంగా వెల్లడించిన విషయం ఏమిటంటే, కాఫీని ఎక్కువగా తీసుకునేవారిలో డిమెన్షియా ప్రమాదం సుమారు 18 శాతం వరకు తక్కువగా ఉన్నట్లు తేల్చారు. అలాగే వీరిలో జ్ఞాపకశక్తి తగ్గుదల (కాగ్నిటివ్ డిక్లైన్) తక్కువగా ఉండటంతో పాటు, మెదడు పనితీరు మెరుగ్గా ఉన్నట్లు గుర్తించారు. టీ తాగే వారిలో కూడా ఇలాంటి ప్రయోజనాలే కనిపించాయి. అయితే డికాఫ్ కాఫీకి ఈ ప్రయోజనాలు కనిపించలేదు. పరిశోధకుల అభిప్రాయం ప్రకారం, కాఫీ, టీ లోని కెఫీన్ ఈ రక్షణాత్మక ప్రభావానికి కారణమై ఉంటుందని భావిస్తున్నారు. అయితే దీనిపై మరింత పరిశోధన అవసరమని వారు స్పష్టం చేశారు. అలాగే జన్యుపరమైన ప్రమాదం ఎక్కువగా ఉన్నవారిలో కూడా ఈ ప్రయోజనాలు సమానంగా కనిపించాయి. రోజుకు 2–3 కప్పుల కాఫీ లేదా 1–2 కప్పుల టీ తీసుకోవడం సూచిస్తోంది.



# ఈ లక్షణాలు కనిపిస్తుంటే విటమిన్ డి లోపం ఉన్నట్లే.. ఏం చేయాలంటే..

ఆధునిక జీవనశైలిలో ఒత్తిడి, పరుగుల మధ్య అలసట, శరీర నొప్పులు, మూడ్ మార్పులు వంటి సమస్యలు చాలామందికి సాధారణంగా కనిపిస్తున్నాయి. వీటిని చాలాసార్లు నిద్రలేమి, ఒత్తిడి లేదా సీజనల్ మార్పుల ప్రభావంగా భావించి పట్టించుకోరు. కానీ ఈ లక్షణాల వెనుక విటమిన్ డి లోపం వంటి లోతైన సమస్య దాగి ఉండే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. విటమిన్ ఞని సన్‌షైన్ విటమిన్ అని కూడా పిలుస్తారు. ఇది శరీరంలో కాల్షియం శోషణకు సహాయపడటంతోపాటు, మూడ్‌ను మెరుగుపరచడం, రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడం, కండరాల ఆరోగ్యాన్ని కాపాడడం వంటి కీలక పాత్రలు పోషిస్తుంది. అందుకే దీని లోపాన్ని సమయానికి గుర్తించి సరైన చర్యలు తీసుకోవడం చాలా అవసరం. అలసట, డిప్రెషన్..విటమిన్ ఞ లోపం ఉన్నప్పుడు కనిపించే ముఖ్య లక్షణాల్లో అలసట ప్రధానమైనది. సరిపడా నిద్రపోయినా కూడా శక్తిలేమి, నిస్సత్తువగా అనిపిస్తే అది లోపానికి సంకేతం కావచ్చు. శరీరంలో ఎనర్జీ మెటబాలిజంలో విటమిన్ ఞ కీలకంగా ఉండటంతో, ఇది తక్కువగా ఉంటే ఎప్పుడూ అలసటగా అనిపిస్తుంది. శరీర నొప్పులు కూడా మరో ముఖ్య లక్షణం. విటమిన్ ఞ కండరాల పనితీరుకు అవసరమైనది. ఇది తగ్గిపోతే కండరాల నొప్పులు, బలహీనత, సాధారణ పనులు చేయడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. చాలా మంది దీనిని సాధారణంగా శరీరం అలసటగా భావించి నిర్లక్ష్యం చేస్తారు. మూడ్‌పై కూడా విటమిన్ ఞ ప్రభావం చూపుతుంది. మెదడులో మూడ్ నియంత్రణకు సంబంధించిన ప్రాంతాల్లో దీని రిసెప్టర్లు ఉండటంతో, దీని లోపం ఉన్నవారిలో డిప్రెషన్, ఆందోళన సమస్యలు ఎక్కువగా కనిపించే అవకాశం ఉందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. విటమిన్ ఞ సప్లిమెంట్స్ తీసుకోవడం ద్వారా కొంతమందిలో డిప్రెషన్ లక్షణాలు తగ్గినట్లు కూడా గుర్తించారు. బలహీనంగా మారే ఎముకలు..ఎముకలు, లోయర్ బ్యాక్ నొప్పులు కూడా దీని లోపంతో సంభవిస్తాయి. కాల్షియం శోషణలో విటమిన్ ఞ కీలకంగా ఉండటంతో, ఇది తగ్గిపోతే ఎముకలు బలహీనపడి నొప్పులు పెరుగుతాయి. ముఖ్యంగా కాళ్లు, పక్కటెముకలు, వెన్ను భాగంలో నొప్పి కనిపించవచ్చు. గాయాలు ఆలస్యంగా మానడం కూడా ఒక సంకేతం. చిన్న గాయాలు కూడా ఎక్కువ సమయం తీసుకుంటే, శరీరంలో విటమిన్ ఞ స్థాయిలు తక్కువగా ఉండే అవకాశం ఉంది. ఎందుకంటే ఇది చర్మ పునరుద్ధరణ, ఇన్‌ఫ్లమేషన్ (వాపు)ను తగ్గించడంలో సహాయపడుతుంది. తరచూ జబ్బుల బారిన పడటం కూడా దీని లోపానికి సంకేతం. విటమిన్ ఞ రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. ఇది తక్కువగా ఉంటే ఇన్‌ఫెక్షన్లు, జబ్బులు సులభంగా వస్తాయి. అలాగే తీవ్రమైన లోపం ఉన్నప్పుడు జుట్టు ఊడిపోవడం కూడా కనిపించవచ్చు. కండరాల బలహీనత కూడా దీని లోపంతో వస్తుంది. సాధారణంగా చేసే పనులు చేయడంలో కష్టంగా అనిపించడం, శక్తి తగ్గడం వంటి సమస్యలు ఎదురవుతాయిఈ చిట్కాలను పాటించాలి..విటమిన్ ఞ స్థాయిలను పెంచడానికి కొన్ని సాధారణ చిట్కాలు పాటించాలి. ముఖ్యంగా సూర్యకాంతి ద్వారా శరీరం సహజంగా విటమిన్ ఞ తయారు చేస్తుంది. కాబట్టి వారానికి కొన్ని రోజులు ఉదయం 10 నుండి 30 నిమిషాల పాటు సూర్యరశ్మిలో ఉండటం మంచిది. ఆహారంలో కూడా విటమిన్ ఞ ఉన్న పదార్థాలను చేర్చాలి. సాల్మన్, మాకరెల్, సార్డిన్స్ వంటి ఫ్యాటీ ఫిష్, ఫోర్టిఫైడ్ డెయిరీ ఉత్పత్తులు, గుడ్డు పచ్చసొన, ఖఎ లైట్‌కు ఎక్స్‌పోజ్ చేసిన మష్రూమ్స్ వంటి వాటిని తీసుకోవాలి. ఇక సూర్యకాంతి లేదా ఆహారం ద్వారా సరిపడా విటమిన్ ఞ లభించకపోతే సప్లిమెంట్స్ తీసుకోవచ్చు. అయితే వాటిని తీసుకునే ముందు వైద్యుల సలహా తప్పనిసరి. అదనంగా, రెగ్యులర్ బ్లడ్ టెస్టులు చేయించుకోవడం ద్వారా విటమిన్ ఞ స్థాయిలను పరిశీలించుకోవచ్చు.



# రోజ్‌మేరీ వల్ల ఉపయోగాలెన్నో - బొద్దింకలు పారిపోతాయట!



వంటలకు కమ్మని సువాసన, అమోఘమైన రుచిని అందించే ఆకుకూరలనగానే పుదీనా, కొత్తిమీర, మెంతి ఇవే గుర్తొస్తాయి. అయితే, రోజ్?మేరీలో కూడా ఈ గుణాలన్నీ ఉన్నాయంటున్నారు నిపుణులు. అందుకే, కొంతమంది ఈ మొక్క ఆకుల్ని కొత్తిమీరకు బదులుగా వాడుతుంటారని తెలియజేస్తున్నారు. అందుకే, ఇది కిచెన్ గార్డెన్?లోనూ ఓ భాగమైందట. అయితే, ఇలా వంటకాలకు రుచిని అందించడమే కాదు, దీనివల్ల ఇంట్లో, పెరట్లో బోలెడన్ని ఉపయోగాలు ఉన్నాయని పేర్కొంటున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!చీడపీడల నివారణ : బాల్కనీ, పెరట్లో పెంచే కాయగూర మొక్కలకు చీడపీడల బెడద ఎక్కువగా ఉంటుంది. ఈ సమస్యను దూరం చేసుకోవాలంటే ఈ మొక్కలకు దగ్గర్లో రోజ్‌మేరీ మొక్కని నాటాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. ఎందుకంటే, ఈ మొక్క వాసన మనకు పరిమళ భరితంగా అనిపిస్తుందట. కానీ, చీడపీడలకు కారణమయ్యే క్రిములు, పురుగులు ఈ వాసనను భరించలేవని అంటున్నారు. అందుకే, కాయగూరల మొక్కలకు దగ్గర్లో అక్కడక్కడా వీటిని నాటడం వల్ల మంచి ఫలితం ఉంటుందని చెబుతున్నారు.

వార్డ్‌రోబ్ మూలల్లో : వార్డ్?రోబ్స్?లో చేరిన సిల్వర్ ఫిష్ వంటి చిన్నచిన్న పురుగులను తరిమికొట్టడంలోనూ రోజ్?మేరీ చక్కగా ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇందుకోసం ఎండిపోయిన రోజ్‌మేరీ ఆకుల్ని వార్డ్?రోబ్ మూలల్లో ఉంచడం మేలని సూచిస్తున్నారు.తేనెతో నిగనిగలాడే చర్మం – తాజాదనంతో పాటు మొటిమలు, మచ్చలు మాయం?క్రిమి సంహారిణిగా : రోజ్?మేరీలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు అధికంగా ఉంటాయి. కొద్దిగా వైట్? వినెగర్?లో కొన్ని నిమ్మతొక్కలు, కొన్ని రోజ్?మేరీ ఆకుల్ని వేసి కాసేపు మరిగించాలి. ఈ మిశ్రమాన్ని చల్లారాక స్ప్రే బాటిల్?లో పోసుకోవాలని చెబుతున్నారు. ఇది సహజసిద్ధమైన క్రిమి సంహారిణిగా పనిచేస్తుందని పేర్కొంటున్నారు. దీంతో ఆయా ఉపరితలాల్ని శుభ్రం చేసుకోవచ్చని తెలియజేస్తున్నారు. కావాలంటే సువాసన కోసం ఇందులో కొన్ని చుక్కల ఏదైనా అత్యవసర నూనె కూడా కలుపుకోవచ్చని వివరిస్తున్నారు.

బొద్దింకలు పారిపోతాయి : చాలామంది ఇళ్లలో బొద్దింకల బెడద ఎక్కువగా ఉంటుంది. దీని నుంచి విముక్తి పొందాలంటే ఎండబెట్టిన రోజ్?మేరీ ఆకుల్ని ఇంట్లో అక్కడక్కడా ఉంచాలంటున్నారు. దీనివల్ల మంచి ఫలితం ఉంటుందని తెలియజేస్తున్నారు.

అలంకరణ కోసం : పండగలు, ప్రత్యేక సందర్భాల్లో ఇంటి అలంకరణ కోసం కూడా రోజ్?మేరీ ఆకుల్ని ఉపయోగించుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో పూలతో కలిపి ఇంటి గుమ్మాలు, పూజా మండపాన్ని డెకరేట్ చేసుకోవచ్చని అంటున్నారు.ఇల్లంతా పరిమళ భరితంగా : నీళ్లు, నిమ్మరసం, రోజ్?మేరీ ఆకులు.. ఈ మూడింటినీ కొద్ది మోతాదుల్లో తీసుకొని కాసేపు సందర్భాల్లో ఇంటి అలంకరణ కోసం కూడా మరిగించుకోవాలంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో వెలువడే వాయువుల వల్ల ఇల్లంతా పరిమళ భరితంగా మారుతుందని చెబుతున్నారు. ఇలా ఇంటిని సువాసన భరితం చేయడంలోనూ రోజ్?మేరీ కీలక పాత్ర పోషిస్తుందని వివరిస్తున్నారు.

పర్యావరణ హితంగా : రోజ్?మేరీ ఆకుల్ని ఎండబెట్టి పొడిచేసి రూపొందించే హెర్బల్ శాషేలు, ఎండిన ఆకులు నింపిన గాజు జార్స్ మొదలైన వాటిని బహుమతులుగా కూడా అందించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ ప్రయత్నం పర్యావరణ హితంగానూ ఉంటుందని అంటున్నారు.

# ఇంట్లో ఈ ఐదు జంతువుల చిత్రాలు ఉంటే.. మీ జీవితంలో డబ్బుకు లోటే ఉండదు..!



వాస్తు శాస్త్రం ఇంటి నిర్మాణం, గది అమరికలు మాత్రమే కాకుండా ఇంట్లో ఏర్పడే వాస్తు దోషాలు, వాటి ప్రభావాలు, పరిష్కారాల గురించి కూడా మార్గదర్శకత్వం ఇస్తుంది. వాస్తు ప్రకారం ఇంట్లో దోషాలు ఏర్పడితే ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యం, కుటుంబ కలహాలు, మానసిక ఆందోళనలు వంటి సమస్యలు తలెత్తవచ్చని చెబుతారు. అయితే సరైన మార్పులు, ప్రతీకాత్మక వస్తువులు లేదా విగ్రహాలను ఏర్పాటు చేయడం ద్వారా సానుకూల శక్తిని పెంచవచ్చని నమ్మకం. వాస్తు శాస్త్రం ప్రకారం కొన్ని జంతువులు, పక్షులు పవిత్రతకు, శుభానికి ప్రతీకలుగా భావించబడతాయి. వీటి ఉనికి లేదా వాటి విగ్రహాలు ఇంట్లో ఉంచడం వల్ల ప్రతికూల శక్తి తగ్గి, సానుకూల శక్తి పెరుగుతుందని విశ్వసిస్తారు. నేరుగా జంతువులను పెంచలేని పరిస్థితుల్లో, వాటి చిత్రాలు లేదా విగ్రహాలను ఉంచడం ద్వారా కూడా శుభఫలితాలు పొందవచ్చని వాస్తు సూచిస్తుంది. ఇప్పుడు అలాంటి కొన్ని జంతువుల ప్రాముఖ్యతను ం (చేపలు)ఇంట్లో అక్వేరియం లేదా చేపల చిత్రం ఉంచడం ఆర్థిక శ్రేయస్సుకు చిహ్నంగా భావిస్తారు. తరచుగా డబ్బు సమస్యలు, వ్యాపార నష్టాలు ఎదురైతే, ఇంటి ఉత్తర లేదా ఈశాన్య దిశలో అక్వేరియం ఉంచడం శుభప్రదమని చెబుతారు. ఇది ఆర్థిక నమ్మకం.ఆవుహిందూ సంప్రదాయంలో ఆవు పవిత్రమైన జంతువు. ఆవు సేవ చేసే ఇంట్లో ఎప్పుడూ ధనలాభం, శాంతి ఉంటాయని చెబుతారు. ఆవును పెంచలేని వారు ఇంట్లో ఆవు, దూడ విగ్రహాన్ని ఉంచితే అది మరింత శుభప్రదమని భావిస్తారు.గుర్రంగుర్రం శక్తి, ఉత్సాహం, విజయానికి ప్రతీక. ఇంట్లో ఎవరికైనా తరచుగా అనారోగ్యం ఉంటే, గుర్రపు బొమ్మ లేదా పరుగు తీస్తున్న గుర్రాల చిత్రం ఉంచడం ఆరోగ్యానికి, ఉత్సాహానికి అనుకూలమని వాస్తు సూచిస్తుంది.ఒంటెఒంటె సహనం, స్థిరత్వానికి చిహ్నం. జీవితంలో సమస్యలకు పరిష్కారం కనిపించకపోతే లేదా సరైన నిర్ణయం తీసుకోలేకపోతే, ఇంట్లో ఒంటె చిత్రం ఉంచడం మానసిక స్థిరత్వం, స్పష్టతను ఇస్తుందని చెబుతారు.ఏనుగుఏనుగు బలం, ఐశ్వర్యం, రక్షణకు ప్రతీక. ఇంటి ప్రవేశద్వారం వద్ద ఏనుగు విగ్రహం ఉంచడం వల్ల ఆర్థిక లాభాలు కలగడమే కాకుండా చెడు శక్తులు దూరమవుతాయని నమ్మకం. ముఖ్యంగా జంట భావిస్తారు.ఇలా వాస్తు శాస్త్రం ప్రకారం ఈ జంతువుల ప్రతీకలు ఇంట్లో ఉంచడం ద్వారా విశ్వసిస్తారు. అయితే ఇవి ఆధ్యాత్మిక విశ్వాసాలపై ఆధారపడి ఉంటాయి. మన ఇంట్లో శుభ వాతావరణం కోసం శుభ్రత, క్రమబద్ధత, ప్రేమ, సానుకూల ఆలోచనలు కూడా అంతే ముఖ్యమైనవని గుర్తుంచుకోవాలి. ఈ వార్తలోని సమాచారం జ్యోతిష్య శాస్త్రం, మత విశ్వాసాలపై ఆధారపడి ఉంది. పాఠకుల ఆసక్తి మేరకు అందించడం జరిగింది. దీనిని టీవీ9 తెలుగు ధృవీకరించదు

# గ్రీన్ హైడ్రోజన్ రంగంలో రాబోయే ఐదేళ్లలో 6 లక్షల ఉద్యోగాలు - కోర్సులు ఇవే



ప్రత్యామ్నాయ ఇంధన వనరుల అన్వేషణ నూతన రంగాలనూ, సరికొత్త కెరియర్లను సైతం సృష్టిస్తోంది. అందులో గ్రీన్ హైడ్రోజన్(హరిత ఇంధనం) ఎనర్జీ ఒకటి. మరో ఐదేళ్లలో ఈ రంగంలో భారీ సంఖ్యంలో 6 లక్షల ఉద్యోగాలు లభిస్తాయని అంచనా వేస్తున్నారు. కొన్ని బ్రాంచీల్లో ఇంజినీరింగ్, డిప్లొమా, ఐటీఐ చదువు పూర్తి చేసిన అభ్యర్థులు ఇందులో రాణించగలిగే అవకాశం ఉంది.ఎలాంటి ఉద్యోగాలు : భారత దేశంలో ఇప్పటికీ కూడా హైడ్రోజన్ ఎనర్జీ రంగం ఇంకా ప్రారంభ దశలోనే ఉంది. అందువల్ల పరిశోధన, అభివృద్ధి (ఆర్అండ్‌డీ)కి చాలా అద్భుతమైన అవకాశాలున్నాయి. టెక్నాలజీ కోర్సులతో పాటు రిసెర్చ్‌పై ఆసక్తి ఉన్న యువతను ఈ రంగంలోని సంస్థలు ప్రోత్సహిస్తున్నాయి. హైడ్రోజన్ ఎనర్జీ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సవాలు మాత్రం ఉత్పత్తి చేయడానికి అధిక వ్యయం. అందువల్ల దీన్ని వినియోగించడానికి చాలా మంది వెనకాడుతున్నారు. పెద్ద సంస్థలు ఒక పక్క హైడ్రోజన్ ఎనర్జీని ప్రోడక్షన్ చేస్తున్నా ఉత్పత్తి వ్యయం తగ్గించేందుకు రకరకాల పరిశోధనలపై దృష్టి పెట్టాయి. ఎలక్ట్రాలసిస్ ప్రక్రియను సులభతరం చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నాయి. ఈ తరహా పరిశోధనలపై ఆసక్తి ఉన్నవారు ఇందులో ఉన్నత స్థాయిలో రాణించే అవకాశాలు మెండుగా ఉన్నాయి.ఇంజినీరింగ్, టెక్నికల్ విద్యార్హతలు ఉన్నవారు హైడ్రోజన్ ప్రొడక్షన్ ఇంజినీర్లు, సేఫ్టీ ఇంజినీర్, ప్రాజెక్ట్ మేనేజర్, రెన్యువబుల్ ఎనర్జీ కన్సల్టెంట్స్, ఎలక్ట్రోలైజర్ స్పెషలిస్ట్, ప్రాసెస్ ఇంజినీర్, బిజినెస్ డెవలప్‌మెంట్ స్పెషలిస్టుగా స్థిరపడొచ్చు. ఉత్పత్తి పరంగా కార్యకలాపాల్లో నిర్వహణ సిబ్బంది, రవాణా ఏర్పాట్ల పర్యవేక్షణకు పెద్ద సంఖ్యలో మ్యాన్?పవర్? అవసరం పడనుంది.

ఏ కోర్సులు చేస్తే మేలు? : కెమికల్, ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజినీరింగ్‌లో సబ్జెక్టు పరంగా బలంగా ఉన్నవారికి వేర్వేరు డిపార్ట్?మెంట్‌లలో అవకాశం కల్పిస్తున్నారు. ప్రాథమికంగా ఈ బ్రాంచీల్లో ఇంజినీరింగ్ చేసి హైడ్రోజన్ ఎనర్జీ రంగంలోకి ప్రవేశించేందుకు అదనపు అర్హతలను కూడా కావాలనుకుంటున్న వారికి సర్టిఫికెట్, పీజీ డిప్లొమా కోర్సులు వివిధ ప్లాట్‌ఫాంలలో అందుబాటులో ఉన్నాయి.ఐఐటీ ముంబయి : హైడ్రోజన్ ఎనర్జీలో కీలకమైన ఉత్పత్తి, రవాణా, భద్రత, నిల్వ, అనే నాలుగు విభాగాలపై అవగాహన కల్పించేలా నేషనల్ ప్రోగ్రామ్ ఆన్ టెక్నాలజీ ఎన్‌హ్యాన్స్‌మెంట్ లెర్నింగ్ (ఎన్‌పీటీఈఎల్) ఆధ్వర్యంలో స్వయం వేదికగా ఐఐటీ ముంబయి సంస్థ ఆన్‌లైన్ కోర్సును తెచ్చింది మరికొన్ని ఐఐటీల్లోనూ ఈ తరహా కోర్సులు చేసే అవకాశం ఉంది.

ఐఐటీ చెన్నై : పెట్రోలియం ఇంజినీరింగ్ అండ్ హైడ్రోజన్ ఎనర్జీలో పీజీ డిప్లొమా కోర్సును ఐఐటీ చెన్నై అందిస్తోంది.కావాల్సిన నైపుణ్యాలు : గ్రీన్ హైడ్రోజన్ ఎనర్జీ రంగంలో మంచి అవకాశాలను అందుకోవాలంటే ఎలక్ట్రాలసిస్ ప్రక్రియ సహా కెమికల్, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో ఏదైనా ఒకదానిలో మంచి పట్టు ఉండాలి. దీనితో పాటు సాలిడ్ ఆక్సైడ్ ఎలక్ట్రోలైజర్ సెల్ టెక్నాలజీ, ప్రోటాన్ ఎక్స్ఛేంజ్ మెంబరేన్స్, ఆల్కలైన్ నేర్చుకోవాలి.

హైడ్రోజన్ కంప్రెషన్, నిల్వ, రవాణా,హైడ్రోజన్ ఎనర్జీని ప్రోడక్షన్ చేస్తున్నా ఉత్పత్తి వ్యయం తగ్గించేందుకు రకరకాల పరిశోధనలపై దృష్టి పెట్టాయి. ఎలక్ట్రాలసిస్ ప్రక్రియను సులభతరం చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నాయి. ఈ తరహా ఇంధన సెల్ టెక్నాలజీపై స్కిల్స్ కావాలి.హైడ్రోజన్ ప్లాంట్లు, పైప్ లైన్లు, రీఫ్యూయలింగ్ స్టేషన్లను డిజైనింగ్ చేయగల కెపాసిటీ పెంచుకోవాలి. హైడ్రోజన్ లీకేజీని నివారించేందుకు మెటీరియల్ సైన్సెస్‌పై అడ్వాన్స్?గా అవగాహన ఉండాలి.క్యాడ్ (సీఏడీ) వినియోగం సిమ్యులేషన్ టూల్స్, ప్రాసెస్ ఆటోమేషన్ టెక్నాలజీ నేర్చుకుని ఉండాలి.

“ప్రభుత్వం గ్రీన్ హైడ్రోజన్ ఎనర్జీ రంగంపై దశలవారీగా మరో ఐదేళ్లలో భారీ ఎత్తున 8 లక్షల కోట్ల పెట్టుబడులు పెడుతోంది. 2030 నాటికి ఏడాదికి 50 లు. టెక్నాలజీ కోర్సులతో పాటు రిసెర్చ్?పై ఆసక్తి ఉన్న యువతను ఈ రంగంలోని సంస్థలు ప్రోత్సహిస్తున్నాయి. హైడ్రోజన్ ఎనర్జీ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సవాలు మాత్రం ఉత్పత్తి చేయడానికి అధిక వ్యయం. అందువల్ల దీన్ని వినియోగించడానికి చాలా మంది వెనకాడుతున్నారు. పెద్ద సంస్థలు ఒక పక్క హైడ్రోజన్ ఎనర్జీని ప్రోడక్షన్ చేస్తున్నా ఉత్పత్తి వ్యయం తగ్గించేందుకు రకరకాల పరిశోధనలపై దృష్టి పెట్టాయి. ఎలక్ట్రాలసిస్ ప్రక్రియను సులభతరం చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నాయి. ఈ తరహా పరిశోధనలపై ఆసక్తి ఉన్నవారు ఇందులో ఉన్నత స్థాయిలో రాణించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇంజినీరింగ్, టెక్నికల్ విద్యార్హతలు ఉన్నవారు హైడ్రోజన్ ప్రొడక్షన్ ఇంజినీర్లు, సేఫ్టీ ఇంజినీర్, ప్రాజెక్ట్ మేనేజర్, రెన్యువబుల్ ఎనర్జీ కన్సల్టెంట్స్, ఎలక్ట్రోక్షల మెట్రిక్ టన్నుల హైడ్రోజన్ ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్నందున దాదాపు ఊహించని స్థాయిలో 6 లక్షల ఉద్యోగాలు రానున్నాయి. శిలాజ ఇంధనానికి ప్రత్యామ్నాయంగా హైడ్రోజన్ ఎనర్జీకి క్రమాంగా డిమాండ్ పెరుగుతోంది. అందువల్ల ఈ రంగంలోకి ప్రవేశించే యువత భవిష్యత్తుకు ఆర్థిక మాంద్యాలు ఏ మాత్రం అడ్డురావు” – యస్.వి. సురేష్, సంపాదకులు, ఉద్యోగ సోపానం

# తిరుమల - మాడ వీధి అంటే ఏంటి?





వేదాల ప్రతిరూపంగా వెలసిన పవిత్ర ప్రదక్షిణ మార్గాల పూర్తి వివరాలు!?

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుడు వెలసిన తిరుమల భూలోక వైకుంఠంగా ఖ్యాతి చెందింది. శ్రీనివాసుడు అర్చావతారంగా వెలసి ఉన్న గర్భాలయాన్ని ఆనంద నిలయం అని అంటారు. శ్రీనివాసుని ఆలయం చుట్టూతా ఉన్న నాలుగు వీధులను పవిత్ర మాడ వీధులని అంటారు. శ్రీవారికి ప్రతిరోజూ జరిగే ఉంజల్ సేవ, బ్రహ్మోత్సవాలు మొదలుకుని ఇతర సేవల్లో మలయప్పస్వామి తన ఉభయ దేవేరులతో కలిసి ఈ మాడ వీధుల్లోనే ఊరేగుతాడు. పరమ పవిత్రమైన ఈ మాడ వీధుల్లో భక్తులు మొదలుకుని, అర్చకులతో సహా ఎవరూ పాదరక్షలు ధరించరు. ఇది ఆలయ సంప్రదాయం. అసలు ఇంతకూ ఈ మాడ వీధులకు అంతటి పవిత్రత ఎలా వచ్చింది? మాడ వీధుల చరిత్ర ఏమిటో ఈ కథనంలో తెలుసుకుందాం.

### మాడ వీధులనే పేరు ఇలా వచ్చింది?

తమిళంలో ఆలయానికి చుట్టూ అర్చకులు నివసించే ఇళ్లు ఉన్న వీధులను పవిత్రంగా భావించి 'మాడాం' అని పిలుస్తారు. ద్రవిడ సంప్రదాయం అధికంగా ఉన్న తిరుమలలో ఈ 'మాడాం' అనే పదం కాలక్రమేణా మాడవీధులుగా మారింది.

### మాడ వీధుల చరిత్ర

ఒకప్పుడు ఆలయం చుట్టూ స్వామి వారు వాహనంలో ఊరేగటానికి గాను సరియైన వీధులుండేవి కావు. అంచేత బ్రహ్మోత్సవాల సమయంలో ధ్వజారోహణ ఇక్కడ చేసినా మిగతా కార్యక్రమాలు, ఊరేగింపులు తిరుచానూరులో జరిపేవారు. భగవద్ శ్రీ రామానుజుల వారు దేవాలయం చుట్టూ వీధులను ఏర్పరచి స్వామి వారు ఆ వీధుల్లో ఊరేగేందుకు తగిన ఏర్పాట్లు చేశారు. తదనంతరం తితిదే మాస్టర్ ప్లాన్?లో భాగంగా వీధుల్ని మరింత వెడల్పు చేసి సుందరంగా తీర్చిదిద్దారు. ఇవే ప్రస్తుతం మనం తిరుమల ఆలయం చుట్టూ చూస్తున్న పవిత్ర మాడ వీధులు.

### వేదాలే వీధులుగా

తిరుమల ఆలయం చుట్టూ ఉన్న నాలుగు మాడ వీధులను నాలుగు వేదాలకు ప్రతీకలుగా భావిస్తారు. హిందూ సంప్రదాయం ప్రకారం వేదాలు ఎంత పవిత్రమో ఈ మాడ వీధులు కూడా అంతే పవిత్రం. నాలుగు మాడ వీధుల గురించి వివరంగా తెలుసుకుందాం.

### తూర్పు మాడ వీధి

శ్రీవారి ఆలయానికి ఎదురుగా ఉన్నదే తూర్పు మాడ వీధి. శ్రీవారి ఆలయం ముందు నుంచి పుష్కరిణి వరకుండే వీధిని తూర్పు మాడ వీధి అంటారు. ఒకప్పుడు పుష్కరిణి గట్టు పైన కూడా ఇళ్లుండేవి. ఈ వీధిలోనే శ్రీవారి కొయ్య రథం ఉండేది. శ్రీవారి ఆలయానికి ఎదురుగా ఉండే వీధిని సన్నిధి వీధి అంటారు. ఒకప్పుడు సన్నిధి వీధి, వేయికాళ్ల మండపం ఉండేవి. సన్నిధి వీధికి ఇరు ప్రక్కలా అంగళ్లు ఉండేవి. ఈ వీధికి ప్రారంభంలో గొల్ల మండపం, చివరలో బేడి ఆంజనేయస్వామి గుడి ఉండేవి. క్రీ.శ. 1464 నాటి శాసనం ప్రకారం ఎర్రకంప దేవకుమారుడు సాళువ మల్లయ్య దేవ మహారాయ వెయ్యి కాళ్ల మండపం కట్టించారు. ఆలయ విస్తరణలో టీటీడీ వారి మాస్టర్ ప్లాన్?లో భాగంగా కళా నైపుణ్యం గల చారిత్రాత్మక కట్టడం వెయ్యి కాళ్ల మండపం తొలగించడం జరిగింది.

### దక్షిణ మాడ వీధి

శ్రీవారి ఆలయానికి కుడివైపు ఉన్నదే దక్షిణ మాడ వీధి. ఈ వీధిలోనే తిరుమల నంబి గుడి ఉంది. దీని పక్కనే ప్రస్తుతం వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నుంచి శ్రీవారి ఆలయానికి చేరే వంతెన ఉంది. ఈ వంతెన కిందే ఒకప్పుడు గుర్రాల పాక ఉండేదట. శ్రీవారి దర్శనార్థం కొండకు వచ్చిన రాజుల గుర్రాలను అక్కడ కట్టివేసేవారట! ఈ వీధి మొదట్లో అంటే సరిగ్గా శ్రీవారి ఆలయానికి ఆగ్నేయంలో 'ఊంజల్ మండపం' ఉంది. ఇది వరకు శ్రీవారికి ఊంజల్ సేవ, సహస్ర దీపాలంకరణ సేవ ఈ మండపంలోనే జరిగేవి. ప్రతిరోజూ సాయంత్రం శ్రీనివాసుడు తన ప్రియ సఖులతో ఈ మండపంలోనే ఊయల ఊగుతూ భక్తులకు కనువిందు చేసేవాడు. ప్రస్తుతం ఈ ఉంజల్ మండపాన్ని ఆలయం ముందున్న విశాల ప్రాంగణంలోకి మార్చటం జరిగింది. తిరుమల నంబి గుడి తర్వాత 'ఉగ్రాణం' అనగా శ్రీవారి ప్రసాదాలు తయారీకి అవసరమైన సరుకులు నిల్వ ఉంచే ప్రదేశం ఉంది.

### పడమర మాడ వీధి

శ్రీవారి ఆలయానికి వెనక వైపున ఉన్నదే పడమరమాడ వీధి. ఈ పడమర మాడ వీధిలోనే ఒకప్పుడు ఎన్నో మఠాలు, సత్రాలు ఉండేవి. ప్రస్తుతం తిరుమల చిన జీయర్ స్వామి మఠం, కర్ణాటక కల్యాణ మండపం, వసంత మండపం ఉన్నాయి. పడమర మాడ వీధి ప్రారంభంలోనే అనంతాళ్వారు తోట ఉంది.

### ఉత్తరమాడ వీధి

శ్రీవారి ఆలయానికి ఎడమ వైపు ఉన్నదే ఉత్తరమాడ వీధి. ఇక్కడే శ్రీవారి పుష్కరిణికి పడమటి వైపున పాత పుష్కరిణి ఉండేది. విజయనగర రాజుల పాలన కాలంలో అచ్యుతరాయలు 16వ శతాబ్దంలో ఈ పుష్కరిణిని మళ్లీ తవ్వించి 'అచ్యుతరాయ కోనేరు' అని పేరు మార్చాడని చెబుతారు. కొందరు ఆ పేరుతో మరో కోనేరు తవ్వించాడంటారు. ఏది ఏమైనా ఇది శ్రీవారి పుష్కరిణి గానే ప్రసిద్ధి గాంచింది. ఉత్తరమాడ వీధిలో ఉత్తరాది వారి మఠం, తిరుమల నంబి తోళప్ప కైంకర్య నిలయం, అహోబిల మఠం శ్రీ వైఖానస అర్చక నిలయం ఈ వీధిలోనే ఉన్నాయి. స్వామి పుష్కరిణి ఈ వీధిలోనే ఉంది. శ్రీవారి ఆలయానికి ఉత్తర దిశలో వరాహ స్వామి ఆలయం ఉంది. శ్రీవారి దర్శనానికి వెళ్లే

# జెర్సీ రంగు మారినప్పటికీ జోరు తగ్గని కోహ్లీ



సాధారణంగా తమ సంప్రదాయ ఎరుపు రంగు జెర్సీలో అద్భుతాలు చేసే విరాట్ కోహ్లీ, ఆకుపచ్చ జెర్సీలో కూడా మంచి రికార్డులనే నమోదు చేశాడు. ఇప్పటివరకు గ్రీన్ జెర్సీలో 15 ఇన్నింగ్స్‌లు ఆడిన కింగ్ కోహ్లీ 142 స్ట్రైక్ రేట్‌తో ఏకంగా 522 పరుగులు సాధించాడు. ఇందులో ఐదు అర్ధ శతకాలు, ఒక అద్భుతమైన శతకం కూడా ఉన్నాయి. ఈ జెర్సీలో బరిలోకి దిగినప్పుడు అతడు ఏకంగా 32 ఫోర్లు, 24 సిక్సర్లు బాది అభిమానులను అలరించాడు. జట్టు జెర్సీ రంగు మారినప్పటికీ తన బ్యాటింగ్ జోరు తగ్గలేదని కోహ్లీ నిరూపించాడు.గ్రీన్ జెర్సీలో విరాట్ కోహ్లీ కెరీర్‌లోనే అత్యుత్తమ ఇన్నింగ్స్ 2016లో నమోదైంది. ఆ సీజన్‌లో రికార్డు స్థాయిలో 973 పరుగులు చేసి అద్భుతమైన ఫామ్‌లో ఉన్న కోహ్లీ.. గుజరాత్ లయన్స్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. తోటి ఆటగాడు ఏబీ డివిలియర్స్ తో కలిసి ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించాడు. కేవలం 55 బంతుల్లోనే 198 స్ట్రైక్ రేట్‌తో ఏకంగా 109 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. కోహ్లీ ఆడిన ఆ చారిత్రాత్మక ఇన్నింగ్స్ వల్ల ఆ మ్యాచ్‌లో ఆర్సీబీ 144 పరుగుల భారీ తేడాతో ఘనవిజయం సాధించింది. గ్రీన్ జెర్సీలో ఆర్సీబీకి లభించిన అతిపెద్ద విజయం ఇదే కావడం విశేషం.2013 నుంచి 2019 వరకు ఆకుపచ్చ జెర్సీలో అదరగొట్టిన కోహ్లీ, ఆ తర్వాత కొన్నేళ్ల పాటు కాస్త ఇబ్బంది పడ్డాడు. ముఖ్యంగా 2021 నుంచి 2024 మధ్య కాలంలో కోల్‌కతా, హైదరాబాద్, రాజస్థాన్ జట్లపై వరుసగా 5, 0, 0, 18 పరుగులు మాత్రమే చేసి నిరాశపరిచాడు. ఈ నాలుగు మ్యాచ్‌లలో పరుగులు రాబట్టడంలో తీవ్రంగా తడబడ్డాడు.అయితే, 2025 సీజన్‌లో జైపూర్ వేదికగా రాజస్థాన్ రాయల్స్ పై మ్యాచ్ విన్నింగ్ అర్ధ శతకం సాధించి మళ్లీ తన లయ అందుకున్నాడు. తాజాగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా రెండు అద్భుతమైన షాట్లతో మంచి టచ్‌లో కనిపించినప్పటికీ.. 19 పరుగుల వద్ద లుంగీ ఎంగిడి బౌలింగ్‌లో పెవిలియన్ చేరాడు.ఈ ఏడాది ఐపీఎల్ సీజన్‌లో విరాట్ కోహ్లీ ప్రయాణం ఆసక్తికరంగా సాగుతోంది. టోర్నీలో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాళ్ల జాబితాలో కొనసాగుతున్న కోహ్లీ.. ఈసారి తన స్ట్రైక్ రేట్‌ను మెరుగుపరుచుకోవడంపై ప్రత్యేక దృష్టి పెట్టాడు. ఇప్పటివరకు ఆడిన ఆరు మ్యాచ్‌లలో 158 స్ట్రైక్ రేట్‌తో 246 పరుగులు సాధించాడు. ఇందులో రెండు అర్ధ శతకాలు కూడా ఉన్నాయి. అయితే, జట్టు కోసం వేగంగా పరుగులు సాధించే క్రమంలో విరాట్ తరచూ 20 లేదా 30 పరుగుల వ్యవధిలోనే తన వికెట్ కోల్పోతుండటం గమనార్హం.

# చరిత్ర సృష్టించిన టిమ్ డేవిడ్..



ఢిల్లీ క్యాపిటల్స్‌తో సొంత వేదిక బెంగళూరులో జరుగుతున్న ఐపీఎల్ లీగ్ మ్యాచులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బ్యాటర్లు రాణించారు. కఠినమైన పిచ్ కండీషన్‌లో ఆర్సీబీ బ్యాటర్లు 180 పరుగులు చేసి ప్రత్యర్థి జట్టుకు మోస్తరు టార్గెట్ ఇచ్చారు. చిన్నస్వామి స్టేడియంలో బెంగళూరు జట్టు గత 6 మ్యాచ్‌లలో ఒక్కటి కూడా ఓడలేదు. తాజా మ్యాచులో బెంగళూరు ఆటగాళ్ళు ఢిల్లీ క్యాపిటల్స్ బౌలింగ్‌ను సమర్థంగా ఎదుర్కోలేకపోయారు. స్టార్ బ్యాటర్ టిమ్ డేవిడ్ కేవలం 26 పరుగులు చేశాడు. అయితే ఒక చారిత్రాత్మక రికార్డు తన ఖాతాలో వేసుకున్నాడు. మరోవైపు, ఫిల్ సాల్ట్ ఒక బలమైన అర్ధ సెంచరీ సాధించాడు, కానీ రన్ మేషిన్ విరాట్ కోహ్లీ ఫ్లాప్ అయ్యాడు.టిమ్ డేవిడ్ ఈ మ్యాచ్‌లో 17 బంతులు ఆడి 26 పరుగులు మాత్రమే చేశాడు. తన ఫ్రూా కెరీర్‌లో 1000 పరుగులు పూర్తి చేసుకున్నాడు. బంతుల పరంగా టిమ్ డేవిడ్ ఐపీఎల్ లో అత్యంత వేగంగా వెయ్యి పరుగులు చేసిన 2వ బ్యాటర్‌గా నిలిచాడు. డేవిడ్ 560 బంతుల్లో 1000 పరుగులు పూర్తి చేశాడు. ఆర్సీబీ బ్యాటర్ కంటే ముందు 545 బంతుల్లో వెయ్యి పరుగులు ఆండ్రీ రస్సెల్ ఉన్నాడు. ట్రావిస్ హెడ్ 575 బంతుల్లోనే వెయ్యి పరుగులు చేయగా.. ఫిల్ సాల్ట్ సైతం 575 బంతుల్లో, హెన్రిచ్ క్లాసెన్ 594 బంతుల్లో 1000 రన్స్ సాధించి టాప్ 5 లో నిలిచారు. ఓపెనర్ ఫిల్ సాల్ట్ విధ్వంసం సృష్టించాడు. 38 బంతుల్లో 63 పరుగులతో అర్ధ సెంచరీ సాధించాడు. విరాట్ కోహ్లీ, దేవదత్ పడిక్కల్ కేవలం 19 పరుగులు, 18 పరుగులు చేసి అవుట్ అయ్యారు. ఫామ్‌లో ఉన్న కెప్టెన్ రజత్ పాటిదార్ కూడా త్వరగా ఔటయ్యాడు. కెప్టెన్ పాటిదార్ కేవలం 8 పరుగులు మాత్రమే చేశాడు. ఒకానొక స్టేజీలో బెంగళూరు 13 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 132 పరుగులతో ఉంది. భారీ స్కోరు ఖాయమని భావిస్తున్న సమయంలో ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లు విజృంభించారు. ఢిల్లీ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో చివరి 7 ఓవర్లలో బెంగళూరు జట్టు కేవలం 45 పరుగులు మాత్రమే చేయగలిగింది. అదే సమయంలో 4 వికెట్లు కూడా కోల్పోవడంతో బెంగళూరు జట్టు 200 పరుగులు మార్క్ దాటలేకపోయింది. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లు కెప్టెన్ అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, లుంగి ఎంగిడి తలో 2 వికెట్లు తీశారు. ముఖేష్ కుమార్ ఒక వికెట్ పడగొట్టాడు.

# అభిషేక్ శర్మ విశ్వరూపం..



ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ యువ సంచలనం అభిషేక్ శర్మ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. చెన్నై సూపర్ కింగ్స్ తో జరుగుతున్న 27 మ్యాచ్‌లో పరుగుల సునామీ సృష్టించాడు. ప్రత్యర్థి బౌలర్లను ఊచకోత కోస్తూ కేవలం 15 బంతుల్లోనే అద్భుతమైన అర్ధ శతకం సాధించి, ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీల జాబితాలో చోటు దక్కించుకున్నాడు. ఇందులో 5 ఫోర్లు, 4 సిక్స్‌లు ఉన్నాయి. సొంతగడ్డపై హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో జరుగుతున్న మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లకు అభిషేక్ శర్మ చుక్కలు చూపించాడు. ఇన్నింగ్స్ ఆరంభం నుంచే ఎడాపెడా బౌండరీలు, భారీ సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. ఏ బౌలర్ వేసినా బంతిని మైదానం వెలుపలికి పంపడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఈ క్రమంలో కేవలం 15 బంతుల్లోనే తన అర్ధ శతకాన్ని పూర్తి చేసి అందరినీ విస్మయానికి గురిచేశాడు. అతని విధ్వంసకర ఇన్నింగ్స్ తో పవర్ ప్లే లోనే సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు భారీ స్కోరు దిశగా దూసుకెళ్లింది. బంతిని ఎదుర్కొన్న ప్రతిసారీ ఎంతో ఆత్మవిశ్వాసంతో కనిపించిన ఈ యువ ఎడమచేతి వాటం బ్యాటర్.. మైదానం నలుమూలలా అద్భుతమైన షాట్లు ఆడాడు.చెన్నై సూపర్ కింగ్స్ ఎంత పకడ్బందీ ప్రణాళికలతో బరిలోకి దిగినా, అభిషేక్ తుఫాను ముందు ఆ వ్యూహాలేవీ పనిచేయలేదు. స్పిన్నర్లు, పేసర్లు అనే తేడా లేకుండా అందరినీ దారుణంగా శిక్షించాడు. బంతి పడటమే ఆలస్యం అన్నట్లుగా కళ్లు చెదిరే కట్ షాట్లు, కవర్ డ్రైవ్ లు, భారీ సిక్సర్లతో మైదానాన్ని హోరెత్తించాడు. అతని బ్యాటింగ్ దాటికి ఫీల్డింగ్ ఎక్కడ పెట్టాలో అర్థం కాక చెన్నై నాయకత్వం తలపట్టుకుంది. ప్రతి బంతినీ బౌండరీ లైన్ దాటించాలనే కసితో ఆడిన అభిషేక్, క్రీడాభిమానులకు అసలు సిసలైన టీట్వంటీ వినోదాన్ని పంచాడు. ఒక దశలో ప్రత్యర్థి బౌలర్లు బంతిని వేయడానికి సైతం భయపడేలా అతని ఆధిపత్యం కొనసాగింది. 15 బంతుల్లోనే యాభై పరుగుల మార్కును అందుకోవడం ద్వారా ఐపీఎల్ లీగ్ చరిత్రలో అత్యంత వేగంగా ఈ ఘనత సాధించిన ఆటగాళ్ల సరసన అభిషేక్ సగర్వంగా నిలిచాడు. ఈ యువ ఆటగాడి అద్భుత ప్రదర్శనతో హైదరాబాద్ అభిమానులు ఆనందంలో మునిగిపోయారు. గ్యాలరీల్లో కూర్చున్న ప్రేక్షకులు అతని ప్రతి షాట్‌ను ఉత్సాహంగా ఆస్వాదిస్తూ కేరింతలు కొట్టారు. ఒకవైపు పిచ్ బ్యాటింగ్‌కు పూర్తిగా సహకరిస్తున్నా, విపరీతమైన ఒత్తిడి ఉండే ఇలాంటి పెద్ద మ్యాచ్‌లో ఎలాంటి బెరుకూ లేకుండా ఇంతటి విధ్వంసం సృష్టించడం అతని అపారమైన ప్రతిభకు అద్దం పడుతోంది. రాబోయే మ్యాచ్‌లలో కూడా ఇదే ఫామ్ కొనసాగిస్తే సన్‌రైజర్స్ జట్టుకు టైటిల్ దక్కడం ఖాయమని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ ఇన్నింగ్స్ తో టోర్నీలోనే అత్యంత ప్రమాదకరమైన బ్యాటర్‌గా అభిషేక్ తన పేరును సువర్ణాక్షరాలతో లిఖించుకున్నాడు.

# ధోనీ అభిమానులకు శుభవార్త

టీమిండియా మాజీ కెప్టెన్, సీఎస్కే దిగ్గజం మహేంద్ర సింగ్ ధోనీ అభిమానులకు ఓ శుభవార్త అందింది. ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభం నుంచి గాయం కారణంగా మైదానానికి దూరంగా ఉన్న ఎంఎస్ ధోనీ.. శనివారం సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో జరగబోయే మ్యాచ్ కోసం జట్టు సభ్యులతో కలిసి హైదరాబాద్ చేరుకున్నాడు. సీఎస్కే తన అధికారిక ఎక్స్ హ్యాండిల్‌లో ఎంఎస్ ధోనీ టీమ్ బస్సులో ప్రయాణిస్తున్న వీడియోను పోస్ట్ చేయడంతో ఈ రాత్రి మ్యాచ్‌లో 'తలా' బరిలోకి దిగుతాడా లేదా అనే ఉత్కంఠ నెలకొంది.చీలమండ గాయం కారణంగా ఎంఎస్ ధోనీ ఈ సీజన్లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ఎంఎస్ ధోనీ కోలుకోవడానికి కనీసం రెండు వారాల సమయం పడుతుందని గతంలో ఫ్రాంచైజీ పేర్కొంది. ప్రస్తుతం ఆ గడువు ముగియడం, జట్టుతో కలిసి ఆయన హైదరాబాద్‌కు ప్రయాణించడంతో అభిమానుల్లో ఆశలు చిగురించాయి. అయితే మైదానంలో ధోనీ ప్రాక్టీస్ సెషన్లను గమనిస్తే ఆయన ఇంకా పూర్తి స్థాయిలో ఫిట్‌నెస్ సాధించలేదని తెలుస్తోంది.తాజా సమాచారం ప్రకారం.. ఎంఎస్ ధోనీ నెట్స్‌లో కేవలం లైట్ ప్రాక్టీస్ మాత్రమే చేస్తున్నాడు. ధోనీ ఇంకా పూర్తి బలంతో బ్యాటింగ్ చేయడం లేదని.. కేవలం త్రో-డౌన్లను మాత్రమే ఎదుర్కొంటున్నాడని తెలుస్తోంది. అలాగే కీపింగ్ ప్రాక్టీస్ కూడా ఇంకా మొదలుపెట్టలేదని సమాచారం. గత మ్యాచ్‌లకు జట్టుతో ప్రయాణించని ధోనీ.. ఈ సారి హైదరాబాద్‌కు రావడం సానుకూల అంశమే అయినప్పటికీ.. ఆయన నేరుగా తుది జట్టులోకి వస్తాడా అన్నది సందిగ్ధంగానే ఉంది.ఐపీఎల్ చరిత్రలో 278 మ్యాచ్‌లు ఆడి 5,439 పరుగులతో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో ఆరో స్థానంలో ఉన్న ఎంఎస్ ధోనీ.. సీఎస్కేకు వెన్నెముక వంటి వాడు. ప్రస్తుతం 5 మ్యాచ్‌ల్లో రెండు విజయాలతో ఉన్న సన్‌రైజర్స్ హైదరాబాద్.. తమ సొంత మైదానంలో గెలవాలని పట్టుదలతో ఉంది. మరోవైపు వరుస విజయాల జోరు మీదున్న చెన్నై.. ధోనీ రాకతో మరింత ఉత్సాహంగా ఉంది. మరి 44 ఏళ్ల ఈ గ్రేట్ ఫినిషర్ ఉప్పల్ స్టేడియంలో మెరుపులు మెరిపిస్తారో లేదో మరికొద్ది గంటల్లో తేలిపోనుంది.

# ఐసీయూలో చేరిన షాపూర్ జాద్రాన్



ఆఫ్ఘనిస్తాన్ క్రికెటర్ షాపూర్ జద్రాన్ తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరాడు ప్రస్తుతం ఈ ఫాస్ట్ బౌలర్ ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. అతడి పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోంది. పాకిస్తాన్ క్రికెటర్ ఉమర్ అక్మల్ ఆసుపత్రిలో షాపూర్ జద్రాన్ ఉన్న కొన్ని ఫోటోలను షేర్ చేసి, అతడు త్వరగా కోలుకోవాలని ప్రార్థించాడు. తాను జద్రాన్ సోదరుడితో మాట్లాడానని, అతడి ఆరోగ్యం గురించి తెలుసుకుని చాలా బాధపడ్డానని షాహిద్ అఫ్రిది పేర్కొన్నాడు. 38 ఏళ్ల షాపూర్ జద్రాన్ ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. దాంతో అతడ్ని ఇంటెన్సివ్ కేర్ యూనిట్ లో చేర్చి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆఫ్ఘాన్ క్రికెటర్ డాక్టర్ల పర్యవేక్షణలో ఉన్నాడు. పాకిస్తాన్ మాజీ క్రికెటర్ ఉమర్ అక్మల్ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఎక్స్‌లో షాపూర్ జద్రాన్ ఫోటోలను షేర్ చేశాడు. ఇది చూసిన ఆఫ్ఘాన్ క్రికెటర్ ఫ్యాన్స్ ఆందోళన చెందుతున్నారు. అతడె త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నారు. ఉమర్ అక్మల్ ఎక్స్ ఖాతాలో షాపూర్ జద్రాన్ ఫోటోను షేర్ చేస్తూ భావోద్వేగానికి లోనయ్యాడు. షాపూర్ జద్రాన్ సోదరుడు నాకు స్నేహితుడు లాంటివాడు. క్రికెటర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానని' పోస్ట్ చేశాడు. షాహిద్ అఫ్రిది కూడా షాపూర్ జద్రాన్ త్వరగా కోలుకోవాలని ప్రార్థించాడు. ఫోన్‌లో జద్రాన్ సోదరుడితో మాట్లాడానని అఫ్రిద్ తెలిపాడు. ఆ కుటుంబానికి తమ మద్దతు ఉంటుందన్నాడు. 'షాపూర్ జద్రాన్ సోదరుడితో ఫోన్‌లో మాట్లాడాను. ఆఫ్ఘాన్ బౌలర్ పరిస్థితి గురించి విని చాలా బాధపడ్డాను. అతడు ఎల్లప్పుడూ మైదానంలో పోరాడే యోధుడు. ఈ కష్టాన్ని కూడా పోరాడి గెలుస్తారని నాకు నమ్మకం ఉంది. మీరు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను' అని అఫ్రిద్ తన పోస్టులో రాసుకొచ్చాడు. నివేదికల ప్రకారం, జద్రాన్‌కు తెల్ల రక్త కణాలు ఒక్కసారిగా తగ్గిపోయాయి. దాంతో అతడి పరిస్థితి విషమంగా ఉంది. పరీక్షించిన డాక్టర్లు అతడ్ని ఐసీయూలోకి షిఫ్ట్ చేసి చికిత్స అందిస్తున్నారు. షాపూర్ జద్రాన్ ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన ఫాస్ట్ బౌలర్. తన కెరీర్‌లో చాలా మంది దిగ్గజ బ్యాటర్లను అవుట్ చేశాడు. ప్రపంచంలోని ప్రతి పెద్ద జట్టుపై అతడు మ్యాచ్‌లు ఆడాడు. 2009 నుండి 2019 మధ్య షాపూర్ జద్రాన్ 44 వన్డేలు, 36 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. జద్రాన్ వన్డేలలో 43 వికెట్లు పడగొట్టగా టీ20లలో 37 వికెట్లు తీశాడు. జద్రాన్ ఓవరాల్‌గా 83 టీ20 మ్యాచ్‌లలో 90 వికెట్లు పడగొట్టి సత్తాచాటాడు.

# సూర్య కెప్టెన్సీకి శ్రేయస్ అయ్యర్ ఎసరు..!



టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పేలవ ఫామ్‌తో సతమతమవుతున్నాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లోనూ సూర్యకుమార్ యాదవ్ తన వైఫల్యాన్ని కొనసాగిస్తున్నాడు. మరోవైపు పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నాడు. కెప్టెన్‌గా పంజాబ్ కింగ్స్‌ను ఓటమెరుగని జట్టుగా నడిపిస్తున్నాడు. ముంబై ఇండియన్స్ జట్టుపై కేవలం 35 బంతుల్లో 66 పరుగులు చేసి పంజాబ్ కింగ్స్ విజయంలో కీలక పాత్ర పోషించాడు.దాంతో సూర్యకుమార్ యాదవ్ టీ20 కెప్టెన్సీకి ప్రమాదం పొంచి ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయ్యర్ నిలకడైన ప్రదర్శన జాతీయ సెలక్షన్ కమిటీ దృష్టిని ఆకర్షించినట్లు తెలుస్తోంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భారత్‌ను సూర్య విజేతగా నిలబెట్టినా.. గతేడాదిగా అతను బ్యాటింగ్‌లో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాడు. తాజా ఐపీఎల్‌లో ఐదు మ్యాచ్‌ల్లో కేవలం 106 పరుగులు మాత్రమే చేసాడు. టీ20 ప్రపంచకప్‌లోనూ అమెరికాతో మినహా మిగిలిన అన్ని మ్యాచ్‌ల్లోనూ విఫలమయ్యాడు. ముఖ్యంగా న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్లో డకౌట్ అవ్వడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్ 2028తో పాటు తదుపరి రెండు టీ20 ప్రపంచకప్‌లను దృష్టిలో ఉంచుకొని బీసీసీఐ టీమ్‌ను సిద్ధం చేయాలనే ఆలోచనలో ఉంది. ఈ ప్రణాళికల్లో భాగంగా బ్యాటింగ్‌లో మెరుగైన ప్రదర్శన చేసే ఆటగాడినే కెప్టెన్‌గా కొనసాగించాలని సెలెక్షన్ కమిటీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. రాబోయే ఇంగ్లండ్, ఐర్లాండ్ సిరీస్‌ల తర్వాత సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీపై బీసీసీఐ పునరాలోచన చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి.శ్రేయస్ అయ్యర్ బ్యాటర్‌గానే కాకుండా.. విజయవంతమైన కెప్టెన్‌గా సత్తా చాటాడు. 2020లో ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఫైనల్‌కు నడిపించిన అతను, 2024లో కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు కప్ గెలిపించాడు. ప్రస్తుతం పంజాబ్ జట్టును అగ్రస్థానంలో నిలుపుతున్నాడు. హార్దిక్ పాండ్యా, శుభ్‌మన్ గిల్ వంటి ఇతర ఆటగాళ్ల కూడా తడబడుతుండటంతో భారత తదుపరి కెప్టెన్సీ బాధ్యతలు అందుకునే అవకాశం శ్రేయస్ అయ్యర్‌కు ఎక్కువగా ఉంది. సూర్య బ్యాటింగ్ ఫామ్ అందుకోకపోతే.. అయ్యర్ భారత టీ20 జట్టు పగ్గాలు అందుకోవడం ఖాయమని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## 'హాయ్ నాన్న' దర్శకుడితో విజయ్ దేవరకొండ కొత్త సినిమా..

### గ్లోబల్ టీమ్‌తో భారీ యాక్షన్ అడ్వెంచర్!




విజయ్ దేవరకొండ తన అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. తన తర్వాతి సినిమాను అధికారికంగా ప్రకటించారు. యువ దర్శకుడు శౌర్యువ్ దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కనుంది. ఈ విషయాన్ని విజయ్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా వెల్లడిస్తూ, ఓ ఆసక్తికరమైన పోస్టర్‌ను కూడా పంచుకున్నారు. ప్రపంచస్థాయి సాంకేతిక నిపుణులతో ఈ ప్రాజెక్ట్ రూపుదిద్దుకోనుండటంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి.

ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ తన పోస్టులో... "నా తర్వాతి చిత్రం చఎణ×ూష్త్రశీబతీఎబజ. ఈ భయపెట్టే సినిమాను రూపొందించే ధైర్యమైన బాధ్యతను తీసుకున్న బృందాన్ని పరిచయం చేస్తున్నాను. శౌర్యువ్ అద్భుతమైన ఆలోచనలకు, హృదయానికి తగ్గట్టుగా ఈ గ్లోబల్ టీమ్‌తో పనిచేస్తుండటం చాలా సంతోషంగా ఉంది. గర్జించండి మిత్రులారా. నా సర్వస్వాన్ని దీనికి ధారపోస్తాను" అంటూ అభిమానుల్లో ఉత్సాహం నింపారు. ఆయన పంచుకున్న పోస్టర్‌లో, నాలుగు కుక్కలను తీసుకుని నడుస్తుండగా, ఆయన వెనుక సాంకేతిక బృందం ఆయుధాలు పట్టుకుని కనిపించడం ఆసక్తి రేపుతోంది. ఈ చిత్రానికి ప్రపంచస్థాయి సాంకేతిక బృందం పనిచేస్తుండటం విశేషం. ప్రపంచంలోని అత్యుత్తమ సినిమాటోగ్రాఫర్లలో ఒకరైన అలెజాండ్రో మార్టినెజ్ కెమెరామెన్‌గా వ్యవహరించనున్నారు. మలయాళంలో 'హృదయం' చిత్రంతో సంచలనాలు సృష్టించిన హేషమ్ అబ్దుల్ వాహబ్ సంగీతం అందిస్తున్నారు. ఇక 'గాడ్స్ ఆఫ్ ఈజిప్ట్', 'బ్యాట్మన్ ఫరెవర్' వంటి హాలీవుడ్ చిత్రాలకు పనిచేసిన ప్రముఖ విజువల్ ఎఫెక్ట్స్ డైరెక్టర్ ఎరిక్ దర్స్ వీఎఫ్ఎక్స్ బాధ్యతలు చూసుకోనున్నారు. ప్రవీణ్ ఆంటోనీ ఎడిటర్‌గా, సురేష్ సెల్వరాజన్ ప్రొడక్షన్ డిజైనర్‌గా పనిచేయనున్నారు. వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ఈ చిత్రాన్ని నిర్మించనుంది. "ఈ కోపమంతా ఒకప్పుడు ప్రేమే" అనే ట్యాగ్‌లైన్ సినిమా కథపై క్యూరియాసిటీని పెంచుతోంది. ఇదిలా ఉంటే... విజయ్ దేవరకొండ పోస్టుపై నటి మృణాల్ ఠాకూర్ "లెట్స్ గో" అని కామెంట్ చేశారు. దీంతో ఈ సినిమాలో హీరోయిన్‌గా ఆమెనే నటిస్తున్నారా? అనే ఊహాగానాలు మొదలయ్యాయి. మొత్తం మీద ఈ అనౌన్స్‌మెంట్ సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చింది.

## 'మైసా' కోసం రష్మిక కఠోర శ్రమ..

### బ్యాంకాక్‌లో స్పెషల్ ట్రైనింగ్!

స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న తన రాబోయే యాక్షన్ థ్రిల్లర్ 'మైసా' కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ సినిమాలోని పాత్ర కోసం ఆమె థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో ప్రత్యేకంగా స్టంట్స్, మార్షల్ ఆర్ట్స్‌లో కఠోర శిక్షణ తీసుకుంటున్నారని చిత్ర యూనిట్ వర్గాలు వెల్లడించాయి. రోజుకు దాదాపు 8 గంటల పాటు అంతర్జాతీయ నిపుణుల పర్యవేక్షణలో ఈ ట్రైనింగ్ కొనసాగుతోంది. రవీంద్ర పుల్ల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో రష్మిక ఒక గిరిజన గోండు యువతి పాత్రలో కనిపించనున్నారు. శారీరకంగా దృఢంగా ఉండటంతో పాటు, భావోద్వేగాలను కూడా పండించాల్సిన పాత్ర ఇది. కథ విని ఎంతగానో ప్రభావితమైన రష్మిక, ఈ పాత్రకు పూర్తి న్యాయం చేసేందుకు శారీరకంగా, మానసికంగా సిద్ధమవుతున్నారు. ఇటీవల దర్శకుడు రవీంద్ర.. రష్మిక శిక్షణ ఫోటోలను పంచుకుంటూ, ఆమె పాత్రను "గాయాలతో రాసిన యుద్ధంలో ఒక ఆయుధం" అని అభివర్ణించారు. త్వరలోనే కేరళలో 16 రోజుల పాటు కీలకమైన యాక్షన్ షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఈ షెడ్యూల్ కోసమే రష్మిక బ్యాంకాక్‌లో ప్రత్యేక శిక్షణ పొందుతున్నారు. హ్యాండ్-టు-హ్యాండ్ ఫైట్స్, అధునాతన స్టంట్ టెక్నిక్స్ వంటివి నేర్చుకుంటున్నారు. అంతర్జాతీయ యాక్షన్ డైరెక్టర్ ఆండీ లాంగ్ ఈ చిత్రానికి స్టంట్స్ పర్యవేక్షిస్తున్నారు. రష్మికతో పాటు ఈశ్వరీ రావు, గురు సోమసుందరం, రావు రమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. శ్రేయాస్ పి కృష్ణ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, జేక్స్ బిజోయ్ సంగీతం సమకూరుస్తున్నారు. ఈ సినిమా భారతీయ సినిమాలో మహిళా ప్రధాన యాక్షన్ చిత్రాలకు కొత్త బెంచ్‌మార్క్ సెట్ చేస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.



## మే విరామంలో వారణాసి!



సూపర్ స్టార్ మహేష్ కథానాయకుడిగా రాజమౌళి దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా -వారణాసి- చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. షూటింగ్ మొదలైన నాటి నుంచి రాజమౌళి అండ్ కో నిర్విరామంగా పని చేస్తోంది. మధ్యలో చిన్న చిన్న విరామాలు తప్ప చిత్రీకరణకు లాంగ్ బ్రేక్ ఇంతవరకూ ఇవ్వలేదు. ప్రస్తుతం హైదరాబాద్ లో ఓ భారీ సెట్ లో ఓ పాట చిత్రీకరిస్తున్నారు. ఈ పాట కోసం నిర్మాతలు భారీగా ఖర్చు చేసి సెట్‌ను నిర్మించినట్లు తెలుస్తోంది. రాజమౌళి మార్క్ గ్రాండియర్ సాంగ్‌లో కనిపిస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఈ ప్రత్యేక గీతానికి ప్రముఖ కొరియోగ్రాఫర్స్ బాస్కో-మార్టిన్ నేతృత్వం వహిస్తున్నారు సౌత్ సినిమాల్లో తనదైన శైలిలో స్టెప్పులు సమకూర్చే బాస్కో ఈ పాటను ఎంతో వినూత్నంగా డిజైన్ చేస్తున్నట్లు సమాచారం. నటీనటుల ఎనర్జీ - బాస్కో కొరియోగ్రఫీ పాటను సినిమాకే హైలైట్‌గా మారుస్తుందని టాక్. హైదరాబాద్ షెడ్యూల్ ముగిసిన తర్వాత చిత్ర బృందం మే నెలలో షూటింగ్‌కు లాంగ్ బ్రేక్ ఇవ్వాలని నిర్ణయిం చుకుందని తెలిసింది. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటం సహా సాంకేతిక నిపుణులకు కొంత విశ్రాంతి అవస రమని భావించిన జక్కన్న సమ్మర్ బ్రేక్ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ విరామ సమయంలో రాజమౌళి తదుపరి షెడ్యూల్ ప్లానింగ్ , గ్రాఫిక్స్ పనులపై దృష్టి సారించే అవకాశం ఉంది. మే విరామం తర్వాత తిరిగి తదుపరి షెడ్యూల్ జూన్‌లో ప్రారంభం కానుంది. జూన్ నుండి చిత్ర యూనిట్ మళ్ళీ పూర్తి స్థాయిలో షూటింగ్‌లో నిమగ్నం అవుతుంది. అప్పటికి వాతావరణం కూడా అనుకూలంగా ఉంటుంది ఇకాబట్టి కీలకమైన అవుట్‌డోర్ సీన్లను చిత్రీకరించేందుకు దర్శకుడు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ లాంగ్ షెడ్యూల్‌తో సినిమాలోని ప్రధాన భాగాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలు స్తోంది. పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం కూడా తగ్గు ముఖం పట్టడంతో? విదేశాల్లో షూట్ చేయాల్సిన సన్నివేశాలకు సంబంధించి కూడా రాజమౌళి అండ్ కో నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుంది. సినిమాలో విదేశీ షెడ్యూల్స్ అత్యంత కీలకమైనవి. నెలల తరబడి షూట్ చేయాల్సిన సన్నివేశాలు కాబట్టి ప్లానింగ్ కూడా అంతే పక్కాగా ఉండాలి. అమెరికా-ఇజ్రాయెల్-ఇరాన్ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రణాళిక సిద్ధం చేయాలి. దీనికి సంబంధించి బ్యాకెండ్ లో మరో టీమ్ పని చేస్తుంది. భారీ బడ్జెట్ - భారీ తారాగణంతో రూపొందుతున్న చిత్రంపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. రాజమౌళి గత చిత్రాల మాదిరిగానే -వారణాసి- కూడా ఇండియన్ సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను సృష్టించడం ఖాయమని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు.

## భాగ్యశ్రీ బోర్సే..

### యూత్ పడి చస్తున్నారంటే!



గ్లామర్ ప్రపంచంలో కేవలం అందం మాత్రమే ఉంటే సరిపోదు.. ఆ అందానికి అభినయం తోడైనప్పుడే అసలైన గుర్తింపు లభిస్తుంది. ఈ సూత్రాన్ని అక్షరాలా నిజం చేస్తోంది యువ నటి భాగ్యశ్రీ బోర్సే. చారెడేసి కళ్లతో మంత్రముగ్ధులను చేసే చూపులతో మాయ చేయగల ప్రతిభ ఈ యువనటి సొంతం. కృత్రిమమైన హంగుల కంటే, క్యూట్‌గా, నేచురల్‌గా కనిపించే భాగ్యం శైలికి తెలుగు యువత ఫిదా అవుతోంది. అందుకే ప్రస్తుతం సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా ఈ భామ పేరే వినిపిస్తూ విపరీతమైన క్రేజ్‌ను సొంతం చేసుకుంటోంది. మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ రూపొందించిన-మిస్టర్ బచ్చన్- వంటి భారీ చిత్రంతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన భాగ్యశ్రీ తన మొదటి ప్రయత్నంలోనే అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ తర్వాత ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని సరసన నటించి తన అద్భుత నటనతో అలరించింది. ఆ సమయంలోనే వీరిద్దరి కెమిస్ట్రీ చూసి రామ్ సైతం ఈ బ్యూటీకి పడిపోయాడనే ప్రచారం జరుగుతోంది. వృత్తిపరంగా ఇద్దరూ తమ తమ దారుల్లో దూసుకుపోతున్నారు. వరుస అవకాశాలతో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఇండస్ట్రీలో ఏర్పరచుకుంటోంది. భాగ్యశ్రీ సోషల్ మీడియా ఫాలోయింగ్ చూస్తుంటే తన రేంజ్ ఏంటో అర్థమవుతుంది. ఈ బ్యూటీ షేర్ చేసే ప్రతి పోస్ట్ నిమిషాల వ్యవధిలోనే వేల సంఖ్యలో లైకులు, కామెంట్లతో వైరల్ అవుతోంది. కేవలం ఫోటోలు మాత్రమే కాకుండా, తన డ్రెస్సింగ్ సెన్స్, మేకప్ శైలి కూడా నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది. అతిగా కాకుండా చాలా నేచురల్‌గా ఉంటూనే ఎంతో ఆకర్షణీయంగా కనిపించే తీరు నేటి తరం హీరోయిన్లలో ఒక సోషల్ మీడియా క్వీన్ గా నిలబెట్టింది.

ప్రస్తుతం ఈ భామ అక్కినేని అఖిల్ సరసన నటిస్తున్న -లెనిన్- చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ సినిమా నుండి విడుదలైన సింగిల్ సాంగ్‌లో భాగ్యశ్రీ తన అందచందాలతో అభిమానుల మతులు చెడగొడుతోంది. అందానికి మించి తన అద్భుతమైన ఆహార్యం, డ్యాన్సులతో హృదయాలను గిల్లుతోంది. అఖిల్ - భాగ్యశ్రీల జోడీ తెరపై ఎంతో ఫ్రెష్‌గా ఉండటంతో ఈ సినిమా తన కెరీర్‌ను మరో స్థాయికి తీసుకెళ్తుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ చిత్రంలోని భాగ్యశ్రీ లుక్ చూసి టాలీవుడ్ మేకర్స్ మరోసారి అవకాశాలివ్వడం ఖాయమనే చర్చ సాగుతోంది.

భాగ్యశ్రీ గ్లామర్- టాలెంట్ చూస్తుంటే భవిష్యత్తులో టాలీవుడ్‌లో మరిన్ని భారీ ప్రాజెక్టులలో కనిపించడం ఖాయంగా కనిపిస్తోంది. ప్రభాస్, అల్లు అర్జున్, మహేష్, చరణ్ లాంటి పాన్ ఇండియా స్టార్ల సరసన మునుముందు నటించేందుకు ఆస్కారం ఉంది. కేవలం ఒక గ్లామర్ డాళ్‌గా మాత్రమే కాకుండా.. వైవిధ్యమైన పాత్రలతో తన నటనను నిరూపించుకోవడానికి సిద్ధమవుతున్న ఈ నేచురల్ బ్యూటీ అగ్ర నటీమణుల జాబితాలో చేరుతుందనే ఫ్యాన్స్ ఊహిస్తున్నారు.

## సీఎం చంద్రబాబుకు పెళ్లి పత్రిక అందించిన బెల్లంకొండ శ్రీనివాస్

టాలీవుడ్ యాక్షన్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ త్వరలో ఓ ఇంటివాడు కాబోతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తన వివాహానికి హాజరు కావాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడును కుటుంబ సమేతంగా కలిసి ఆహ్వానించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.

కావ్యారెడ్డితో సాయి శ్రీనివాస్ వివాహం జరగనుంది. ఈనెల 29న తిరుమల పుణ్యక్షేత్రంలో కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల మధ్య వీరి పెళ్లి వేడుక జరగనుంది. అనంతరం మే 1వ తేదీన హైదరాబాద్‌లో సినీ, రాజకీయ ప్రముఖుల కోసం ఘనంగా వెడ్డింగ్ రిసెప్షన్ ఏర్పాటు చేయనున్నారు. ఈ నేపథ్యంలోనే శ్రీనివాస్ తన తండ్రి, ప్రముఖ నిర్మాత బెల్లంకొండ సురేశ్, తల్లి, సోదరుడు గణేశ్‌తో కలిసి సీఎం చంద్రబాబును, మంత్రి నారా లోకేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు.. బెల్లంకొండ శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

'అల్లుడు శీను' చిత్రంతో హీరోగా అరంగేట్రం చేసిన సాయి శ్రీనివాస్, మాస్ యాక్షన్ చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం ఆయన 'హైందవ', 'టైసన్ నాయుడు' వంటి సినిమాలతో బిజీగా ఉన్నారు.




Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com